తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 28 పేజీలు: 10+4 వెల: 6.50






తిరువనంతపురంలో మంగళవారం 'గగన్‌యాన్' ప్రాజెక్టును నిశితంగా పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# గగన్‌యాన్‌తో ప్రపంచానికి భారత్‌సత్తా

>> కోట్ల వ్యయంతో నిర్మించిన ఇస్రోకు అతి అవరమైన మూడు సౌకర్యాలను ప్రధాని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అసలు కార్యక్రమం అదే అయినప్పటికీ పూర్తి దృష్టిని ఆయన గగన్‌యాన్‌పై కేంద్రీకరించారు. విఎస్ఎస్‌సిలో గగన్‌యాన్‌కు సంబంధించి వివిధ అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా క్రూమాడ్యూల్ వ్యోమగాములు వంటి కీలక వ్యవహారాలపై దృష్టిపెట్టారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం విఎస్ఎస్‌సిలో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన విలువైన సమాచారాన్ని నమూనాలతో సహా ఏర్పాటు చేశారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి ప్రధాని ఈ నమూనాలను వీక్షించారు. అక్కడే ఉన్న యువ శాస్త్రవేత్తలు, మహిళా శాస్త్రవేత్తలతో మాట్లాడారు. రోబోల వంటి వాటిని తిలకించారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నలుగురు వ్యోమగాములు ప్రధాన ఆకర్షణగా మారారు. గగన్‌యాన్ టెస్ట్ పైలెట్లపై ఆయన ఈ సందర్భంగా వివరించారు. నలుగురు టెస్ట్ పైలెట్లలో ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్, సుభాంసు శుక్లా ఉన్నారు. ఈ నలుగురికి గ్రేడ్లు కూడా కేటాయించారు. గగన్‌యాన్ మిషన్ ప్రయాణం పురోగతి గురించి తెలుసుకున్న ప్రధాని నలుగురు వ్యోమగాములను ప్రత్యేకంగా అభినందించారు. వీరు నలుగురు ఒక తిరుగులేని శక్తిగా అభివర్ణించారు. భారత విశ్వాసం మరోసారి వెలుగులోకి వస్తుందని, మన సాహసాలు ద్విగుణీకృతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నలుగురు నాలుగు వందల మందితో సమానమని ప్రధాని ప్రశంసించారు. తిరువనంతపురంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు అడుగులు పడిన సమయాలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల ముందు సైకిళ్లపై రాకెట్ పరికరాలు మోసుకెళ్లిన దృశ్యాలను గుర్తు చేసుకున్నారు. ఇదే ప్రాంతం నుంచి తొలగి మినీ రాకెట్ ప్రయోగం జరిగిందని, ఇప్పుడు గగన్‌యాన్‌కు సంబంధించిన కీలక ఘట్టం ఇక్కడే వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. బుధవారం తమిళనాడులోని తూత్తుకుడి సమీపంలో కులశేఖరపట్టణం వద్ద నిర్మిస్తున్న చిన్న రాకెట్ల ప్రయోగ కేంద్రానికి కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. మంగళవారం నాటి కార్యక్రమంలో కేరళలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్‌ను అందంగాముస్తాబుచేశారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రి వి.మురళీధరన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, ముఖ్యమంత్రి పినరై విజయన్, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నేడు పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు

## తెలంగాణలో 39 లక్షల మందికి అందనున్న సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 28వ తేదీన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పీఎం నరేంద్ర మోదీ మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు, మహారాష్ట్రల్లో పర్యటించనున్న నేపథ్యంలో 21 వేల కోట్ల రూపాయలను కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. మహారాష్ట్రలోని యావత్మాల్‌లో బుధవారం జరిగే కార్యక్రమంలో 16వ విడత కిసాన్ సమ్మాన్ నిధి సహాయాన్ని విడుదల చేయనున్నారు. తెలంగాణలో దాదాపు 39 లక్షల మంది రైతులకు సుమారు 780 కోట్ల రూపాయలకు పైగా జమ కానున్నాయి.
ఏడాదికి 6 వేల రూపాయలను మూడు విడతలుగా విడుదల చేస్తోంది. తాజాగా మూడ విడతగా ఒక్కో రైతుకు 2 వేల రూపాయలను పంట పెట్టుబడి సాయం కింద అందించనుంది. కాగా ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి 3 లక్షల కోట్ల రూపాయలు పైగా రైతులకు ఆర్థిక సహాయాన్ని విడుదల చేసింది. చివరి సారిగా 15వ విడత నిధులను గత ఏడాది నవంబరు 15న విడుదల చేశారు. ఆ సమయంలో 9 కోట్ల 1 లక్ష 73 వేల 669 మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

# ముందుకు సాగని ఎస్ఎల్‌బిసి

>> మరో లక్ష ఎకరాలకు ఆయకట్టు సమకూర్చడానికి నిర్ణయించి మొత్తంగా రూ. 2813 కోట్లతో ఈ పథకం ఆమోదం తెలిపింది.. శ్రీశైలం నుంచి 51కి.మి నిడివితో రెండు టన్నెల్‌లు తవ్వాల్సి వుంది. ప్రాజెక్టు కాల్వలు తవ్వాల్సిన ప్రాంతం నల్లమల అటవీ ప్రాంతంకావడంతో అనే ప్రతిబంధాకాలు ఎదురైనాయి. పర్యావరణం దెబ్బతినకుండా నిర్వహణ భారంఎక్కువ కాకుండా శ్రీశైలం సొరంగమార్గం తెరపైకి వచ్చింది. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి సొరంగమార్గం ద్వారా నీటిని తీసుకొని రావడానికి నల్లగొండ జిల్లా చందంపేట మండలం తెల్దేవర్‌పల్లి వద్ద నీటిని బయటకి తరలించడానికి 44కి.మి మేరుకు సొరంగం తవ్వాల్సివచ్చింది. శ్రీశైలం వైపు ఇన్ లెట్ 13.9 నిడివితో నల్లగొండ చందంపేట మండలంలో ఔట్‌లెట్ 20.4 సొరంగం తవ్వాలి దీనికికోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చింది. టన్నెల్ బోర్ మిషన్‌ను తెప్పించారు ఇదిరెండుసార్లు శ్రీశైలంకు భారీ వరదలు వచ్చినసమయంలో మునిగిపోయి మరమ్మతుకుగురైంది. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుకు సంబందించి 44కి.మి.సొరంగమార్గంలో ఇంకా 9.6 కిలోమిటర్లు తవ్వాల్సి ఉంది. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలైనా నాలుగేళ్ళలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు నిర్మాణం పనులు రెండు దశాబ్దాలు గడిచినా ఇప్పటికి ముందుకు సాగడంలేదు. 2014లో తెలంగాణ ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ పాలకులు గత పదేళ్ళలో అటువైపూ దృష్టిసారించకపోగా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. చివరకు ఈ టన్నెల్ బోర్ మిషన్ కోసం ఉపయోగించిన విద్యుత్ చార్జీలు కూడా రూ.59కోట్లు చెల్లించలేదు దీనితో విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారు.. రూ. 1925కోట్లతో మొదలు పెట్టిన ఎస్ఎల్‌బిసి రూ.4900 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు రూ.2700కోట్లుఖర్చుచేశారు మరో రూ.2200 కోట్లు నిధులు అవసరం ఉంది అని ప్రాథమికంగా అంచనా వేశారు.ప్రస్తుతం పెరిగిన వ్యయాల కారణంగా మరో వెయ్యి రెండు వేల కోట్లు అదనంగా పెరిగే అవకాశం ఉంది. ఐదువేల 9వందల కోట్ల లేదా ఆరువేల తొమ్మింది వందల కోట్ల రూపాయల వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణలు అంటున్నారు. రెండు వైపుల సొరంగం తవ్వకం మొదలు పెట్టాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ పనులు రెండేళ్ళలో పూర్తి చేయాలని నీటిపారుదల శాఖమంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ కార్యదర్శిరాహుల్ బొజ్జాకు దిశనిర్ధేంచడంతో నల్లగొండ ప్రజలలో మళ్ళీ ఆశలు చిగురించాయి. అయితే టన్నెల్ బోర్ మిషన్ మరమ్మతులు చేయించడానికి సాంకేతిక నిపుణులు కూడా అందుబాటులోకి రాకపోవడం మరోవైపు శ్రీశైలం ఇన్‌లెట్ వైపు నీటి ఊట వస్తుండటం మరోవైపు టన్నెల్ లో మట్టి పెల్లలు కూలడం వంటి సంఘటనలు జరుగుతుండటంతో పనులు ప్రభుత్వం ఆశించిన రీతిలో వేగంగా జరిగే అవకాశం లేకుండా పోతున్నది. మరోవైపు టన్నెల్‌లో చెడిపోయిన టన్నెల్‌బోర్ మిషన్ అందులో చెడిపోయి ఇరుక్కుపోయింది.దానిని బయటకు తీయడం కష్టంగా మారింది. ఏదీఏమైనా ఎస్ఎల్‌బిసి గత నాలుగు దశాబ్దాలుగా ఒక ప్రహసనంగా కొనసాగుతున్నది.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

>> 9,80,978 మంది హాజరవుతుండగా.. వారిలో 4,78,718 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు.. 5,02,260 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. 880 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో.. 641 ప్రభుత్వ విద్యా సంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేడు ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు మార్చి 19 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇంటర్ విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు కార్యాలయంలో స్టేట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి.. ఇందుకోసం ఫోన్ నంబర్ 040-24655027ను ఏర్పాటు చేశారు. ఇంటర్ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు విద్యార్థులకు సూచనలు చేయడానికి టెలీ మానస్ పేరుతో వైద్య, ఆరోగ్య శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 14416 లేదా 1800-914416ను ఏర్పాటు చేసినట్టు అధికారులు ప్రకటించారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 9,80,978 మంది హాజరుకానున్నారు.

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణలో క్రమేపీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. ఫిబ్రవరి నెల ముగియక ముందే రాష్ట్ర వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పగటి పూటతో పాటు, రాత్రి సమయాల్లో సైతం ఉష్ణోగ్రతల్లో పెరుగుదల చోటు చేసుకుంటోంది. ఫలితంగా రాష్ట్రంలో ఎండలు క్రమేపీ పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఎండలు గట్టిగా కొడుతున్నాయి. సాధారణం కంటే మించి ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. 38 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో పగలు హైదరాబాద్ నగరం హీటెక్కుతోంది. వేసవి కాలం ప్రారంభం కానుండడంతో ఇక నుండి తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హైదరాబాద్ మెట్రోలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండి) వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు, హైదరాబద్‌లోనూ అధిక ఉష్ణోగ్రతుల నమోదవుతాయని తెలిపింది.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 778103
2nd Prize Rs.7000/- 20841
3rd Prize Rs.3500/-
07530 12691 30299 38387 38559
40007 50855 70705 87973 92466
4th Prize Rs.200/-
0577 0677 1258 1296 5053 6317 6649
6829 7299 9136
5th Prize Rs.100/-
0996 1628 4624 5254 5357 6303 6727
7455 8048 9778
6th Prize Rs.50/-
0042 1557 3190 4702 6119 7911 9453
0094 1634 3319 4792 6159 7927 9489
0182 1661 3494 5011 6330 8010 9625
0261 1802 3529 5034 6345 8138 9634
0623 1956 3534 5038 6559 8403 9682
0711 2194 3610 5183 6569 8523 9837
0860 2235 3629 5214 6599 8534 9857
1148 2470 3654 5246 6878 8629 9870
1202 2492 3800 5276 7072 8632 9905
1214 2521 3894 5551 7156 8636 9942
1245 2593 4034 5695 7174 8643
1251 2612 4237 5699 7280 9019
1259 2728 4325 5715 7487 9105
1321 2864 4479 5786 7572 9223
1345 3142 4623 5952 7719 9331

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 968725
2nd Prize Rs.7000/- 75275
3rd Prize Rs.3500/-
18592 44240 47560 52602 58134
63642 70475 72701 80231 99175
4th Prize Rs.200/-
0627 3177 3316 3799 5541 5856 6049
7013 7943 9513
5th Prize Rs.100/-
0790 1240 1544 1852 1933 3650 5756
6892 7220 9536
6th Prize Rs.50/-
0336 1401 2663 3620 5277 7012 8591
0357 1574 2763 3636 5528 7144 8641
0362 1767 2768 3963 5539 7193 8827
0513 1850 2787 4016 5557 7336 8951
0563 1860 2843 4073 5763 7445 9159
0636 1879 2881 4127 5944 7508 9219
0663 2017 2904 4347 5964 7701 9405
0851 2255 2913 4386 6086 7727 9484
1045 2306 3131 4671 6120 7988 9592
1048 2407 3168 4705 6156 8137 9742
1158 2416 3345 4793 6274 8145
1161 2528 3368 4904 6429 8263
1165 2532 3381 5169 6441 8406
1220 2584 3568 5184 6450 8475
1235 2600 3589 5248 6612 8566

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:27/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 844471
2nd Prize Rs.7000/- 32715
3rd Prize Rs.3500/-
21445 37538 42752 44370 44966
68030 68194 80383 87946 95875
4th Prize Rs.200/-
2671 3242 5195 5615 6093 7161 7650
8174 8231 8359
5th Prize Rs.100/-
0273 2697 3339 3552 5912 6149 6510
9408 9548 9563
6th Prize Rs.50/-
0053 1838 3307 5317 6584 7937 8851
0137 1881 3465 5549 6733 8004 8918
0167 1920 3572 5570 6829 8037 9273
0238 1922 3938 5592 6937 8102 9441
0251 2406 3970 5723 6942 8103 9458
0268 2545 4104 5843 6949 8118 9630
0317 2596 4262 5937 7021 8263 9689
0715 2803 4373 6107 7179 8355 9866
0940 2919 4625 6120 7199 8421 9896
1097 3076 4716 6146 7314 8460 9986
1173 3124 4832 6210 7318 8619
1526 3136 4878 6283 7449 8626
1660 3183 5192 6315 7569 8633
1693 3194 5246 6339 7680 8637
1703 3291 5296 6541 7865 8800

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 881208
2nd Prize Rs.7000/- 94642
3rd Prize Rs.3500/-
11443 14730 17229 17700 55941
60642 61379 69393 77088 78114
4th Prize Rs.200/-
1803 1962 3299 3648 3756 4213 4890
6286 8395 8666
5th Prize Rs.100/-
0551 0944 0961 3469 3533 5683 6054
6214 6799 8236
6th Prize Rs.50/-
0003 1460 2960 4408 6273 7650 8878
0133 1593 2994 4425 6402 7871 8883
0458 1605 3444 4547 6406 8072 8944
0509 1639 3574 4553 6497 8133 8968
0638 1708 3683 4595 6501 8201 8978
0661 1755 3712 4703 6510 8209 9401
0701 1847 3721 4915 6583 8303 9636
0828 1900 3735 4927 6776 8363 9664
0866 2011 3839 5136 6867 8431 9895
0901 2317 3884 5139 6922 8436 9943
0997 2332 3955 5453 7047 8566
1000 2522 4103 5789 7201 8579
1085 2722 4237 6070 7347 8668
1248 2795 4272 6082 7412 8718
1382 2812 4286 6201 7532 8781

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 157180
2nd Prize Rs.7000/- 06597
3rd Prize Rs.3500/-
07960 12837 15547 19280 24201
27303 31213 39454 85458 86368
4th Prize Rs.200/-
0602 3272 3647 5260 5308 6139 6631
7517 7780 9505
5th Prize Rs.100/-
0012 0834 1056 1692 2106 2452 3188
4200 5152 9025
6th Prize Rs.50/-
0059 1973 3629 4829 6585 7762 9228
0153 2078 3658 4985 6586 7896 9298
0607 2103 3684 5015 6778 7907 9357
0697 2413 3845 5086 6789 7992 9530
0719 2560 3897 5102 6792 8037 9536
0762 2652 3983 5455 7048 8293 9653
0970 2739 3992 5480 7064 8436 9798
1093 2850 4108 5647 7112 8504 9861
1200 3070 4169 5657 7305 8514 9973
1216 3211 4171 5769 7328 8627 9978
1276 3248 4183 5829 7607 8667
1528 3292 4270 5874 7634 8747
1576 3300 4455 5931 7651 8967
1686 3574 4628 6098 7728 9137
1778 3584 4694 6149 7748 9170

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 241133
2nd Prize Rs.7000/- 62789
3rd Prize Rs.3500/-
00001 02801 17989 18344 31402
49732 55009 80131 80618 83818
4th Prize Rs.200/-
0305 2638 3113 3981 4970 6118 7027
9037 9045 9934
5th Prize Rs.100/-
0248 0391 0622 0714 0985 1613 2141
4986 5613 8020
6th Prize Rs.50/-
0091 1178 2877 4915 6359 7465 8462
0170 1234 2986 4939 6389 7478 8476
0179 1648 3879 5075 6634 7799 8695
0213 1675 3893 5230 6639 7860 9018
0339 1773 3916 5270 6687 7899 9350
0365 1789 3935 5502 6772 7947 9372
0415 1801 3977 5588 6827 7956 9420
0455 1869 4198 5669 6847 8001 9440
0649 1963 4303 5706 6864 8059 9460
0705 2161 4361 5836 6891 8085 9942
0848 2267 4380 5893 7177 8155
0959 2282 4499 5935 7326 8205
0964 2316 4522 6125 7328 8310
1034 2498 4534 6220 7357 8372
1160 2815 4796 6347 7397 8410

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 341407
2nd Prize Rs.7000/- 45213
3rd Prize Rs.3500/-
21287 30353 43556 63761 84174
86615 87339 89439 91685 96008
4th Prize Rs.200/-
0265 2693 4120 5206 5816 5958 8194
8517 9487 9604
5th Prize Rs.100/-
0015 0184 3105 4140 5627 6738 6885
8573 9265 9702
6th Prize Rs.50/-
0034 1730 3587 4526 5398 6708 8646
0070 1837 3630 4604 5479 6758 8692
0215 1915 3670 4607 5489 6767 9005
0673 2789 3709 4666 5516 6951 9347
1096 2930 3749 4711 5652 7135 9387
1103 2945 3786 4712 5694 7158 9584
1146 2972 3836 4755 5756 7182 9719
1193 3157 3979 4801 5767 7467 9730
1259 3265 3985 4880 5841 7595 9744
1314 3320 4121 4897 5882 7863 9928
1421 3397 4185 4971 6136 7943
1489 3496 4206 5011 6271 7996
1522 3521 4284 5191 6397 8382
1571 3554 4321 5341 6449 8558
1723 3574 4353 5371 6501 8596

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 417676
2nd Prize Rs.7000/- 50935
3rd Prize Rs.3500/-
16580 23662 25233 45343 52128
62152 65995 82997 85044 91227
4th Prize Rs.200/-
0755 0920 1083 1437 1780 4308 4768
4923 4952 6067
5th Prize Rs.100/-
3483 4149 4225 5047 5293 5369 5945
6959 7496 7962
6th Prize Rs.50/-
0061 1438 2982 5334 7012 8328 9330
0129 1500 3066 5390 7092 8334 9366
0293 1566 3292 5440 7356 8547 9496
0540 1655 3380 5672 7372 8658 9541
0562 1826 3480 5885 7500 8761 9544
0671 1906 3622 5924 7566 8773 9556
0694 2126 3937 6114 7664 8843 9848
0740 2251 4202 6131 7731 8866 9862
0771 2325 4521 6347 7770 8991 9960
0815 2494 4616 6430 7820 9001 9995
0842 2554 4758 6489 7821 9103
0869 2598 4854 6611 7892 9115
1212 2733 4894 6858 8029 9209
1283 2853 5111 6862 8164 9271
1432 2950 5307 6960 8172 9318

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 536954
2nd Prize Rs.7000/- 27677
3rd Prize Rs.3500/-
38983 42152 58996 59513 64209
72285 72542 86510 99204 99534
4th Prize Rs.200/-
0505 0985 1747 2954 3785 5500 6810
7149 8069 9406
5th Prize Rs.100/-
0148 0793 1106 1488 2195 2287 3636
6150 8833 9405
6th Prize Rs.50/-
0008 1480 2824 4664 6237 7424 9229
0023 1598 2825 4714 6340 7575 9231
0221 1628 2860 4811 6562 7617 9299
0532 1962 2873 4859 6592 7934 9531
0546 1984 2989 4965 6740 7961 9556
0560 2051 2998 5409 6771 8003 9593
0618 2127 3169 5469 7156 8112 9614
0626 2208 3222 5505 7176 8268 9665
0727 2264 3406 5748 7186 8703 9744
0857 2320 3453 5775 7243 8745 9825
0901 2416 3917 5869 7247 8872
0947 2427 4023 5929 7310 8876
1021 2514 4117 5958 7338 8883
1105 2599 4492 5993 7345 9036
1180 2756 4551 6047 7383 9131

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 657849
2nd Prize Rs.7000/- 45170
3rd Prize Rs.3500/-
05862 23753 26536 36047 38503
40273 45205 46386 88645 93850
4th Prize Rs.200/-
1198 3076 3228 6081 6244 6247 9040
9053 9828 9849
5th Prize Rs.100/-
0054 0867 1739 3219 4165 4865 5098
5533 8584 8667
6th Prize Rs.50/-
0132 1310 2936 5134 6390 7797 8892
0278 1330 3005 5169 6450 7954 8950
0287 1337 3186 5650 6487 8065 9015
0452 1355 3356 5663 6898 8165 9124
0519 1542 3526 5768 6980 8176 9345
0582 2090 3761 5840 6999 8185 9352
0599 2106 3762 5853 7104 8244 9464
0699 2188 3790 5879 7214 8249 9640
0786 2411 4070 5923 7270 8291 9761
0942 2427 4092 6036 7318 8359 9826
0951 2567 4127 6061 7352 8453
0972 2613 4706 6169 7422 8623
1095 2615 4713 6180 7466 8638
1157 2698 4928 6229 7478 8710
1267 2788 5093 6334 7636 8863

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 153825
2nd Prize Rs.7000/- 64378
3rd Prize Rs.3500/-
18592 29467 31501 42781 53479
75173 75991 86696 97304 97919
4th Prize Rs.200/-
0693 1530 3230 6110 6773 6888 7671
8059 8843 9450
5th Prize Rs.100/-
0334 0831 1498 2847 3181 3381 4184
4212 4448 8108
6th Prize Rs.50/-
0072 1436 2398 4119 5599 7402 8809
0124 1446 2419 4173 5630 7472 8950
0138 1511 2437 4229 5785 7536 9364
0349 1535 2765 4459 5793 7556 9378
0356 1707 2898 4605 6007 7853 9433
0769 1725 3035 4629 6245 7857 9435
0856 1794 3054 4656 6532 7893 9509
0909 1807 3107 4727 6551 7982 9536
0971 1997 3246 4729 6755 8096 9737
0983 2111 3414 4791 6771 8148 9742
1050 2130 3695 5074 7105 8251
1114 2177 3797 5157 7166 8558
1155 2182 3927 5296 7173 8630
1195 2257 3949 5431 7188 8700
1435 2351 3960 5532 7303 8789

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 139829
2nd Prize Rs.7000/- 85355
3rd Prize Rs.3500/-
17431 28335 28798 39120 41264
52427 63754 74987 85978 96167
4th Prize Rs.200/-
0161 1184 1393 1410 1962 3680 4624
5477 6733 8035
5th Prize Rs.100/-
1201 1276 4006 4470 5861 6801 7208
7693 8098 9744
6th Prize Rs.50/-
0056 1359 2320 3427 5609 7367 8695
0078 1381 2402 3492 5705 7572 8702
0152 1601 2414 3717 5741 7591 8740
0346 1652 2487 3889 5779 7633 8909
0559 1669 2582 4068 6033 7658 8979
0592 1824 2643 4281 6081 7669 9271
0670 1951 2670 4648 6160 7841 9582
0767 2096 2821 4806 6176 7872 9591
0823 2120 2839 4818 6439 8041 9798
0827 2142 3029 4949 6458 8090 9991
0944 2144 3142 5161 6468 8127
1099 2171 3173 5389 6988 8193
1278 2225 3241 5490 7034 8385
1279 2246 3252 5519 7123 8584
1298 2303 3301 5587 7155 8641

# విత్తన డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి

## అర్జెంటీనాలో విత్తన సంస్థల ఎండి కేశవులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** విత్తన డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు అంతర్జాతీయ విత్తన పరీక్షా అథారిటీ (ఐఎస్‌టిఏ) ప్రెసిడెంట్ డాక్టర్ కేశవులు తెలిపారు. అర్జెంటీనాలో ఈ నెల 17 నుండి 26 వరకూ జరిగిన ఐఎస్‌టిఏ కార్యనిర్వాహక కమిటీ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో వాటి వివరాలను తెలియచేస్తూ అధునాతన డిజిటల్ టూల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తన సరఫరా విధానంపై చర్చించారు. విత్తన ఎగుమతులను మరింత ప్రోత్సమించేందుకు డిజిటల్ ఐఎస్‌టిఏ ఆరెంజ్ అంతర్జాతీయ ఈ సర్టిఫికెట్స్‌లాంటి ముఖ్య అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా విత్తన నాణ్యత భరోసా, ఎగుమతులను పెంపొందించేందుకు అంతర్జాతీయంగా ఒకే విధమైన విత్తనోత్పత్తి, విత్తన పరీక్ష ప్రమాణాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఆఫ్రికా ఖండంలో విత్తన రంగాన్ని మరింత అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన విత్తన సరఫరాకు అవసరమైన సహకారం అందించాలని తీర్మానం చేశారు.




మంగళవారం హైదరాబాద్‌లో 2 గ్యారంటీలను ప్రారంభించి అర్హులకు ఉచిత విద్యుత్ జీరో బిల్లును అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు, కోమటిరెడ్డి, కొండా సురేఖ, సీతక్క తదితరులు

# వెనకడుగు వేయం

>> గుర్తు చేశారు. మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో అభయహస్తం గ్యారంటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా రూ.500లకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించారు. చేవెళ్లలో లక్ష మంది మహిళల సమక్షంలో పథకాలు ప్రారంభించాలని భావించామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల సచివాలయలో పథకాలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్గించాలని ఆనాడు యుపిఎ ప్రభుత్వం భావించిందని, దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లను యుపిఎ ప్రభుత్వం ఇచ్చిందని, దీపం పథకం కింద రూ.400కే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్‌ను ఇచ్చిందని, కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక రూ.1200కు పెంచిందని పేర్కొన్నారు. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నామన్నారు. సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు.నిజమైన లబ్దిదారులకు,అర్హులకు పథకాలను అందించడమే ప్రజాపాలన ఉద్దేశమన్నారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామన్నారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధి విధానాలు రూపొందించామన్నారు. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, బిఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. తండ్రీ కొడుకులు,మామా అల్లుళ్ల తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
మరోవైపు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక నష్టాల్లో ఉందని, అయినా గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాల వైపు దేశమంతా చూస్తోందన్న భట్టి తాము హామీలు అమలు చేయమని బిఆర్ఎస్,బిజెపిలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అంతకు ముందు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎవరూ మర్చిపోలేని రోజు అని ఆయన వ్యాఖ్యానించారు. తెల్లకార్డు ఉన్న వారికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత మూడేళ్లుగా యావరేజ్‌గా ఎన్ని సిలిండర్లు వాడారో అన్ని సిలిండర్లు ఇస్తామని ఆయన వెల్లడించారు. సుమారు 40లక్షల మంది లబ్దిదారులు ఉన్నారని, భవిష్యత్‌లో తెల్లకార్డు ఉండి,ఎల్పీజీ కనెక్షన్ ఉన్న మిగతా వారికి కూడా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. లబ్దిదారుల జాబితాలోకి ఇప్పుడు లేనివారిని తర్వాత చేర్చుతామని తెలిపారు. కొన్నేళ్లుగా దేశంలో గ్యాస్ సిలిండర్ ధర బాగా పెరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు ఊరట కల్పించాలనే లక్ష్యంతో రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. ఈ పథకంలో లోపాలు గుర్తించి మార్పులు చేసుకుంటూ ముందుకెళ్తామని వెల్లడించారు. పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా అభయహస్తం గ్యారంటీలు ప్రకటించినట్లు పునరుద్ఘాటించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చామని, ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. మరో రెండు గ్యారంటీలను ఇప్పుడు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
చవితి తె.4.19, హస్త ఉ.7.32
వ.సా.4.29-6.16
దు.ఉ.12.05-12.52, శతభిష కార్తె
శుభసమయం ఉ.6.30-7.15
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన బరువు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. ఋణాలు లభిస్తాయి.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**మిథునం:** కోపతాపాలకు దూరంగా ఉండటం చెప్పదగినది. దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం:** న్యాయంగా మీకు రావలసిన ధనాన్ని అందుకోగలుగుతారు.

**సింహం:** పర్యావేక్షణ లోపం లేకుండా ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు వహించండి.

**కన్య:** ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల:** సామాజిక సేవా కార్యక్రమాలకు గాను చందాలను వసూలు చేస్తారు.

**వృశ్చికం:** దురలవాట్లకు స్వస్తి చెప్పుతారు. కళా సాంస్కృతిక రంగాలపట్ల అభిరుచిని కనబరుస్తారు.

**ధనుస్సు:** అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**మకరం:** సేవా కార్యక్రమాలు చేస్తారు. ప్రత్యర్థి వర్గం మీ కన్నా బలహీనంగా ఉండటం లాభిస్తుంది.

**కుంభం:** ప్రయాణాలలో మెలకువలు అవసరం. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మీనం:** మీకు ఎంతమాత్రం సంబంధం లేని విషయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చలో మేడిగడ్డ

>> మాతో కాంగ్రెస్ మంత్రులు కూడా వస్తామంటే వారిని కూడా వెంట తీసుకువెళ్తామన్నారు. మేడిగడ్డపైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఎండగడుతామని, మేడిగడ్డలో రెండు,మూడు పిల్లర్లకు పగుళ్ల వస్తే ప్రాజెక్టను మొత్తం కూల్చే కుట్ర చేస్తున్నద న్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు,గుండ్ల వాగు, మూసి ప్రాజెక్టు,సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ,పులిచింతల వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయన్నారు. పాడైన బ్యారేజీల మరమ్మతులకు ఇంజనీరింగ్ పరిష్కారాలు ఉన్నాయని, మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో తాము చెప్పామన్నారు. కాంగ్రెస్ గతంలో చేపట్టింది జలయజ్ఞం కాదని, ధన యజ్ఞమని ఆరోపించారు. కేంద్రం,ఉమ్మడి ఏపీ,మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నా ప్రాజెక్టుల కోసం అనుమతులు తీసుకురాలేదని, తుమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మట్టి కూడా తవ్వలేదన్నారు. ఒక్క కాలువ కూడా తవ్వకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో అడ్డగోలుగా నిధులు దోచుకున్నారన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని తెలిపిన తర్వాతనే నిపుణుల సలహాలు, సంప్రదింపుల తర్వాతనే మేడిగడ్డ వద్ద నీళ్ల తీసుకోవడం మేలని కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రతో ఉన్న వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించామని వివరించారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు,21 పంప్‌హౌజ్‌లు,203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల కాలువలు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 88 మీటర్ల నుంచి 618 మీటర్లకు నీటిని లిఫ్ట్ చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించామన్నారు. కాళేశ్వరం జలాలతో వాగులు,చెరువులనూ నింపామన్నారు. దీంతో భూగర్భ జలాలు పెరిగాయని, కాళేశ్వరం వల్ల పాతాళగంగ పైకి వచ్చిందన్నారు. మేడిగడ్డలో 84 పిల్లర్లు ఉంటే 3 కుంగిపోయాయని, బ్యారేజీ మొత్తం కొట్టుకుపోయినట్లు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 1957లో కడెం ప్రాజెక్టే కొట్టుకుపోయిందని ప్రకాశం,ధవళేశ్వరం బ్యారేజీల్లోనూ సమస్యలు వచ్చాయన్నారు. కాఫర్ డ్యామ్ కట్టి మేడిగడ్డకు మరమ్మతులు చేయవచ్చని, 2 నెలల్లో మేడిగడ్డకు మరమ్మతులు చేసి నీళ్ల ఇవ్వవచ్చన్నారు. సిఎం తీరు చూస్తే కాళేశ్వరంపై కుట్ర చేస్తున్నారని అనిపిస్తోందన్నారు. అవసరమైతే మాపైన దుష్ప్రచారం చేయండీ, ఇంకేమైనా చేయండీ కానీ రైతుల జీవితాలను మాత్రం దెబ్బ తీయకండి అని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో మూడు బ్యారేజీలను వచ్చే వరదతో కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదన్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీకి రైతులపైన,తెలంగాణపైన ప్రేమ ఉంటే ప్రాజెక్టుకి మరమ్మత్తులు చేసి నీళ్ల ఎతిపోయాలన్నారు.కాగ్ రిపోర్టు ఒక పవిత్ర గ్రంథం ఏం కాదని, కాగ్ రిపోర్ట్ తప్పు అని అప్పటిప్రధాని మన్మోహన్ చెప్పారన్నారు.

గత వారం రోజుల్లో విశేషాలు పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 28 పేజీలు: 10+4 వెల: 6.50


ఒడిశాలో బిజెడి టికెట్లకు పదివేలకు పైగా దరఖాస్తులు

లోక్‌సభకు సీతారామన్, జయశంకర్‌లు పోటీ

5లో




# వెనకడుగు వేయం

## ఆర్థిక కష్టాలున్నా ఆరు గ్యారంటీలు అమలు



మంగళవారం హైదరాబాద్‌లో 2 గ్యారంటీలను ప్రారంభించి అర్హులకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు, ఉత్తమ్, కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి, పొన్నం తదితరులు

### సోనియమ్మ మాట ఇస్తే శిలాశాసనమే

### బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

### దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తాం

### ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ పథకాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్

### పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నష్టపోయిన రాష్ట్రం: డిప్యూటీ సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి27:** అభయహస్తం ద్వారా ఆరు గ్యారంటీలు ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హామీలు అమలు చేయడంలో మా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని తెలిపారు. సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనం అని,సోనియాగాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన హామీని ఎప్పుడూ విస్మరించలేదని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్న సిఎం, ఆమె స్ఫూర్తితో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీలను కూడా కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 48 గంటల్లోనే 2 హామీలు అమలు చేశామని >>2

కార్యకర్తల కష్టంతోనే సిఎంఅయ్యా
చేవెళ్ల జనజాతర సభలో సిఎం రేవంత్ 7లో

ఫార్మారంగ సవాళ్లు అధిగమిస్తాం
బయో-ఏసియా సదస్సులో ముఖ్యమంత్రి 9లో



తిరువనంతపురంలో మంగళవారం 'గగన్‌యాన్' వ్యోమగాములను అభినందిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ

# గగన్‌యాన్‌తో ప్రపంచానికి భారత్ సత్తా

### నలుగురు వ్యోమగాములను పరిచయం చేసిన మోడీ

### రూ.1800 కోట్లతో మూడు ఇస్రో ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ అపరిమితమైన ఆసక్తి ప్రదర్శించారు. ఈ ప్రయోగం మొదలుపెట్టినప్పటి నుంచి ఇస్రో శాస్త్రవేత్తలకు ఎప్పటికప్పుడు సహాయసహకారాలు అందిస్తున్న ప్రధాని మంగళవారం మరో కీలక ఘట్టానికి చేరువయ్యారు. గగన్‌యాన్‌లో అంతరిక్ష యానం చేస్తున్న నలుగురు వ్యోమగాములను ఆయన పరిచయం చేశారు. కేరళలోని తిరువనంతపురం వద్ద విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌లో ఈ ఘనత కార్యం జరిగింది. రూ.1800 >>2

# ముందుకు సాగని ఎస్ఎల్‌బిసి



### నాలుగు దశాబ్దాలుగా ఇదే తీరు

### జలయజ్ఞంలో చేపట్టినా పూర్తికాని ప్రాజెక్టు

### రెండేళ్లలో పూర్తి చేయడమే లక్ష్యమంటున్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్ఎల్‌బిసి) నిర్మాణం కోసం ఎదురీతకు అంతలేకపోవడంతో కరువుపీడిత ప్రాంతాలైన నల్లగొండ ప్రజల ఎదురుచూపులు తప్పడంలేదు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్‌బిసి పల్లవి అందుకోవడంతో నల్లగొండ ప్రజలలో మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. 1983లో శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్ నిర్మాణం ఏ ముహుర్తంలో ఆలోచనలు చేశారోకానీ దశాబ్దాలుగా అది పగటి కలగా మారింది. శ్రీశైలం ఎడమ కాలువ ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు 30వేల మిలియన్ క్యూబిక్ కృష్ణాతాగు నీరు అందించాలని రెండు దశలతో ఈ పథకంను రూపొందించారు. ఒకటి శ్రీశైలం నుంచి రెండు టన్నెల్ తవ్వి గ్రావిటి ద్వారా నీరు తీసుకొని రావడం మరొకటి నాగార్జున సాగర్ నుంచి నీటిని ఎత్తి పోసి నీరు అందించాలని యోచించారు. ఈ రెండింటి కామన్ కాంపోనెంట్ పనులు 25 కి.మి నుంచి చేపట్టినా హెడ్‌వర్క్ అంశం ఫైనల్ చేయకుండా పెండింగ్‌లో ఉంచారు. 1995లో శ్రీశైలం టన్నెల్ స్కీమ్ పూర్తి చేయడానికి 7నుంచి 8ఏళ్ల సమయం పడుతుందని తొందరగా నీరు అందించడానికి నాగార్జున సాగర్ నుంచి నీటిని ఎత్తిపోయడమే బెటర్ అని దానిని ప్రారంభించి పూర్తి చేయాలని భావించారు. అక్కెంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎలిమినేటి మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో నీటిని ఎత్తిపోసి హైదరాబాద్‌కు తాగునీరు నల్లగొండకు సాగునీరు అందించే ప్రయత్నం చేశారు. 2004లో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా శ్రీశైలం టన్నెల్ స్కీమ్ మరోమారు తెరపైకి వచ్చింది. 2005 ఆగస్టులో నల్లగొండకు శాశ్వతంగా తాగునీరు,సాగునీటి సమస్య పరిష్కారంకు వైఎస్ఆర్ రూ.1925 కోట్ల అంచనా వ్యయంతో మూడు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే పథకంతో పాటు ఉదయసముద్రం ద్వారా అదనంగా >>2

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

### నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

### 1521 పరీక్షా కేంద్రాలు

### హాజరు కానున్న 9,80,978 మంది విద్యార్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(బుధవారం) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. నిమిషయం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. మాల్‌ప్రాక్టీస్‌కి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు ప్రకటించారు. నేడు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. రేపు సెకండియర్ పరీక్షలు మొదలవుతాయి. ఇంటర్ వార్షిక పరీక్షల కోసం 1521 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,80, 978 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షలకు >>2




తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో కెటిఆర్

# మార్చి 1న బిఆర్ఎస్ చలో మేడిగడ్డ

### వస్తామంటే మంత్రులనూ తీసుకు వెళ్తాం

### కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు: మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి27:** కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు మార్చి 1న చలో మేడిగడ్డ కార్యక్రమం చేపట్టనున్నట్లు మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. 150 నుంచి 200 మంది పార్టీ ప్రతినిధులతో అక్కడికి వెళ్తున్నామని, తొలి రోజు కాళేశ్వరం వెళ్తామని, ఈ ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు చూపెట్టి, వాస్తవాలు తెలియజేస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారంనాడు ఆయన మీడియాతోమాట్లాడారు. తర్వాత కాళేశ్వరంలో ప్రతిరిజర్వాయర్లను సందర్శిస్తామని, >>2

# రాడిసన్ డ్రగ్స్ కేసులో పలువురు సినీ ప్రముఖులు 9లో

### వెలుగులోకి దర్శకుడు క్రిష్, నిర్మాత కేదారినాథ్, నటి లిషీ గణేష్?

### డ్రగ్స్ సరఫరా చేసిన అబ్బాస్ అరెస్టు




వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది. నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే.

-జార్జి హెర్బర్ట్

# అడుగంటుతున్న భూగర్భజలాలు


జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది.అందుకే 'ఎప్పుడు ఎడ తెగక పారుయేరు...'ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండ మన్నారు సుమతీశతకకారుడు. బఱ్రెపోతే కానీ పాడి సంగతి తెలియదంటారు. అలా బావి ఎండిపోతే కానీ నీటి విలువ తెలియదంటారు. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకట ఆడాల్సి న పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరి అధికారుల అవినీతి, అవగాహన రాహిత్యం, అసమర్థతతోపాటు ప్రకృతి సహాయ నిరాకరణ కూడా తోడు కావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటినితాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా ఎంతో సాధించామ ని చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమై న గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్ట పరిస్థి తుల్లో ఉన్నాం. అలాని నీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని చెప్పడంలేదు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు. పెడుతున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయి వరకువెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయ న్నదే ప్రశ్న. కరవుల్లోనే కాదు. వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాలలో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రధాన మైన జలాశయాల్లో నీరు అడుగంటే ప్రమాదకర పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. కేంద్ర జలసంఘం నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలోని జలాశయాల్లో యాభై ఐదుశాతం నీరు మాత్రమే అందుబాటులో ఉంది. గత దశాబ్దకాలం సగటు నిల్వలతో పోలిస్తే నలభైశాతంలోటు కన్పిస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. గత యేడాది జనవరి చివరి నాటికి 82శాతం నీటితో కళకళలాడిన ప్రాజెక్టుల పరిస్థితి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.ఈసారి వర్షాలు సమృద్ధిగా కురువక పోవడం, కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టిగా కురిసినా ఆ నీరు వాగులు, వంకల ద్వారా సముద్రంలోకి వెళ్లిపోయింది. దేశ వ్యాప్తంగా 221 జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడం నీటి కొరత ఏర్పడినట్లు అధికార వర్గాలు చెబుతు న్నాయి. ప్రస్తుతం జలాశ యాల్లో ఉన్న అతికొద్ది నీరును మళ్లీ నైరుతి రుతుపవ నాలు వచ్చేవరకు అంటే మరో ఐదునెలల వరకు విని యోగించుకోవాల్సి ఉంటుంది. మరొకపక్క బోరుబావుల వినియోగం దేశవ్యాప్తంగా విప రీతంగా పెరిగిపోతున్నది. విద్యుత్ డిమాండ్ అందుకోలేనం తగా పెరిగింది. అదే స్థాయిలో నీటి వృధా కూడా తక్కువ స్థాయిలో ఏమీలేదు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ నీటి వృధా ను భారీగా పెంచుతుందని చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా భారత్‌లో యేటా 250 ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు వినియోగి స్తున్నారు. దీనిపై ఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరు వేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాక్లు ఉండగా వాటిల్లో మూడో వంతు బ్లాక్లులను అవసరానికి మించి వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంత మయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సన్నకారు, చిన్నకారు, మధ్య తరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాట వాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తుంది. భూగర్భజల వినియోగం మూడింతలు పెరగడం నీటి నియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవ సాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్ లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం భూగర్భజలాలు అధికంగా వాడుకుంటున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతో సహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భ జలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడో వంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్య మైనవి కావని కేంద్రమే గతంలో అంగీకరించింది. పార్లమెం టులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలో రెండువందల యాభై జిల్లాల్లో ఇనుము, రెండువందల ఇరవై ఎనిమిది జిల్లాల్లో ఫ్లోరైడ్, నూట అరవై తొమ్మిది జిల్లాల్లో క్షారత, ముప్పైతొమ్మిది జిల్లాల్లో భూగర్భ జలాల్లో పాషాణ స్థాయి అధికంగా ఉన్నట్లు కేంద్రం గతంలో వివరించింది. ఇక పాతాళంలోకి దిగజారిపోతున్న జలాలనుపైకి తోడటానికి అటు విద్యుత్ కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచి నీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచి నీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచి నీటి వ్యాపారానికి అదుపు లేకుండా పోతున్నది.ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకు, పట్టణాలకేకాక మండల కేంద్రాలకు, గ్రామాలకు, చివరకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. ఇంకొక పక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. ప్రజలలో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది.మంచినీటి సమస్యను పరిష్కరిం చేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉంది.

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.



హెన్రీఫోర్డ్

# ఒత్తిడిని జయిస్తే విజయం విద్యార్థులదే

పంచ సూత్రాలు పాటించుకుం టూ సమయాన్ని వృథాచేయకుండా చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేయగలుగుతారు. భవిష్యత్తు విద్యార్థి చేతుల్లోనే ఉంది. ఒక వ్యక్తిని జయించే శక్తి ఏదీ లేదు, అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని, మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యం వైపు పయనించండి. కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించి నట్లయితే విజయం మీ సొంతం అవుతుంది. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది.దీన్ని మరవకుండా ప్రయత్నించి నట్లయితేనే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధిస్తారు.



మోటె చిరంజీవి

ఇది పరీక్షా సమయం, ఇటు వార్షిక పరీక్షలు, అటు సెమిస్టర్ పరీక్షలు మొదలుకావడానికి కొంత సమయం మాత్రమే ఉంది. విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. ఇంకాకొద్ది రోజుల్లో పదవ తరగతి, డిగ్రీ,అలాగే పిజి, మొదలైన పరీక్షలు మొదలు కానున్నాయి.ఈ పరీక్షల్లో విద్యార్థులు సరైన జాగ్రత్తలు తీసుకుంటే విజయాలు సాధిస్తారు. తెలంగాణలో ఇంటర్మీడియాట్ ప్రాక్టికల్ పరీక్షలు ఇటీవలే అయిపోయాయి.ఇక మెయిన్ పరీక్షలకు కొద్ది సమయం మాత్రమే ఉంది. ఇలా ముఖ్యమైన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కొన్ని సూచనలను తప్పక పాటించినట్లైతే మంచి మార్కులు సొంతం చేసుకోవచ్చు. పరీక్షలు ప్రారంభమయ్యాయని ప్రణాళిక లేకుండా చదవకూడదు. సరైన నిద్ర లేకుండా నైట్ అవుట్ చేసి ఆర్యోగ్యాన్ని పాడు చేసుకోకూడదు. పరీక్ష రాసే విద్యార్థులు కొన్ని జాగ్రత్తలు పాటించినట్లయితే వారు రాసే పరీక్షల్లో మంచి విజయం సాధిస్తారు. విద్యార్థులు రాబోయేపరీక్ష సెంటర్ ముందుగానే చూసి పెట్టుకోవాలి. పరీక్షకు వెళ్లేటప్పుడు హాల్‌టికెట్, పరీక్ష ప్యాడ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే గాబరాగా కాకుండా ప్రశాంతంగా ఒకటికి రెండు సార్లు ప్రశ్నపత్రం చదువుకోవాలి. తర్వాత అందులో చదువని ప్రశ్నలు ఉన్నా కంగారు పడవద్దు. ఎందుకంటే ఇంకా చాలా ఇతర ప్రశ్నలుంటాయి గనుక ప్రశ్నపత్రంలో అన్ని తెలిసిన ప్రశ్నలే రావు. చదివిన ప్రశ్నలే రావు. అలాంటప్పుడు మనస్సును నిర్మలంగా, నిశ్చలంగా ఉంచుకొని సమాధానాలను రాయాలి. విద్యార్థుల మేధస్సును పరీక్షించడానికి కొన్ని స్థాయిలలో ప్రశ్నలు అడగడం జరుగుతుంది. కావున ఎటువంటి టెన్షన్ లేకుండా,కూల్‌గా ఆలోచించినట్లయితే విద్యార్థులు పరీక్షలను బాగా రాయగలుగుతారు. పరీక్ష రాసేటప్పుడు ఇచ్చిన సెక్షన్, ప్రశ్న నెంబర్, స్పష్టంగా మార్జిన్‌లో మాత్రమే రాయాలి. విద్యార్థులు వారికి తెలిసినవి, వారు చదివిన ప్రశ్నలను మొదట ఎంచుకని జవాబులను స్పష్టంగా రాయాలి. అలా మార్జిన్ లో మాత్రమే రాయాలి. అలా రాసినప్పుడు విద్యార్థులకు కొంత ఉపశమనం కలిగి, నేను రాయగలను అనే నమ్మకం ఏర్పడుతుంది. అంతేగానీ మొదటనే కొట్టివేతలతో అసంపూర్తిగా సమాధానాలను రాయరాదు. మొదటగా పూర్తి జవాబులు వచ్చిన వాటిని రాసిన పిదప, మిగతా జవాబులను రాయాలి. అవసరమైన చోట జవాబులకు సంబంధించిన చిత్రాలు కొట్టివేతలు లేకుండా వేయలి. వాటికి కూడా మార్కులు ఉంటాయి కాబట్టి అవసరం ఉన్న జవాబుకు మాత్రమే ఆన్సర్ షీట్‌లో చిత్రాలను గీయాలి. ఒక జవాబు పూర్తి అయిపోయాక పెన్సిలుతో కానీ పెన్నుతో కానీ అడ్డగా ఒకలైన్ డ్రా చేసి మరొక ప్రశ్నకు జవాబు మొదలు పెట్టాలి. పరీక్షా పత్రంపై మీ సొంత వివరాలు అనగా ఫోన్ నెంబర్,మీ అడ్రస్ లాంటివి రాయకూడదు. ఒక ప్రశ్నకు ఎంత వరకు సమాధానం రాయగలవో, అంత వరకు ఖచ్చితంగా రాయాలి. ఒకవేళ పూర్తిగా విద్యార్థులు రాయలేకపోయినా, రాసిన జవాబును బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ప్రశ్నకు కేటాయించిన మార్కులను బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ఎక్కువ మార్కులు ఉన్నదానికి ఎక్కువ పంక్తుల్లో సమాధానం రాయాలి. తక్కువ మార్కులు ఉన్న వాటికి తక్కువ పంక్తుల్లో సమాధానం రాయలి. పిల్లలు పరీక్షా కాలంలో పరీక్షకు వెళ్లే ముందు వారివారి వస్త్రధారణ మీదనే సమయం కేటాయించుతారు. త్వరగా తయారయ్యే విధంగా ఉండే దుస్తులను ఎంచుకొని వాటిని ధరిస్తే మంచిది. అలంకరణపై దృష్టి పెట్టడం ఇది ఎంత మాత్రం మంచిది కాదు. ఇక్కడ ఒక్క



విషయం మరువరాదు. సంవత్సర కాలం చదివిన అంశాలను గర్తు పెట్టుకుని విజయవంతంగా పరీక్ష రాయడానికి, విద్యార్థులు తమ సమయం కేటాయించాలి. అంతే గానీ ఇతర అనవసర విషయాలపై మాత్రం దృష్టిపెట్టరాదు. సమయం ఉంటే రాయవలసిన దాని కన్నా ఎక్కువ జవాబురాస్తే మంచిది. ఇక ఇంటి వద్ద విద్యార్థులు సెల్ ఫోన్‌కు ఆటలకు దూరంగా ఉండాలి. దానివల్ల మనకు తెలియకుండానే ఎక్కువ సమయం వృధా అవుతుంది. పరీక్షా సమయంలో టీవీ, సెల్‌ఫోన్, సినిమాలు, కంప్యూటర్‌కు దూరంగా ఉంటే చాలా మంచిది. ఎంటర్టైన్మెంట్‌కు కాకుండా ఎడ్యుకేషన్‌కు ప్రయారిటీ ఇవ్వాలి. పరీక్ష సమయంలో సులువుగా జీర్ణమయ్యే ఆహారం తీసుకుంటే మంచిది ఎక్కువగా నూనె పదార్థాలు, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులు తీసుకోవాలి. ఎక్కువ సమయం చదవడం వల్ల శక్తి ఎక్కువ ఖర్చువుతుంది. కాబట్టి వీలైనంత వరకు పండ్లరసాలు, పండ్లు, సులువుగా జీర్ణమయ్యే పదార్థాలను ఆహారంగా తీసుకుంటే మంచిది. ఫాస్ట్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల, అనారోగ్యం పాలైతే ఈ సమయంలో పరీక్షలు మంచిగా రాయక, ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సెల్‌ఫోన్, స్మార్ట్ గడియారాలు పరీక్ష హాలుకు తీసుకు వెళ్లకూడదు. ఏదైనా పరీక్ష సమయంలో చిన్న అనారోగ్య సమస్య ఉన్ననూ ప్రతీ సెంటర్లో ప్రథమ చికిత్స ఏర్పాటు ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, అనుకున్న లక్ష్యాలను సాధించాలి. పోషకాలు కలిగిన ఆహారాన్ని మాత్రమే క్రమం తప్పకుండా తీసుకోవాలి. నీటిని బాగా తీసుకోవాలి. విద్యార్థులు తమ భవిష్యత్‌ను మంచిగా మలచుకోవటం వారి చేతుల్లోనే ఉంటుంటుంది. ఆ విషయం మరువరాదు. విజయం కావాలంటే దానికి తగిన శ్రమ చేయాలి. పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలంటే ఒక ప్రణాళిక ప్రకారం చదవాలి. పంచ సూత్రాలను పాటించాలి. నాలెడ్జి డిసిప్లేన్, కాన్సన్ట్రేషన్, హానెస్ట్ హార్డ్‌వర్క్ వీటితోపాటు అతి ముఖ్యంగా పంచువాలిటీ అనగా సమయపాలన పాటించాలి. ప్రణాళిక ప్రకారం ఒక క్రమశిక్షణతో నీతిగా, నిజాయితీగా ఏకాగ్రతతో జ్ఞాన సముపార్జన కోసం చదవాలి. ముందు నుండే విద్యార్థులు ఎప్పటికప్పుడు ఒక్కో చాప్టర్‌ను చదువుకొని, చదువుకున్న జవాబులను మరల చూసుకోవడానికి సమయం ఉండేట్టుగా చూసుకోవాలి.పూర్వపు ప్రశ్నపత్రాలను గమనించి చదవాలి. తద్వారా ఎటువంటి ప్రశ్నలు పరీక్షల్లో అడుగుతారో తెలుస్తుంది. గాబరా పడకుండా, పరేషాన్ కాకుండా పరీక్ష సమయంలో అతిముఖ్యంగా సమయపాలన పాటించాలి. ఒక్కో ప్రశ్నకు మార్కులను బట్టి కొంత నిర్దిష్టమైన సమయాన్ని పెట్టుకుని సమాధానం రాయాలి. పరీక్ష హాలుకు గంట ముందే చేరుకోవాలి. ఇచ్చిన నిర్దిష్ట సమయము కంటే ముందుగానే పరీక్ష మొత్తము పూర్తి చేసి, జవాబులను మరలా చూసుకోవాలి. వీలైతే సమయం ఉంటే ఎక్కువ సమాధానాలు రాయడానికి ప్రయత్నించాలి. విద్యార్థులు ఏమైనా చెడువ్యసనాలు కలిగిఉంటే వాటిని మానుకోవాలి. ముందుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యం బాగుండాలి అంటే పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలి. నిద్రపోకుండా చదవడం ఆరోగ్యానికి మంచిది కాదు.కాబట్టి సమయానుకూలంగా నిద్రపోయి, చదివినంతసేపు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి. పరీక్ష ఆ సమయంలో ఇంట్లో ఉన్న పెద్దలు పిల్లల ముందు గొడవపడడం, ఇంటిసమస్యలను పిల్లలముందు చర్చించకుండా ఉంటే చాలా మంచిది. ఈ ప్రభావం కూడా విద్యార్థుల పైన పడి, పరీక్షను బాగా రాయలేకపోతారు. పరీక్ష విద్యార్థులేకే కాదు, తల్లితండ్రులు,విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులకు, కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులకు ర్యాంకులు రావడానికి ప్రయత్నించే యాజమాన్యాలకు కూడా. ప్రణాళిక,పద్ధతి ప్రకారం చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేరగలుగుతారు. పంచ సూత్రాలు పాటించుకుంటూ సమయాన్ని వృధాచేయకుండా చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేయగలుగుతారు. భవిష్యత్తు విద్యార్థి చేతుల్లోనే ఉంది. ఒక వ్యక్తిని జయించే శక్తి ఏదీ లేదు, అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని, మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యం వైపు పయనించండి. కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించి నట్లయితే విజయం మీ సొంతం అవుతుంది. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది.దీన్ని మరవకుండా ప్రయత్నించి నట్లయితేనే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధిస్తారు. ●

# రష్యా,ఉక్రెయిన్ ఏం సాధించాయి?


కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రెండేళ్లు పూర్తిచేసుకుని మూడో యేటా ప్రవేశించింది. యుద్ధ నివారణకు దేశాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దానికి తోడు రెండు దేశాలు పట్టువిడువటం లేదు. అటు రష్యా కాని, ఇటు ఉక్రెయిన్ కాని తగ్గడం లేదు. పరస్పరం దాడి చేసుకుంటూనేఉన్నాయి. కాని పౌరుల భద్రత ఏ దేశంలోనూ ఆలోచించడం లేదు. శాంతిని కోరుకునే ఐక్యరాజ్య సమితి సైతం చేతులు ఎత్తివేసింది. ఇక శాంతిఎక్కడా? మీ విమానాలు మేము కూల్చాం, మీ క్షిపణులు మేము కూల్చాం అని పరస్పర ప్రకటనలు రెండు దేశాలు గుప్పించుకుంటున్నాయి. రాజీ మార్గమేది కనపడటం లేదు. ఒక దశలో ఉక్రెయిన్, రష్యా స్వాధీనం చేసుకున్న మా ప్రాంతాలు మాకు ఇస్తేయుద్ధం ఆగుతుంది అంటే రష్యా, ఉక్రెయిన్ నాటో కూటమిలో లేను అనే భరోసా ఇస్తే యుద్ధం ఆపేస్తాం అని ప్రకటించాయి. కాని ఇవి ఏవి కుదిరేవి కాదు. ఇలా పొంతన లేని మాటల ద్వారా రెండు దేశాలున్నాయి. ఉక్రెయిన్‌కు అన్నివిధాలా సహాయం అందిస్తామని కెనడా, బ్రిటన్, అమెరికా ప్రకటించడంతో ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. ఉక్రెయిన్ అమెరికా బలం చూసుకునే మిడిసిపడుతోంది. అమెరికా కూడా ఉక్రెయిన్‌కు ఆర్థిక సహకారం అందిస్తూ యుద్ధానికి పరోక్షంగా కారణమైంది. రష్యా ఉక్రెయిన్ బలబలాలు సమీక్షిస్తే రష్యానే బలంగా కనిపిస్తోంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు సహాయ సహకారాలు లేకపోతే రష్యాదే పై చేయిఅయి ఉండేది. అమెరికా ఎప్పుడైతే ఉక్రెయిన్ పక్షం నిలిచిందో జెలెన్‌స్కీ ఉబ్బిపోయాడు. అదే అమెరికా చేసిన తప్పిదం. లేకపోతే ఉక్రెయిన్ కొంచెం ప్రతిఘటించిన రష్యా అణచి వేసేది. తద్వారా రష్యా ఆధీనంలో ఉక్రెయిన్ ఉండేది. సమస్య ఇంత వరకు వచ్చేది కాదు. అంటే అమెరికా అండ పుష్కలం. దానికి తోడు జర్మనీ ఒక అడుగు ముందుకేసి ఉక్రెయిన్‌కు సహాయం అందిస్తూనే ఉంటాం అని చెప్పడం గమనార్హం. ఇలా పలుదేశాలు ఉక్రెయిన్‌కు సంఘీభావం ప్రకటించారు.ఈపోరులో గెలుపు ఉక్రెయిన్‌దే అని పశ్చిమదేశాలు చెప్పడంతో ఉక్రెయిన్‌కు ఊతం లభించినట్లు అయింది. అందుకే రష్యా తనబలాన్ని పెంచుకుంటోంది. కొత్త,కొత్త మిస్సైళ్లను తయారు చేస్తోంది.అది చూసే కెనడా కొన్ని వస్తువుల ఎగుమతులను రష్యాకు పూర్తిగా నిషేధం విధించింది. ఎన్ని మిస్సైళ్లను రష్యా తయారు చేసినా దీటుగా ఎదుర్కొనే శక్తి ఉక్రెయిన్‌కు ఉంది. ఆ దిశలోనే రష్యా నిఘా విమానం నేలమట్టం చేశాం అని ఉక్రెయిన్ ప్రకటించుకుంది. అయితే రష్యాకు బాలిస్టిక్ క్షిపణులను సరఫరా చేసేందుకు ఇరాన్ విముఖత చూపింది.మేము శాంతికి ప్రాముఖ్యంఇస్తాం. యుద్ధంలో మా పాత్ర ఉండదు అని ఇరాన్ ప్రకటించింది. ఇది ఇలాఉండగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటేరస్ రష్యా ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టం అతిక్రమిస్తోంది అని తన ఆవేదన వెళ్లగక్కారు. శాంతి కోసం రెండు దేశాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఏదో ఒక పరిష్కారం రెండుదేశాలు వెతకాలి. లేకపోతే శిథిలమైనా దేశాలకిందకు రష్యా,ఉక్రెయిన్ వస్తాయి. ఇది మానవాళికి అతిపెద్ద ముప్పు. అప్పుడు దేశాల పునర్నిర్మాణం తలకుమించిన భారం అవుతుంది అని గుటేరస్ వేదనతో చెప్పడం గమనార్హం. అటు రెండు దేశాలను ఒప్పించాలి అంటే మధ్య మార్గంగా భారత్ ముందుకురావాలి. ఎందుకంటే భారత్ శాంతికాముక దేశం. భారత్ తీసుకువచ్చే ఫార్ములాను రష్యా, ఉక్రెయిన్ గౌరవించాలి. అప్పుడే యుద్ధం సమాప్తి కాగలదు. ●

# 'రామన్ ఎఫెక్ట్' విద్యార్థులపై ప్రభావం చూపేనా?

ప్రొఫెసర్ దేవరాజు మహారాజు

భారత రత్న, సర్ సి.వి రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించిన వాడిగా అందరికీ తెలుసు.కానీ ఒక మహోన్నతమైన వ్యక్తిగా జాతీయవాదిగా, దేశభక్తుడిగా చాలా కొద్ది మందికే తెలుసు. స్వలాభం కోసం దేశాన్ని అమ్మడానికైనా సిద్ధపడే కుట్రదారులు. పైరవీకారులు, కార్పొరేట్లు రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు ఆయన జీవితంలోంచి ఎన్నో విషయాలు తెలుసుకుని ఆచరించాల్సి ఉంది. ముఖ్యంగా యువతీయువకులు ఆయన జీవితంలోంచి ఎంతో స్ఫూర్తి పొందాల్సి ఉంది. ప్రాయోగిక విజ్ఞానం కేవలం తమకే సాధ్యమని యూరోప్ దేశాలు విర్రవీగుతున్న దశలో బ్రిటిష్ ఇండియాలోని ఒక భారతీయుడు, ఏ అవకాశాలు లేని ఒక మారుమూల గ్రామంలో పుట్టినవాడు, నెలకు పది రూపాయల జీతంతో జీవితం వెళ్లబోస్తున్న ఒక కాలేజీ ట్యూటర్ సుపుత్రుడు విదేశాలలో పెద్దపెద్ద చదువులు చదవకుండానే, పెద్దపెద్ద ప్రయోగశాలలు చూడకుండానే తనకు తానుగా ఒక కాకలు తీరిన శాస్త్రజ్ఞుడిగా తయారై, నోబెల్ బహుమతి సాధించి, దేశంలో అనేక పరిశోధనా సంస్థలు స్థాపించి, సర్వస్వం దేశానికి అర్పించగలగడం కేవలం చంద్రశేఖర వెంకటరామన్ వంటి అద్భుత వ్యక్తులకు మాత్రమే సాధ్యపడుతుంది. తమిళనాడులో తిరుచనాపల్లి సమీపంలో 1888నవంబర్ 7న పుట్టిన సి.వి.రామన్‌కు ప్రపంచం గొప్ప శాస్త్రవేత్తగా గౌరవించింది. అయితే ఆయనలో చిన్నప్పటి నుంచి ఒక కవి, ఒక సంగీతకారుడు, ఒక భాషావేత్త ఉన్న విషయం ఎవరూ అంతగా పట్టించుకోలేదు. వివేచన, విశాల దృక్పథంతోనే ఆయన విశ్వమానవుడు అయ్యాడు. సంగీత ధ్వనులకు విపరీతంగా ప్రభావితమయ్యేవాడు. అయితే వాటి లయలో కొట్టుకుపోకుండా, వాటిని శాస్త్రీయంగా విశ్లేషించాలని అనుకునేవాడు. ఆరకంగా ఆయన దృష్టిధ్వని తరంగాలపైకి వెళ్లింది. రామన్ చదువుకునే పాఠశాల సముద్ర తీరాన ఉండేది. తరగతి గదిలోంచి చూస్తే లేచిపడే సముద్ర కెరటాలు కనిపిస్తూఉండేవి. బాల్యంలో రామన్ సముద్రాన్ని తదేకంగా చూస్తూ ఉండేవాడు. అలా సి.వి.రామన్ బాల్యదశలో విశాఖసముద్రం ఎంతగానో ప్రభావితం చేసింది. ఆ తర్వాత చాలా కాలానికి ముప్పైయవ యేట ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు ఇంగ్లాండ్ వెళుతున్నప్పుడు మధ్యధార సముద్రపు నీటి రంగు మళ్లీ అతనిని మేల్కొపిలింది. నౌకాయానం చాలా మందికి విసుగ్గా ఉంటే రామన్‌కు మాత్రం ఉత్సాహంగా, ఉత్కంఠభరితంగా సాగింది. ఎందుకంటే ఆయన నౌకనే ప్రయోగశాల చేసుకున్నాడు. డెక్ మీద నిలబడి ఆకాశాన్ని, చుక్కల్ని, నీలి సముద్రాన్ని




తదేకంగా పరిశీలిస్తూ వెంట తెచ్చుకున్న చిన్నచిన్న పరికరాలతో సముద్రపు నీటి నమూనాలు పైకి లాగి ప్రయోగాలు జరిపి చూశాడు. అప్పటి ఒక ప్రఖ్యాత శాస్త్రవేత్త లార్డ్ రేలై నీలాకాశపు ప్రతిబింబం సముద్రంపై పడడం వల్ల సముద్రం నీలంగా ఉంది అన్ని అన్నాడు.కానీ అది సత్యదూరమని రామన్ నిరూపించగలిగాడు.సముద్రం స్వతహాగా నీలంగా ఉందని రామన్ ఆ ప్రయాణంలో నిర్ధారించుకున్నాడు. అది 1921 తను భారతదేశం తిరిగి వెళ్లాక, ఆ విషయంపైనే విస్తృతంగా పరిశోధనలు జరపాలని నిర్ణయించుకున్నాడు. అంతేకాదు ఆ పని చేసి చూపించాడు. కేవలం ఆరేళ్ల కాలంలో అంటే 1927లో 'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి ప్రకటించాడు. రెండు,మూడేళ్లు ప్రపంచవ్యాప్తంగా రామన్ ఎఫెక్ట్ మీద చర్చలు జరిగాయి. విశ్లేషణలూ, పరిశీలనలు జరిగాయి. విచిత్రం ఏమిటంటే 1930లో నోబెల్ బహుమతులు ప్రకటించడానికి కొన్ని నెలలముందే సి.వి. రామన్ స్టాక్‌హోమ్ వెళ్లి రావడానికి టికెట్స్ బుక్ చేసుకున్నాడు. అదొక పిచ్చిపనిగా అనిపిస్తుందికానీ, ఆయన ఆత్మవిశ్వాసం అలాంటిది. తెల్లవాళ్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న చోట ఒక నల్లవాడికి అందునా దక్షిణ భారత యువకుడికి నోబెల్ రావడం అయ్యేపని కాదని అందరూ అనుకుంటున్న సమయంలో,ఆయన తన అచెంచల ఆత్మవిశ్వాసాన్ని నమ్ముకుని ఉండడం సామాన్య విషయమా? కేవలం రికార్డుల కోసం కొందరు వెర్రిమొర్రి పనులెన్నో చేస్తుంటారు. కానీ ప్రపంచ యువతీయువకులెవరైనా, సరే సర్ సి.వి.రామన్ రికార్డులను అధిగమించగలరేమో పోల్చుకుని చూసుకోవచ్చు. వైజ్ఞానిక పరిశోధనారంగంలో రాజకీయాల జోక్యంఏమాత్రం సహించని సర్ సి.వి రామన్ బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌సైన్స్ డైరెక్టర్ పదవి తనకుతానై వదులుకున్నాడు.హాలెండ్‌లోని ప్రముఖ పరిశోధనా సంస్థ డైరెక్టర్ పదవి ఇస్తామని ఆహ్వానిస్తే మర్యాదగా సున్నితంగా తిరస్కరించాడు. ఎందుకంటే తన సేవలు జీవితాంతం మాతృభూమికే అర్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు కాబట్టి. అలాంటి మరో అతి సున్నితమైన కారణం వల్లనే లండన్ రాయల్ సొసైటీ ఫెలోషిప్‌కు రాజీనామా చేశాడు. వీటన్నిటి కంటే మరెంతో ముఖ్యమైన విషయం మరొకటి ఉంది.భారత ఉపరాష్ట్రపతి పదవికి ఆహ్వానం వస్తే ఆయన ఏమాత్రం తొణకకుండా, బెణకకుండా వద్దన్నాడు. బాధ్యతాయుతమైన ఒక శాస్త్రవేత్తగా ఆయన ఉండదలిచాడు. రాజకీయాలు పరిపాలనా వ్యవహారాల మధ్య తనలోని శాస్త్రజ్ఞుణ్ణి ఆయన అణగదొక్కదలచుకోలేదు. ఏ కొద్దిపాటి ఆసరా దొరికినా, విదేశాలకు పరుగులు తీసేవారూ. ఏ చిన్నపాటి ఉన్నత పదవి లభిస్తుందన్నా నైతికంగా దిగజారే వారు ఇప్పుడే మన మధ్యే ఉన్నారు. 'రామన్ ఎఫెక్ట్' పేరుతో 28 ఫిబ్రవరి 1928 సి.వి. రామన్ తన పరిశోధనల్ని ప్రతిపాదించాడు. ఆ రోజును గుర్తు చేసుకుంటూ దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి అదే ఫిబ్రవరి 28ని మనం జాతీయ వైజ్ఞానికదినంగా జరుపుకుంటున్నాం. అయితే సర్ సి.వి.రామన్‌కు నోబెల్‌పురస్కార ప్రదానం 1930లో జరిగింది. ఇది మన భారత దేశానికే కాదు. మొత్తం ఆసియా ఖండానికే తొలి నోబెల్ బహుమతి అయింది. ●

# ప్రజావాక్కు



## ఒక్కసారి ఆలోచించండి!

ఉచిత పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడంఅటుంచి, వారిబతుకులు మరింత భారమవుతున్నాయి. ఈపథకాలు వికలాంగులకు, వృద్ధులకు, పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏ రాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు.ఎంతసేపు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య.ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించనినాయకులు అధికారంకోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

## ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్య దూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకో ఉపాధ్యాయ పాఠశాలలు ఉండడం, ఉపాధ్యాయ ఖాళీలు, ప్రైవేట్ పాఠశాలల ప్రభావంతో పలు పంచాయతీల్లో గత రెండేళ్లుగా అనేకప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి వస్తున్నాయి. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్న పాఠశాలలు విద్యార్థులతో కళకళ లాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలసంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా పాలకులు మాత్రం స్పందించడంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం వాడాలి

మనదేశంలో యేటా సుమారు3.10మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు,మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ వలన జరిగే హానిని అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యామ్నాయాలు వాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## నైతిక విలువల పతనం

నేడు సమాజంలో నైతిక విలువలు చాలా వరకు తగ్గాయి. ప్రశ్నించేవారు, సహాయం చేసేవారు, ఆ నలుగురు లేరు. ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లుఉంటున్నారు. ఒక ఇంట్లో ఉండేవారు సెల్‌ఫోన్లతో మాట్లాడుకోవాల్సి న పరిస్థితి. అక్రమ సంబంధాలు, నైతిక పతనం షరామామూలే. గురుశిష్యులు, భార్యభర్తల సంబంధాలు సరిగ్గా లేవు. కనుక మారుతున్న సమాజాన్ని మార్చాలి. మోరల్‌సైన్స్ అనేది ప్రతి డిగ్రీ స్థాయిలో ఉండాలి. మోరల్ సైన్స్ పాస్ అయిన వారికే డిగ్రీ పట్టా ఇవ్వాలి. డిగ్రీ క్లియరెన్స్ కోర్సు అనేది ఉండాలి.

-కె.వీరప్రసాద్, విశాఖపట్నం

## వృధా నీటిని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పండుగలు, పబ్బుల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి వర్షాలకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు చేరుతుంది.ఎండకాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉన్ననీటిని వృధా చేయకుండా అవసరమైన వాటికి సరిపోయే నీటిని మాత్రమే వాడుకొని నీటి వృధాను అరికట్టాల్సి న బాధ్యత అందరిపై ఉంది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భారత్-బ్రిటన్ సముద్రగర్భ కమ్యూనికేషన్ కేబుల్‌పై హౌతీల దాడి



**లండన్, ఫిబ్రవరి 27:** ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలకు జీవనాడి వంటి సముద్రగర్భ కేబుల్స్‌పై హౌతీలు దాడులు మొదలుపెట్టినట్లు అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా భారత్-బ్రిటన్ మధ్య ఉన్న కమ్యూనికేషన్ లైన్ సహా నాలుగింటిపై దాడులు చేసినట్లు కథనాలు వెలువడుతున్నాయి. వీటిల్లో భారత్-ఐరోపా మధ్య సేవలు అందించేవీ అధికంగా ఉన్నట్లు భావిస్తున్నారు. యెమెన్ తీర జలాల అడుగు నుంచి పరిచిన నాలుగు కమ్యూనికేషన్ తీగలు ఈ దాడుల్లో దెబ్బతిన్నట్లు తెలిసింది. ఇందులో ఒక దానిని నిర్వహించే సంస్థ ఇప్పటికే ఈ అంశాన్ని ధ్రువీకరించింది. మొత్తం నాలుగు సముద్ర గర్భ కమ్యూనికేషన్ లైన్స్ దెబ్బతిన్నట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. డేటా సెంటర్ డైనమిక్స్ అనే రకమైన అనుమానాలు వ్యక్తం చేస్తోంది. దెబ్బతిన్న వాటిల్లో ఎఎఐ-1, సీకామ్, యూరప్-ఇండియా గేట్‌వే, టాటా గ్లోబల్ నెట్‌వర్క్ అట్లాంటిక్‌కు చెందినవి ఉన్నట్లు తెలుస్తోంది. ఎఎఐ-1 కేబుల్: ఇది థాయ్ ఆసియాను ఈజిప్ట్ మీదుగా ఐరోపాతో అనుసంధానిస్తుంది. అంతేకాకుండా చైనాను ఖతర్, పాకిస్థాన్ మీదుగా పశ్చిమ దేశాలతో కలుపుతుంది. యూరప్ ఇండియా గేట్‌వే (ఇఐజి) కేబుల్: దక్షిణ ఐరోపా ప్రాంతం మీదుగా ఈజిప్ట్, సౌదీ, జిబూటి, యుఎఇ, భారత్‌కు కమ్యూనికేషన్ సేవలు అందిస్తుంది. సీకామ్ కేబుల్: ఐరోపా, ఆఫ్రికా, భారత్, దక్షిణాఫ్రికా దేశాలను అనుసంధానిస్తుంది. సీకామ్- టాటా కమ్యూనికేషన్స్ కలిసి పని చేస్తాయి. ఎర్ర సముద్రంలో నౌకల రక్షణకు అమెరికా సంకీర్ణసేనలు సిద్ధమైన వేళ, బాబ్-ఎల్-మండెప్ వద్ద నుంచి వెళ్లే సముద్ర గర్భ ఇంటర్నెట్ కేబుళ్లను ధ్వంసం చేస్తామని హౌతీలు హెచ్చరించారు. ఈ మేరకు వారు టెలిగ్రామ్‌లో సందేశాలు ఉంచారు. కొన్ని అండర్‌సీ కేబుల్స్ చిత్రాలను కూడా పోస్టు చేశారు. అదే జరిగితే ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్, బ్యాంకింగ్ వంటి కీలక సేవలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 17శాతానికి సంబంధించిన కేబుల్స్ ఈజిప్ట్‌లోని సూయజ్, బాబ్-ఎల్-మండెప్ జలసంధుల మీదుగా ఐరోపా-ఆసియా ప్రాంతాలను కలుపుతున్నాయి. ముఖ్యంగా గేట్ ఆఫ్ టియర్స్‌గా పేరున్న యెమెన్-జిబూటీ, ఎరిత్రియా మధ్య సముద్రం వెడల్పు కేవలం దాదాపు 32 కిలోమీటర్లు మాత్రమే. ఇక్కడ కొన్ని వందల మీటర్ల లోతులో ఈ తీగలను పర్చారు. సాధారణ డైవర్లు ఇక్కడికి చేరడం దాదాపు అసాధ్యం. అమెరికా, రష్యా నౌకాదళాలకు మాత్రమే వీటిని కత్తిరించే సామర్థ్యం ఉంది. ప్రత్యేకమైన పరికరాలు, వాహనాలను దీనికోసం వాడాల్సి ఉంటుంది. హౌతీలు డైవర్లు, నౌకలకు వాడే మైన్లను వినియోగించి వీటిని ధ్వంసం చేసే అవకాశాలుండొచ్చని అనుమానిస్తున్నారు. వేర్వేరు మార్గాల్లో ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను అనుసంధానించే నెట్‌వర్కులు ఉండటంతో ఈ దాడి వల్ల పెద్దగా సమస్య ఉండకపోవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే ఇంటర్నెట్ పర్యవేక్షక సంస్థ నెట్‌బ్లాక్స్ మాత్రం జిబూటిలో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడినట్లు ఎక్స్‌లో ధ్రువీకరించింది. సీకామ్ సంస్థ కూడా నెట్‌వర్క్ సమస్యలు గుర్తించినా, లోపాలను కచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు పేర్కొంది. మరమ్మతులకు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. తాజాగా దెబ్బతిన్న కేబుల్స్‌ను సరి చేయడానికి కనీసం ఎనిమిది వారాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.



# నైలు నదిలో బోటు మునక: 19 మంది కూలీల మృతి

**కైరో, ఫిబ్రవరి 27:** ఈజిప్ట్ రాజధాని కైరో శివార్లలో నైలునదిలో ఓ ఫెర్రీ బోటు మునిగిపోయింది. గ్రేటర్ కైరోలో భాగమైన గిజాలోని మోన్షాత్ ఎల్ కాంటర్ పట్టణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 19 మంది దాకా మృతి చెందినట్లు సమాచారం. ఈ పడవలో ప్రయాణిస్తున్న వారంతా దినసరి కూలీలే కావడం విషాదం. కూలీలంతా ఓ నిర్మాణ సైట్‌లో పనికి వెళుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బతికి బయటపడ్డవారిని తొలుత ఆసుపత్రికి తరలించిన తర్వాత డిశ్చార్జ్ చేశారు. పడవ ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల ఈజిప్టియన్ పౌండ్స్, గాయపడ్డ అయిదుగురికి ఒక్కొక్కరికి 20 వేల పౌండ్ల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అప్పర్ ఈజిప్ట్‌లోని నైలు నది డెల్టాలో ప్రజలు ఎక్కువగా తమ రోజువారి పనుల కోసం ఫెర్రీ బోట్లలోనే ప్రయాణిస్తుంటారు. నిర్వహణా లోపాల వల్ల ఈజిప్ట్‌లో రోడ్డు, రైలు, బోటు ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయి. గతంలో జరిగిన బోటు ప్రమాదాల్లోనూ నైలు నదిలో మునిగిపోయి చాలా మంది మరణించినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

# మహా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అజిత్ పవార్

**ముంబయి,ఫిబ్రవరి 27:**మహారాష్ట్ర అసెంబ్లీలో ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అజిత్ పవార్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి 5 నెలలకు సంబంధించి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరోసారి బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మిగతా బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని తెలిపారు.వచ్చే ఏడాది మార్చికల్లా నయా ముంబై ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తుందని తన బడ్జెట్ ప్రసంగంలో అజిత్ పవార్ పేర్కొన్నారు. రాష్ట్రం కోసంనూతన ఎమ్ఎస్ఎమ్ఇ పాలసీని రూపొందిస్తున్నామని చెప్పారు. జలజీవన్ మిషన్ కింద. 1.47 కోట్ల ఇళ్లకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందరికీ ఇళ్ల పథకం కింద దివ్యాంగులకు 34,400 ఇళ్లను సమకూర్చనున్నామని వెల్లడించారు.అదే విధంగా అయోధ్య, శ్రీనగర్ నగరాల్లో మహారాష్ట్ర భవన్‌లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది అజిత్ పవర్ చెప్పారు. ఆ రెండు నగరాల్లో భూసేకరణ కోసం రూ.77 కోట్లను కేటాయిస్తున్నామని తెలిపారు. అంతేకాక స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ను నెలకు రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అహల్యాబాయ్ హోల్కర్, జ్యోతి బాపూలే, లహుజీ సాల్వే తదితర మహనీయుల స్మారకాలను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదన చేస్తుందని చెప్పారు.

# లోక్‌సభ ఎన్నికల్లో నిర్మల, జైశంకర్‌ల పోటీ



**హుబ్బళి, ఫిబ్రవరి 27:** కేంద్ర మంత్రులు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఇద్దరు మంత్రులు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికలకు పోటీచేస్తారని కేంద్ర మంత్రిప్రహ్లాద్‌జోషి తెలిపారు. అయితే ఎక్కడినుంచి వారు పోటీచేస్తారన్నది స్పష్టం చేయలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కర్ణాటకనుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ గుజరాత్‌నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేబినెట్‌లో అత్యంత కీలకమైన శాఖలను వీరు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకూ రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించిన వీరిని ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకువీలుగా బిజెపి హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. అయితే వారుప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలనుంచే లోక్‌సభకు పోటీచేస్తారా లేక మరే ఇతర స్థానం నుంచి అయినా పోటీచేస్తారా అన్నది మాత్రం స్పష్టం కాలేదు. రాజ్యసభకు కాకుండా ఈసారి లోక్‌సభకు పోటీచేయడం మాత్రం ఖాయం అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషీ స్పష్టం చేసారు.

# సందేశ్ ఖాలీ పేదలకు భూముల అప్పగింత!



**కొల్‌కత్తా, ఫిబ్రవరి 27:**పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్ ఖాళీలో పేదలకు న్యాయం జరుగుతోంది. ఈ ప్రాంతానికి చెందిన పేదల భూములను ఆక్రమించిన వారి నుంచి 61 మందికి తిరిగి భూములను ప్రభుత్వం అప్పగించింది.పశ్చిమ బెంగాల్‌లోని ఉత్త 24 పరగణ జిల్లా సందేశ్ ఖాళీలో టీఎంసీ నేత షాజహాన్ షేక్ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా కొంతకాలంగా నిరసనలు కొనసాగుతున్నాయి. షాజహాన్‌షేక్,అతని అనుచరులకు ఇక్కడి పేదల భూమలను స్వాధీనం చేసుకున్నారని,మహిళలను లైంగికంగా వేధించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.దీనిపై అధికారులు విచారణ చేపట్టి, 61 మందికి భూయజమాన్య హక్కులు అందేలా తిరిగి దక్కేలా చేశారని చూశారు. దీనికి ముందు పశ్చిమ బెంగాల్ పోలీసులు తృణమూల్ కాంగ్రెష్ నేత అజిత్ మైతీని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న తృణమూల్ నేత షాజహాన్ షేక్‌కు అజిత్ మైతీ సన్నిహితుడని సమాచారం మైతీని గ్రామస్థులు పట్టుకున్నారని ఒక అధికారి తెలిపారు.70కి పైగా ఫిర్యాదులు అందడంతో పోలీసులు షాజహాన్ షేక్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# దేశంలోనే వృద్ధ ఎంపీ షఫికర్ రహ్మాన్ బర్క్ కన్నుమూత



**లక్‌నవ్,ఫిబ్రవరి 27:** పార్లమెంటులో సీనియర్ సభ్యుడు, సమాజ్‌వాదీ పార్టీ నేత షఫికర్ రహ్మాన్ బర్క్ (93) కన్నుమూశారు.కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..మొరాదాబాద్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత పార్లమెంటులో అత్యంత వృద్ధ ఎంపీగా ఉన్న ఆయన.. యూపీలోని సంభల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో జులై 11, 1930న ఫికర్ రహ్మాన్ బర్క్ జన్మించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన ప్రస్తుతం అదే స్థానం నుంచి పార్లమెంటులో కొనసా గుతున్నారు. అంతకు ముందు మొరాదాబాద్ ఎంపీగాను మూడుసార్లు పనిచేసిన ఆయన సంభల్ ఎంపీగా రెండోసారి గెలుపొందారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ స్థానం నుంచి బర్క్‌ను బరిలో దిం చాలని ఎస్పీ ఇటీవల నిర్ణయించింది.పార్టీ సీనియర్ నేత మృతిపట్ల సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సంతాపం తెలియజేశారు. ఎస్పీ సీనియర్ నేత షఫికర్ రహ్మాన్ బర్క్ గతంలో పలు వివాదాస్పద వాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు.'వందే మాత రం'పై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. తాలిబన్లను స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చిన ఘటనలో కేసు కూడా నమోదయ్యింది. అఫ్గాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకోవడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు.

## రూ. 2.5 కోట్లు చెల్లించి 900 మంది ఖైదీలకు విముక్తి

# యుఎఇలో గొప్ప మనసు చాటుకున్న భారతీయ వ్యాపారవేత్త



**దుబాయ్, ఫిబ్రవరి 27:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త, మానవ తావాది ఫిరోజ్ మర్చంట్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. సుమారు రూ. 2.5 కోట్లు చెల్లించడం ద్వారా యుఎఇ వ్యాప్తంగా 900 మంది ఖైదీలకు జైలు జీవితం నుంచి విముక్తి కల్పిం చారు. ఫిరోజ్ ప్యూర్ గోల్డ్ జువెలర్స్ యజమాని. వయసు 66 యేళ్లు. 2008లో స్థాపించిన 'ది ఫర్‌గాటెన్ సొసైటీ' కార్యక్రమం కింద ఆయన విస్తృత స్థాయిలో సేవలందిస్తున్నారు. ఖైదీలు చెల్లిం చాల్సిన సొమ్మును తాను చెల్లిస్తూ.. వారు కారాగారాల నుంచి విడుదలయ్యేలా చూస్తున్నారు. గత కొన్నేళ్లలో 20వేల మందికిపైగా ఆయన జైలు జీవితం నుంచి విముక్తి కల్పించారు. స్వదేశాలకు వెళ్లి పోయేందుకు వారిలో చాలామందికి ప్రయాణ టికెట్లుకూడా సమకూర్చారు. 2024లో మూడు వేల మంది ఖైదీలను విడుదల చేయించాలని ఫిరోజ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.అందులోభాగంగా ఈ యేడాది ఇప్పటిదాకా 900మందిని కారాగారాల నుంచి బయటకు తీసుకొచ్చినట్లు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# కెనడాలో భారత అధికారులకు బెదిరింపులొచ్చాయ్: జైశంకర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కెనడాలో గత యేడాది భారత దౌత్యా ధికారులకు వరుస బెదిరింపులు వచ్చాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అదే సమయంలో ఆ దేశ వ్యవస్థల నుంచి ఎలాంటి సహకారం లభించలేదన్నారు. అందువల్లే అక్కడ వీసా జారీ సేవలను నిలిపివేయాల్సి వచ్చిందని వివరించారు. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత ఏజెంట్లే కారణమని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో నిరాధార ఆరోపణలు చేసిన విషయం విదితమే. దీంతో ఇరు దేశా మధ్య అప్పట్లో దౌత్యపరమైన విభేదాలు తలెత్తాయి. ఫలితంగా గత యేడాది సెప్టెంబర్‌లో భారత్ అక్కడ వీసా సేవలను నిలిపివేసింది. ఆ సమయంలో తలెత్తిన పరిస్థితులను వివరిస్తూ జైశంకర్ ఓ సమావేశంలో పై వ్యాఖ్యలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్, లండన్‌లోని హైకమిషన్‌పై దాడులు చేసిన వారితో పాటు కెనడాలో భారత దౌత్యాధికారులను బెదిరించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని జైశంకర్ డిమాండ్ చేశారు. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు ఓ దశలో భారత దౌత్య కార్యాలయాలపై 'స్మోక్ బాంబు'లు విసిరారని తెలిపారు. వారికి అక్కడ అంత స్వేచ్ఛ లభిం చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇతర దేశాల ప్రతిని ధులను బెదిరించే స్థాయికి వాక్‌స్వేచ్ఛ విస్తరించడం మంచిది కాదని హితవు పలికారు. యూకే, యూఎస్, ఆస్ట్రేలి యాలోనూ ఈ తరహా దాడులు జరిగాయని జైశంకర్ గుర్తుచేశారు. తగినంత భద్రత లభించలేదని తెలిపారు. కానీ తర్వాత పరిస్థితులు చక్కబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పుడు అక్కడ ఎలాంటి దాడులు జరిగినా చాలా బలమైన ప్రతిస్పందన వస్తుందని వెల్లడించారు. ఒక దేశ రాయబార కార్యాలయాలపై దాడులు జరిగినప్పుడు స్థానిక ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తప్పుడు సంకేతాలను పంపిస్తుందని స్పష్టం చేశారు.

# పతంజలి తప్పుడు ప్రకటనలపై సుప్రీం ఆగ్రహం




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి ప్రకటనలపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం విచారించింది. అయితే తప్పుదోవ పట్టిస్తున్న పతంజలి ప్రకటనల విషయంలో ప్రభుత్వం ఇంతకాలం కళ్లు మూసుకుని కూర్చుందని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో మండిపడింది. అంతే కాదు. ఇలాంటి ప్రకటనల విషయంలో ఇంకా జాప్యం వద్దని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది.పతంజలి తప్పుడు ప్రకటనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఈ క్రమంలో తప్పుదోవ పట్టించే వైద్యం ప్రకటనల సమస్యకు పరిష్కారం కనుగొనాలంటూ కేంద్రం తరఫు న్యాయవాదిని అత్యున్నత న్యాయస్థానం కోరింది.ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు గతంలోనే సుప్రీం కోర్టు వార్నింగ్ ఇచ్చింది.హెర్బల్ ఉత్పత్తులపై మోసపూరిత ప్రకటనలు చేస్తే ఒక్కొక్క ఉత్పత్తిపై భారీ జరిమానా తప్పదని తెలిపింది. కంపెనీ చేస్తున్న నిరాధారమైన మోసపూరితమైన ప్రకటనలు ఆపివేయాలని, లేకపోతే ఒక్కొక్క ఉత్పత్తిపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. యాడ్స్‌ను నిలిపివేయాలని ఆదేశించింది.తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు ఇస్తూ వచ్చింది. ఈ ప్రకటనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో కేసు వేసింది. అలోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. డాక్టర్లను కించపరిచేయాల ప్రకటనలను చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ అసత్యప్రచారాన్ని అడ్డుకునే మార్గాన్ని కనిపెట్టాల్సిందిగా సుప్రీం కోర్టు కేంద్రం ప్రభుత్వానికి సూచించింది.

# ఎన్నికల వేళ బిజెడి టిక్కెట్లకు 10వేలకు పైగా దరఖాస్తులు



**భువనేశ్వర్, ఫిబ్రవరి 27:** సార్వత్రిక ఎన్నికలతో పాటు త్వరలో ఒడిశాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడీ నుంచి పోటీ చేసేందుకు 10 వేల మందికి పైగా దరఖాస్తు చేస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో 147ఎమ్మెల్యే స్థానాలు, 21ఎంపీ స్థానాలున్నాయి. వేలమంది బీజేడీ టిక్కెట్లను ఆశించడంపై ఆ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.'రానున్న ఎన్నికల్లో ఎంతోమంది నిపుణులతో సహా 10 వేల మంది పైగా బీజేడీ టిక్కెట్ల కోసం ఎదురు చేస్తున్నారు. ఆరోసారి కూడా సీఎంగా నవీన్ పట్నాయక్ కొనసాగాలని ఒడిశా ప్రజలు కోరుకుంటున్నారు. వారి ఆశీస్సులతో ఎన్నికల్లో పార్టీ భారీ విజయాన్ని సాధిస్తుందని బలంగా నమ్ముతున్నాం' అని బీజేడీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి ప్రణబ్ ప్రకాశ్ దాస్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.2022 పంచాయతీ ఎన్నికల్లో బీజేడీ 52 శాతానికి పైగా ఓట్లను సాధించిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ నంబర్ వన్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. నవీన్ పట్నాయక్ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన సీఎంగా మొదటి స్థానంలో నిలిచినట్లు జాతీయ సర్వ నివేదించడమే నిదర్శనమన్నారు. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వేల మందిలో.. గెలుపు సామర్థ్యం,పార్టీ పట్ల విధేయత, ఇతర అంశాల ఆధారంగా ఎంపిక చేస్తామని బీజేపీ పేర్కొంది. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో కాషాయ పార్టీ విమర్శలు గుప్పించింది. 'పరీక్షలు రాసేందుకు వేల మంది వస్తారు. కానీ, ఫలితాల్లో కొందరు మాత్రమే ఫస్ట్ దరఖాస్తులు రాగా.. కాంగ్రెస్ టిక్కెట్ల కోసం 3 వేలమంది ఆశిస్తున్నారు.

# రైల్వేలో సెంకండ్ క్లాస్, ఆర్డినరీ ఛార్జీల పునరుద్ధరణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** భారతీయ రైల్వే శాఖ ప్రయాణికులకు ఊరట నిచ్చింది. కొన్నిరకాల రైళ్లలో పాత ప్రయాణ ఛార్జీలను పునరుద్ధరించింది.కొవిడ్ లాక్‌డౌన్ తర్వాత రైల్వే మెల్లగా ప్యాసింజర్ ట్రైన్ల పేర్లను మార్చడం మొదలు పెట్టింది. వాటి కొత్త పేర్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ఆర్డినరీ ఛార్జీలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. దీంతో కనీస టికెట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సమానంగా ధరరూ.30కు చేరడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రైల్వేబోర్డు రివ్యూ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణం తీసుకుంది.తాజాగా సెకండ్ క్లాస్ ఆర్డినరీ రైళ్ల కనీస టికెట్ ధరను పాత రేట్ల లానే వసూలు చేయాని దిచీఫ్ బుకింగ్ రిజర్వేషన్ అధికారులకు మంగళవారం తెల్లవారు జామున సమాచారం అందింది. మెయిన్‌లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్(ఎంఈఎంయూ)లో ఆర్డినరీ క్లాస్ టికెట్ ధరలు 50 శాతం వరకు తగ్గాయి. సాధారణంగా ఈ రైలు నంబర్లు సున్నాతో మొదలవుతుంటాయి. అన్ రిజర్వుడ్ ట్రాకింగ్ సిస్టమ్‌లోను వీటి ధరలు అప్‌డేట్ చేశారు. గతంలో ప్యాసింజర్ రైళ్లుగా సేవలందించి ఆ తర్వాత ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్‌గా మారిన అన్నింటికీ ఈ మార్పు వర్తిస్తుంది.జూన్ 2022లో నైరుతీ రైల్వే మొత్తం 8 ప్యాసింజర్ స్పెషల్స్‌ను అన్ రిజర్వ్‌డ్ ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చింది. 2021 ఏప్రిల్‌లో ఇదే మొత్తం 20 రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా చేర్చింది.200 కిలోమీటర్ల దూరానికి మించి ప్యాసింజర్ రైళ్లను నడపకూడదని నిర్ణయించింది. 2020లో మొత్తం 502 ప్యాసింజర్ రైళ్లను మార్చాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.



# నాటో సభ్యదేశంగా స్వీడన్!

**బుడాపెస్ట్, ఫిబ్రవరి27:** రెండేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం నాటోలో స్వీడన్ సభ్యత్వం పొందటానికి మార్గం సుగమమైంది. ఇందుకు చివరి అడ్డంకిగా ఉన్న హంగేరి పార్లమెంట్ ఆమోదించటంతో సమస్య పరిష్కారమైంది. హంగేరి పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో స్వీడన్‌కు అనుకూలంగా 188 ఓట్లు రాగా వ్యతిరేకంగా 6 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో హంగేరి మిత్రదేశాలు రెండేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. 2022జులైలో హంగేరి ప్రధాని విక్టరి ఓర్బన్ ప్రభుత్వం స్వీడన్ ప్రవేశాన్ని ఆమోదించటానికి ప్రోటోకాల్ సమర్పించింది. దీన్ని పాలక పక్ష సభ్యులు వ్యతిరేకించటంతో ప్రతిష్టంభన ఏర్పడింది. కొత్త దేశాలకు నాటో సభ్యత్వం ఇవ్వాలంటే సభ్యదేశాలు ఏకగ్రీవంగా మద్దతు తెలపాలి. 31 మంది సభ్యదేశాలున్న నాటో కూటమిలో గత నెలలో తుర్కియే తన ఆమోదంతెలుపగా చివరిగా హంగేరి మద్దతు అవసరం పడింది. ఓటింగ్‌కు ముందు చట్టసభ సభ్యులనుద్దేశించి ఓర్బన్ మాట్లాడుతూ స్వీడన్, హంగేరిల సైనిక సహకారం, స్వీడన్ నాటో ప్రవేశం హంగేరి భద్రతను బలో పేతం చేస్తాయన్నారు. స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ హంగేరి రాజధానిలో ఆ దేశ ప్రధాని ఓర్బన్‌తో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు ప్రకటించారు.స్వీడన్ నాటో బిడ్ ఆమోదాన్ని అధికారికంగా ఆమోదించటానికి అధ్యక్ష సంతకంఅవసరం.ఇది త్వరలో జరుగుతుందని భావిస్తున్నారు.

# గుండెపోటుతో కళ్లెదుటే .. కొత్త జంట జీవితం విషాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** సరదాగా రోజుని ప్రారంభించిన ఆ కొత్త జంట విషాదకర రీతిలో తమ జీవితాలను ముగింపు పలికింది. 24 గంటల వ్యవధిలో భర్త కన్నుమూయగా.. భర్త మృత దేహాన్ని చూసి భరించలేని ఆమె బిల్డింగ్ మీద నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. దేశ రాజధాని పరిధిలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన. అభిషేక్ అహ్లూవాలీ -అంజలికి నవంబర్ 30వ తేదీన వివాహం జరిగింది. ఘజియాబాద్‌లో ఉంటున్న ఈ జంట సరదాగా ఢిల్లీ జూ సందర్శనకు వెళ్లింది.అయితే అక్కడ వెళ్లిన కాసేపటికే ఛాతీలో నొప్పి ఉందంటూ అభిషేక్ అంజలితో చెప్పాడు.ఆందోళనతో తన స్నేహితులకు సమాచారం ఇచ్చింది.వాళ్లు దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి సఫ్దార్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. కాసేపటికే అభిషేక్ కన్నుమూశాడని.. అతనిమృతికి గుండెపోటే కారణమని వైద్యులు తెలిపారు.పోస్టుమార్టం తరువాత అభిషేక్ మృతదేహాన్ని ప్లాట్‌కు తరలించారు. అందరూ శోకసముద్రంలో మునిగిపోగా అంజలి మాత్రం అక్కడి నుండి బయటికి వెళ్లి బంధువులు ఆమెను అడ్డుకునేలోపే ఏడో అంతస్తుచేరి అక్కడి నుండి దూకేసింది. తీవ్రంగా గాయపడిన అంజలి ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూసింది.24గం.వ్యవధిలో అభిషేక్, అంజలి దంపతుల మృతితో ఇరు కుటుంబాలలో విషాదం నెలకొంది.

# ఐఎన్ఎల్‌డి అధ్యక్షుడి హత్యలో యూకే గ్యాంగ్‌స్టర్ హస్తం!



**ఛండీగఢ్, ఫిబ్రవరి 27:** హర్యానా రాష్ట్ర ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి) అధ్యక్షుడు నఫే సింగ్ రాఠీ హత్యలో యూకే ఆధారిత గ్యాంగ్‌స్టర్ల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం. హత్య కుట్ర వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు పలువురు గ్యాంగ్‌స్టర్లు వారి సన్నిహితులను విచా రిస్తున్నట్లు తెలుస్తోంది. జజ్జర్ జిల్లాలో నఫే సింగ్ తన కారులో వస్తుండగా గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆయనతో సహా మరో కార్యకర్త కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో మొత్తం 15 మందిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వీరేంద్ర రాఠీ, రాజ్‌పాల్ శర్మల పేర్లను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. వీరికి ప్రముఖ రాజకీయ నాయకులతో సంబంధాలున్నట్లు పేర్కొన్నారు. హత్య కేసును ఛేదించే బాధ్యతను సిబిఐకి అప్పగిస్తామని హర్యానా హోంమంత్రి ప్రకటించారు.

## 'ఏం ధరించాలన్నది పూర్తిగా మీ నిర్ణయం': రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** మహిళల దుస్తుల ఎంపికను గౌరవించాలని, ఒక వ్యక్తి ఏం ధరించాలో నిర్దేశించకూడ దని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఉత్త రప్రదేశ్‌లోని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన మహిళా విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం, బాసర గ్రామము & మండలము, నిర్మల్ జిల్లా
సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన
నోటీసు నెం. జి/123/2021 తేది: 26.02.2024
దేవస్థానమునందు కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొను హక్కునకు సీల్డ్ టెండరు కం బహిరంగ వేలము నిర్వహించబడును. ధరావత్తు సొమ్ము రూ.3,00,000లు. కాలపరిమితి రెండు సంవత్సరములు మాత్రమే. (01.04.2024 నుండి 31.03.2026). [illegible]
DIPR.No.10964-PP/CL/Advt/1/2023-24 తేది: 27.02.2024 సం/- కార్యనిర్వహణాధికారి

# దేశంలో కరోనా తాజా కేసులు 125, మరో ఐదుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 125 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,29,274కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,856మంది కోలుకోగా 934 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,484కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,76,007కి చేరగా,80,27,207 మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 69,17,574కి చేరింది.అందులో 68,45,460మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,95,962కి చేరింది.అందులో 40,55,471మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,583కి చేరింది.అందులో 35,73,488మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,694మందికి కరోనా సోకింది. 21,21,916మందికోలుకున్నారు. 23,722మంది మరణించారు.

# బాసర త్రిపుల్ఐటిలో గంజాయి కలకలం

## గంజాయి సేవిస్తూ పట్టబడిన ఇద్దరు విద్యార్థులు

## మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు గుర్తింపు

## ఈ వ్యవహారంపై ఐదుగురితో కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా కొనసాగుతున్న బాసర త్రిపుల్ ఐటిలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. ఆదివారం సాయంత్రం బాయ్స్ హాస్టల్ బిల్డింగ్‌పైన ఇద్దరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ ఉండగా పక్కా సమాచారం అందుకున్న రిటైర్డ్ ఆర్మీ సిబ్బందిని వీరిని పట్టుకుని అధికారులకు సమాచారం ఇచ్చారు. క్యాంపస్ అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేయడంతో విద్యార్థులను అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని బాసర త్రిపుల్ ఐటీలో గత సంవత్సరం కూడా ముగ్గురు విద్యార్థులు గంజాయి సేవిస్తూ దొరికిపోయారు. అప్పటినుంచి గట్టి బందో బస్తు ను ఏర్పాటుచేసి బయటనుంచి గంజాయి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ గంజాయి క్యాంపస్‌లోకి ప్రవేశించడం సంచలనంగా మారింది. గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ విద్యార్థులు రీ అడ్మిషన్ పొందిన వారిగా గుర్తించారు. ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకుని ఈ 3, ఈ 4లలో పరీక్షలు తప్పడంతో సప్లిమెంటరీ రాసేందుకు తిరిగి కళాశాలకు వచ్చిన విద్యార్థులుగా గుర్తించారు. క్యాంపస్‌లో ప్రస్తుతం ఒక డిఎస్పీ, సిఐతో పాటు ఎస్ఐలు కలిపి సుమారు 25 మంది వరకు సిబ్బంది భద్రతా చర్యల్లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలతో శాంతిభద్రతల సమస్యలు ఎదురుకావడంతో మరో 20 మంది రిటైర్డ్ ఆర్మీ సిబ్బందిని కూడా భద్రతకోసం వినియోగిస్తున్నారు. వీరు నిరంతరం గస్తీ తిరుగుతూ విద్యార్థుల కదలికలను పరిశీలిస్తుంటారు. బాయ్స్ హాస్టల్ వద్ద గంజాయి ఉందన్న పక్కా సమాచారం అందడంతో నిఘా వేసి ఉంచారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం బిల్డింగ్‌పైకి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు గంజాయితో పట్టుపడ్డారు. అనంతరం బిల్డింగ్‌పైన సోదాలు చేయగా మరికొన్ని గంజాయి ప్యాకెట్లు లభించినట్లు సమాచారం. గంజాయిని ఎంతమంది విద్యార్థులు సేవిస్తున్నారు, గంజాయి ఎక్కడి నుంచి వస్తుందన్న అంశాలపై లోతుగా దర్యాప్తును ప్రారంభించారు. గతయేడాది పట్టుపడిన ముగ్గురు విద్యార్థులను విసి సస్పెండ్ చేశారు. అప్పట్లో వీరిపై నార్కొటిక్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారి నుంచి వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని విద్యార్థుల వద్దకు ఎవరు చేరుస్తున్నారన్న విషయంపై పోలీసులు దృష్టి సారించారు. సెక్యూరిటీని దాటుకుని బయటి వ్యక్తులు లోపలికొచ్చే అవకాశం ఉండదు. సిబ్బంది లోనే కొందరు డబ్బు కోసం గంజాయి సరఫరా చేస్తున్నారా అన్న విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. తాజా ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసేందుకు కమిటీని నియమిస్తూ విసి వెంకట రమణ ఉత్తర్వులు జారీచేశారు. ఈ కమిటీలో త్రిపుల్ ఐటీ డైరెక్టర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, చీఫ్ వార్డెన్, ఎడిఎస్‌డబ్ల్యు, ఫ్యాకల్టీ హెడ్‌లు ఉన్నారు. నిజనిర్ధారణచేసి నాలుగు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని విసి ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మరింత పటిష్టచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా విద్యార్థులు తాము గంజాయి సేవించినట్లు అంగీకరించారని ముథోల్ సిఐ వినోద్ తెలిపారు. తమ స్నేహితుడు నాందేడ్‌కు చెందిన విద్యార్థి ద్వారా తమకు గంజాయి అందినట్లు విచారణలో తెలిపారని సమాచారం. ఇద్దరు విద్యార్థులపై కేసులు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# ప్రధానిగా మూడోసారి మోడీయే

## విజయసంకల్పయాత్ర సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా

**హైదరాబాద్ (గోషామహల్), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి అధికారం చేపట్టబోతున్నట్లు కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి జాతీయ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సంకల్పయాత్రను చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం బిజెపి విజయసంకల్ప యాత్ర గోషా మహల్ నియోజకవర్గానికి చేరుకుంది. నియోజకవర్గంలోని జుమ్మేరాత్‌బజార్‌లో విజయసంకల్ప యాత్ర సభను నిర్వహించారు.



మంగళవారం గోషామహల్‌లో నిర్వహించిన విజయసంకల్ప యాత్ర సభలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి 375 సీట్ల లక్ష్యంతో ప్రజల వద్దకు వెళ్తున్నట్లు చెప్పారు. దేశ ప్రజలందరి మనస్సులో మూడోసారి కూడా నరేంద్ర మోడీ రావాలని ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో 12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. సోనియా రిమోట్ కంట్రోల్‌లో ప్రధానమంత్రిగా మనోహ్మాన్ సింగ్ కొనసాగినట్లు చెప్పారు. ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాయంలో కొనసాగుతుందన్నారు. ఈసారి 17 పార్లమెంట్ స్థానాలను బిజెపి గెల్చుకుంటుం దన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జి.శంకర్‌యాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు వి.పాండుయాదవ్, కార్పొరేటర్లు డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా, రాకేష్ జైస్వాల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత జిఒ ప్రకారం ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్ అమలుచేయాలి

## కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్



మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎంపి వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్ పాత రెగ్యులరైజ్‌ను పాత జివో ప్రకారం అమలు చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఇంకొకటని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గత ప్రభుత్వ ఎల్ఆర్ఎస్ జివో తీసుకొస్తే రాద్ధాంతం చేశారని ప్రస్తుతం అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ అంశం తెరపైకి తెచ్చారని పెర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ 31 ఆగస్టు 2020న ఎల్ఆర్ఎస్ జివో తేవడం జరిగిందని ఆ జివోను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమవుతుందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ద్వారా మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లు, గ్రామాల్లో లే అవుట్ లేని భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25.44 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడంతో 25 శాతం మంది దరఖాస్తుదారులు హైకోర్టు సూచనలకు అనుగుణంగా రిస్క్ తీసుకుని రెగ్యులరైజ్ చేసుకున్నారని తెలిపారు. ఆ సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర పదజాలంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని మాట్లాడినారని వివరించారు. ఇప్పుడు 8 వేల కోట్ల ఆదాయం వస్తుండడంతో ఆ జివోనే కొనసాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడడం లేదని ఆరోపించారు. ఆనాడు సిఎంగా పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి సిఎం కెసిఆర్ తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ జివోను వచ్చే నెల చివరి వరకు పొడగిస్తున్నారని రెగ్యులరైజ్ పేరుతో పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయవద్దని ఇచ్చిన హామీని అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అప్పుడు మాట్లాడింది తప్పు అని ఒప్పుకోవాలని పెర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్ రాజిరెడ్డి, నాయకులు మ్యాన రవి, జక్కుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నేపథ్యంలో బస్సులను అన్ని స్టాప్‌ల్లోనూ ఆపాలి

## ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టీసీ బస్సులను అన్ని ప్రాంతాల బస్‌స్టాఫ్‌లో ఆపేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అన్ని బస్టాఫ్‌లో బస్సులను ఆపేలా ఆర్‌టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గత రెండునెలల నుంచి తెలంగాణలో ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వలన ప్రయాణిలకు సంఖ్య గణనీయంగా పెరిగిన సందర్భంగా గ్రామీణ, పట్టణ ఇతర బస్ స్టాఫ్‌ల్లో బస్సుల్లో కూర్చునే సామర్థ్యం లేకపోవడంతో బస్‌లను ఆపకపోవడం మూలంగా విద్యార్థులు కొంతమేర ఆలస్యమై కళాశాలలకు చేరుకున్న పరిస్థితి ఉన్నదని వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలకు అనుమతించమని అధికారులు స్పష్టం చేశారని.. ఈ నేపథ్యంలో బస్సులన్నీ బస్టాఫ్‌ల్లో ఆపేలాగా.. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎక్కడ బస్ ఆపినా ఎక్కించుకునేలా ఆర్‌టీసి అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి తాఖీదులు

## మార్చి 4న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. మార్చి నాలుగవ తేదీన విచారణకు రావాలని ఈడీ అధికారులు మంగళవారం జారీ చేసిన సమన్లలో కోరారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేయడం ఇది ఎనిమిదవసారి. ఇంతకు ముందు ఏడుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆ యన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవ రి 13వ తేదీన నాలుగవసారి, జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఆరవసారి, ఫిబ్రవరి 22వ తేదీన ఏడవసారి వరుసగా ఈడీ సమన్లు జారీ చేయ డం తెలిసిందే. చివరగా 22వ తేదీన జారీ అయిన సమన్లకుగానూ 26వ తేదీన ఆయన విచారణకు హాజరు కావాల్సి వుండగా గైర్హాజర్ అయ్యారు. తమ పిటిషన్‌పై సు ప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో ఈడీ అధికారులు పదేపదే సమన్లు జారీచేసి సమయాన్ని వృధా చేసుకోరాదని ఆప్ నేతలు కోరడం కొసమెరుపు. ఇప్పటివరకు ఏడుసార్లు విచారణకు రాకపోవడంతో ఎనిమిదోసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఈడీ అధికారులు తాజాగా జారీచేసిన సమన్లలో కోరారు. ఐదోసారి తాఖీదులు జారీచేసి విచా రణకు రావాలని కోరినపుడు ఫిబ్రవరి2న హాజరు కావాలని కోరగా అందుకు ఆయన స్పం దించ లేదు. దీంతో ఇడి అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కేజ్రీవాల్‌పై చర్యలు తీసు కోవాల న్నారు. ఇడి పిటిషన్‌పై స్పందించిన కోర్టు దీని పై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌ను కోరింది. దీని పైనా మార్చి16న సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న తరుణంలో ఇడి మళ్లీ తాఖీదులిచ్చింది.

## మార్చి 1 నుంచి రెవెన్యూ సమస్యల

# పరిష్కారానికి సదస్సులు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలోని సమస్యల పరిష్కారానికి త్వరలోనే సదస్సులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇరిగేషన్, ఆర్థిక, విద్యుత్ శాఖలపై విడుదల చేసినట్లుగానే త్వరలో ధరణిపై కూడా శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ పునర్నిర్మాణంపై నిర్వహించిన సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. వీటి పరిష్కారానికి మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు ఎమ్మార్వో స్థాయిలో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతున్న ధరణి పోర్టల్‌లో రైతులు కూలీలకు ఉన్న ఐదు గుంటలు, పది గుంటల భూమి కూడా సమస్యలోకి నెట్టబడిందన్నారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికి కుట్ర పూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని ఆరోపించారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబాజ్జ చేశారో ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలోనే ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. భూరికార్డులకు శరాఘాతంగా పరిణమించిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నట్లు ఈ సందర్భంగా పొంగులేటి వెల్లడించారు.

## ధూపదీప నైవేద్యాలకు

# నిధులు మంజూరు హర్షణీయం

## మంత్రి కొండా సురేఖకు అర్చకుల కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాన్నింటికీ ధూపదీప పథకం నిధులు చెల్లించడం హర్షణీయమని అర్చక సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో సాంకేతిక కారణాల వల్ల వేతనాలు చెల్లింపులో కొంత ఆలస్యమైనప్పటికీ కొత్త ప్రభుత్వం పెంగింగ్ వేతనాలతో సహా మొత్తం చెల్లించిందని సంతోషం వ్యక్తం చేస్తూ యావత్ తెలంగాణ అర్చకుల తరఫున ధూప దీప నైవేద్య అర్చక సంఘం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మంత్రిని శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. మంత్రి గారిని కలిసిన వారిలో ధూపదీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రిస్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ అన్నంభొట్ల ఫణికుమార్ శర్మ ఉన్నారు.

# నేడు లాసెట్ నోటిఫికేషన్ జారీ

## మార్చి 1 నుంచి దరఖాస్తుల స్వీకరణ

## జూన్ 3న లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాల, 5 సంవత్సరాల లాకోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీలా సెట్-2024 నోటిఫికేషన్‌ను కూడా ఈ రోజు జారీ చేయనున్నారు. లాసెట్‌తోపాటు.. పీజీ లాసెట్ పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. లాసెట్, పిజి లాసెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. లాసెట్, పీజీ లా సెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి విజయలక్ష్మి వ్యవహరించనున్నారు. లాసెట్, పీజీలాసెట్ దరఖాస్తులను మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు స్వీకరిస్తారు. అపరాధ రుసుంతో మే 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పీజీలాసెట్, 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 03న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

## సిఎం రేవంత్‌రెడ్డికి రిటైర్డ్ ఉద్యోగుల వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. ఈ మేరకు మంగళవారం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

విశ్రాంత ఉద్యోగులకు వారి మూలపెన్షన్ నుంచి 1శాతం సొమ్మును మినహాయించి పూర్తి స్థాయిలో వైద్యసదుపాయం కల్పిం చేందుకు పిఆర్‌సి కమిటి సూచించిన విధంగా గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న 3డిఆర్‌లను వెంటనే డిడుదల చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రతినెలా ఒకటోతారీఖున పెన్షన్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలోని 85శాతం పెన్షనర్లు సభ్యులుగా ఉన్న తమ సంఘ భవన నిర్మాణానికి జిహెచ్ఎంసి పరిధిలో వెయ్యి గజాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

# టిజి రిజిస్ట్రేషన్లకు మరింత సమయం

## కేంద్రానికి రవాణా శాఖ ఫైల్

## అనుమతి కోసం ఎదురుచూస్తున్న అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణలో వెహికిల్ నంబర్లపై ప్రస్తుతం ఉన్న టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈమేరకు ఈనెల మొదటి వారంలో రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అమలులోకి రావాలంటే కేంద్రం ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. వాహనాల రిజిస్ట్రేషన్లపై టీఎస్‌కు బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర రవాణా శాఖ అధికారులు కేంద్ర రవాణా శాఖకు ఫైల్ పంపారు. ఈ ఫైల్‌కు ఇంకా అక్కడి నుంచి అనుమతి రాకపోవడంతో అధికారులు ఏం చేయాలా అనే అలోచనలో ఉన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం నుంచి గెజిట్ వచ్చాక రెండు రోజుల తరువాత నోటిఫికేషన్ వెలువడుతుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి 15 రోజులు పట్టే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అప్పుడు ఆర్టీఏ కార్యాలయాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుంది. అప్పటి నుంచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై టీజీ అనేది అమలులోకి వస్తుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు టీఎస్‌గా ఎలా చేశారో ప్రస్తుతం కేంద్ర రవాణా శాఖ గెజిట్ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుంది. ఆ తరువాత కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వెహికిల్స్‌కు మాత్రమే టీజీ పేరుతో నంబర్లను కేటాయించనున్నారు. మరోవైపు, ప్రస్తుతం టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ జరిగిన వాహనాల మార్పు సంగతి ఏంటని వాహనదారులు ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం ఉన్న వాహనాలను ఎలాంటి మార్పులు చేర్పులు అవసరం లేదనీ, ప్రభుత్వం జీవో ఇచ్చిన తరువాత అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతానికి టీఎస్ నంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనీ, మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంటే అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారనీ, అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# అర్ధరాత్రి టీ తాగేందుకు వెళ్లి అనంతలోకాలకు..

## మాసాన్‌పల్లి వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం..మరొకరికి తీవ్రగాయాలు



మహ్మద్ వాజిద్ (ఫైల్)



ముక్రం (ఫైల్)



హాజీ(ఫైల్)

**జోగిపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం జరి గింది. సోమవారం అర్ధరాత్రి దాటాక 161 జాతీయ రహదారిపై మాసానిపల్లిబ్రిడ్జి సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అర్ధరాత్రి దాటాక ఆరుగురు స్నేహి తులు కలిసి టీ తాగడానికని వెళ్లగా ఈ ప్రమాదం జరిగింది. మాసాన్‌పల్లి బ్రిడ్జివద్ద తాము వెళ్తున్న కారును ఆపి మూత్రవిసర్జన చేస్తుండగా వెనుకనుంచి వచ్చిన టాంకర్ అతివేగంగా ఢీకొట్టడంతో వారిలో ముగ్గురు స్నేహితులు వాజిద్(29), ముక్రం(27), హాజీ(29) అక్కడికక్కడే మృతి చెందగా రిజ్వాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. జోగిపేటకు చెందిన అర్షద్ తన స్నేహితులైన వాజిద్, ముక్రం, హాజీ, రిజ్వాన్, షంషులతో కలిసి అర్ధరాత్రి టీ తాగేందుకు కారులో బయలుదేరారు.

మార్గమధ్యంలో మాసానిపల్లి వద్ద కారును నిలిపి మూత్రవిసర్జనకు దిగారు. ఈ క్రమంలో సంగారెడ్డి నుండి అతివేగంగా వస్తున్న జిజె12బి29649 నెంబరుగల టాంకర్.. కారు ఢీకొట్టడంతోపాటు కారువద్దే నిలబడి ఉన్న వాజిద్, ముక్రం, హాజీ, రిజ్వాన్‌లను గుద్దేసింది. దీంతో రిజ్వాన్ కాలువిరిగి తీవ్రంగా గాయపడగా.. మిగతా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ముగ్గురి మృతదేహాలను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. తీవ్రగాయాలైన రిజ్వాన్‌ను హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ సత్తయ్య**

రోడ్డుప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సమాచారం తెలుసుకున్న డిఎస్పీ సత్తయ్య ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును ఆయన తెలుసుకున్నారు. కాగా ఈ జాతీయ రహదారిపైన ఇటీవల తరచుగా రోడ్డుప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతున్న సందర్భంగా ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జోగిపేట పోలీసులకు సూచించారు.

# బండి సంజయ్‌వి రాజకీయ డ్రామాలు

## మాట్లాడే ముందు ఒళ్లు, నాలుక దగ్గర పెట్టుకోవాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు స్పందన

**హుస్నాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం రోజున హుస్నాబాద్ ప్రజాహిత యాత్రలో మంత్రిపై బండి చేసిన ఆరోపనలపై స్పందించిన ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో ఏం ఒరగబెట్టారని ప్రశ్నిస్తే తాను ఎప్పుడు అనని మాటలను,రాముని అక్షింతల గురించి మాట్లాడుతున్నారన్నారు. బండి సంజయ్‌కి చేతనైతే నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్లమెంట్ అభివృద్ధికి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారో చెప్పి ఓట్లు అడగాలే కానీ శ్రీరాముడి పేరుతో.. రామాలయం పేరుతో మత విధ్వంసాన్ని సృష్టించి శాంతి భద్రతలకు బంగం కలిగించాలని చూస్తున్నారన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లి గురించి వారు మాట్లా డడం ఎంతవరకు సమంజసమో ప్రజలు గమనిం చాలన్నారు. ఈ రాజకీయ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో భార్య పుస్తెలు అమ్మి ఎంపిగా గెలిసిన తనకు క్రరు కాల్చి వాతపెడతారన్నారు. ప్రజా స్వామ్యంలో అందరికి యాత్ర చేసుకునే హక్కు ఉందని కాని శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దన్నారు. నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని అడుగుతారనే భయంతోనే ఇలాంటి ప్రస్తావన తీసుకొస్తున్నారన్నారు. హిందుగాళ్లు బొందుగాళ్లు అన్న కేసిఆర్ అభ్యర్థి ఎలా ఓడారో నా తల్లి మాట నీకు సమాది కాబోతుందన్నారు. మాట్లాడే ముందు నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకోవాలన్నారు. ఇక పార్లమెంట్ సభ్యునిగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏం చేశావని ప్రశ్నించిన బండికి తాను చేసిన పనులు తెచ్చిన నిధుల గురించి వివరించారు. కరీంనగర్, సిరిసిల్ల నియోజక వర్గాలలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, కరీంనగర్ నుండి తిరుపతికి రైలుసర్వీస్, కరీంనగర్‌లో మాతా శిశు ఆసుపత్రి, ఎలగందుల ఖిల్లాలో లైటింగ్, సౌండ్స్‌తోపాటు పాస్‌పోర్టు సేవాకేంద్రం, ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా బాలికల విద్యాలయాలు, నవోదయ విద్యా లయాలు, మైనార్టీ సంక్షేమం కోసం వసతి, విద్యా గృహాలు, హుజురాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల, మానకొండూర్, హుస్నాబాద్, వేములవాడలో షాదీ ఖానాలు, ఖాజీపేట దర్గాలో లైబ్రరీ, వేములవాడ, సిరిసిల్ల, ఇల్లంతకుంటలలో జూనియర్ కళాశాలలు, కరీంనగర్‌లో శాతవాహన విశ్వ విద్యాలమం, ప్రాంతీయ క్రీడాశిక్షణ భవనం పూర్తికి నిధులు మంజూరు చేయించడంతోపాటు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రైల్‌రోకోలో పాల్గొని రెండురోజులు జైలుకు వెళ్లి ఉద్యమం ఉధృతం చేసేందుకు సహచర ఎంపిలతో పార్లమెంట్ ఆవరణలో 48 గంటల దీక్షచేసి తెలంగాణ అనే గౌరవం తీసుకొచ్చామని గుర్తు చేశారు.

# బాసర ట్రిపుల్ఐటిలో గంజాయి కలకలం

## గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఇద్దరు విద్యార్థులు

## మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు గుర్తింపు

## ఈ వ్యవహారంపై ఐదుగురితో కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా కొనసాగుతున్న బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. ఆదివారం సాయంత్రం బాయ్స్ హాస్టల్ బిల్డింగ్‌పైన ఇద్దరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ ఉండగా పక్కా సమాచారం అందుకున్న రిటైర్డ్ ఆర్మీ సిబ్బందిని వీరిని పట్టుకుని అధికారులకు సమాచారం ఇచ్చారు. క్యాంపస్ అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేయడంతో విద్యార్థులను అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీలో గత సంవత్సరం కూడా ముగ్గురు విద్యార్థులు గంజాయి సేవిస్తూ దొరికిపోయారు. అప్పటినుంచి గట్టి బందో బస్తును ఏర్పాటుచేసి బయటనుంచి గంజాయి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ గంజాయి క్యాంపస్‌లోకి ప్రవేశించడం సంచలనంగా మారింది. గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ విద్యార్థులు రీ అడ్మిషన్ పొందిన వారిగా గుర్తించారు. ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకుని ఈ 3, ఈ 4లలో పరీక్షలు తప్పడంతో సప్లిమెంటరీ రాసేందుకు తిరిగి కళాశాలకు వచ్చిన విద్యార్థులుగా గుర్తించారు. క్యాంపస్‌లో ప్రస్తుతం ఒక డిఎస్పీ, సిఐతో పాటు ఎస్ఐలు కలిపి సుమారు 25 మంది వరకు సిబ్బంది భద్రతా చర్యల్లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలతో శాంతిభద్రతల సమస్యలు ఎదురుకావడంతో మరో 20 మంది రిటైర్డ్ ఆర్మీ సిబ్బందిని కూడా భద్రతకోసం వినియోగిస్తున్నారు. వీరు నిరంతరం గస్తీ తిరుగుతూ విద్యార్థుల కదలికలను పరిశీలిస్తుంటారు. బాయ్స్ హాస్టల్ వద్ద గంజాయి ఉందన్న పక్కా సమాచారం అందడంతో నిఘా వేసి ఉంచారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం బిల్డింగ్‌పైకి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు గంజాయితో పట్టుపడ్డారు. అనంతరం బిల్డింగ్‌పైన సోదాలు చేయగా మరికొన్ని గంజాయి ప్యాకెట్లు లభించినట్లు సమాచారం. గంజాయిని ఎంతమంది విద్యార్థులు సేవిస్తున్నారు, గంజాయి ఎక్కడి నుంచి వస్తుందన్న అంశాలపై లోతుగా దర్యాప్తును ప్రారంభించారు. గతయేడాది పట్టుపడిన ముగ్గురు విద్యార్థులను విసి సస్పెండ్ చేశారు. అప్పట్లో వీరిపై నార్కొటిక్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారి నుంచి వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని విద్యార్థుల వద్దకు ఎవరు చేరుస్తున్నారన్న విషయంపై పోలీసులు దృష్టి సారించారు. సెక్యూరిటీని దాటుకుని బయటి వ్యక్తులు లోపలికొచ్చే అవకాశం ఉండదు. సిబ్బంది లోనే కొందరు డబ్బు కోసం గంజాయి సరఫరా చేస్తున్నారా అన్న విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. తాజా ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసేందుకు కమిటీని నియమిస్తూ విసి వెంకట రమణ ఉత్తర్వులు జారీచేశారు. ఈ కమిటీలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, చీఫ్ వార్డెన్, ఎడిఎస్‌డబ్ల్యు, ఫ్యాకల్టీ హెడ్‌లు ఉన్నారు. నిజనిర్ధారణచేసి నాలుగు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని విసి ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మరింత పటిష్టచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా విద్యార్థులు తాము గంజాయి సేవించినట్లు అంగీకరించారని ముథోల్ సిఐ వినోద్ తెలిపారు. తమ స్నేహితుడు నాందేడ్‌కు చెందిన విద్యార్థి ద్వారా తమకు గంజాయి అందినట్లు విచారణలో తెలిపారని సమాచారం. ఇద్దరు విద్యార్థులపై కేసులు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# ప్రధానిగా మూడోసారి మోడీయే

## విజయసంకల్పయాత్ర సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా

**హైదరాబాద్ (గోషామహల్), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి అధికారం చేపట్టబోతున్నట్లు కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి జాతీయ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సంకల్పయాత్రను చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం బిజెపి విజయసంకల్ప యాత్ర గోషా మహల్ నియోజకవర్గానికి చేరుకుంది. నియోజకవర్గంలోని జుమ్మెరాత్‌బజార్‌లో విజయసంకల్ప యాత్ర సభను నిర్వహించారు.



మంగళవారం గోషామహల్‌లో నిర్వహించిన విజయసంకల్ప యాత్ర సభలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి 375 సీట్ల లక్ష్యంతో ప్రజల వద్దకు వెళ్తున్నట్లు చెప్పారు. దేశ ప్రజలందరి మనస్సులో మూడోసారి కూడా నరేంద్ర మోడీ రావాలని ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో 12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. సోనియా రిమోట్ కంట్రోల్‌లో ప్రధానమంత్రిగా మనోహ్మాన్ సింగ్ కొనసాగినట్లు చెప్పారు. ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాయంలో కొనసాగుతుందన్నారు. ఈసారి 17 పార్లమెంట్ స్థానాలను బిజెపి గెల్చుకుంటుం దన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జి.శంకర్‌యాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు వి.పాండుయాదవ్, కార్పొరేటర్లు డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా, రాకేష్ జైస్వాల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నేపథ్యంలో బస్సులను అన్ని స్టాప్‌ల్లోనూ ఆపాలి

## ప్రభుత్వానికి ఏఐఎస్‌ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టీసీ బస్సులను అన్ని ప్రాంతాల బస్‌స్టాఫ్‌లో ఆపేలా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అన్ని బస్టాఫ్‌లో బస్సులను ఆపేలా ఆర్‌టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గత రెండునెలల నుంచి తెలంగాణలో ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వలన ప్రయాణిలకు సంఖ్య గణనీయంగా పెరిగిన సందర్భంగా గ్రామీణ, పట్టణ ఇతర బస్ స్టాఫ్‌ల్లో బస్సుల్లో కూర్చునే సామర్థ్యం లేకపోవడంతో బస్‌లను ఆపకపోవడం మూలంగా విద్యార్థులు కొంతమేర ఆలస్యమై కళాశాలలకు చేరుకున్న పరిస్థితి ఉన్నదని వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలకు అనుమతించమని అధికారులు స్పష్టం చేశారని.. ఈ నేపథ్యంలో బస్సులన్నీ బస్టాఫ్‌ల్లో ఆపేలాగా.. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎక్కడ బస్ ఆపినా ఎక్కించుకునేలా ఆర్‌టీసి అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పాత జిఒ ప్రకారం ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్ అమలుచేయాలి

## కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్


మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎంపి వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఎల్ఆర్ఎస్ పాత రెగ్యులరైజ్‌ను పాత జివో ప్రకారం అమలు చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఇంకొకటని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గత ప్రభుత్వ ఎల్ఆర్ఎస్ జివో తీసుకొస్తే రాద్ధాంతం చేశారని ప్రస్తుతం అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ అంశం తెరపైకి తెచ్చారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ 31 ఆగస్టు 2020న ఎల్ఆర్ఎస్ జివో తేవడం జరిగిందని ఆ జివోను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమవుతుందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ద్వారా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామాల్లో లే అవుట్ లేని భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25.44 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడంతో 25 శాతం మంది దరఖాస్తుదారులు హైకోర్టు సూచనలకు అనుగుణంగా రిస్క్ తీసుకుని రెగ్యులరైజ్ చేసుకున్నారని తెలిపారు. ఆ సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర పదజాలంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని మాట్లాడినారని వివరించారు. ఇప్పుడు 8 వేల కోట్ల ఆదాయం వస్తుండడంతో ఆ జివోనే కొనసాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడడం లేదని ఆరోపించారు. ఆనాడు సిఎంగా పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి సిఎం కెసిఆర్ తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ జివోను వచ్చే నెల చివరి వరకు పొడగిస్తున్నారని రెగ్యులరైజ్ పేరుతో పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయవద్దని ఇచ్చిన హామీని అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అప్పుడు మాట్లాడింది తప్పు అని ఒప్పుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్ రాజిరెడ్డి, నాయకులు మ్యాన రవి, జక్కుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి తాఖీదులు

### మార్చి 4న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. మార్చి నాలుగవ తేదీన విచారణకు రావాలని ఈడీ అధికారులు మంగళవారం జారీ చేసిన సమన్లలో కోరారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేయడం ఇది ఎనిమిదవసారి. ఇంతకు ముందు ఏడుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆ యన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవ రి 13వ తేదీన నాలుగవసారి, జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఆరవసారి, ఫిబ్రవరి 22వ తేదీన ఏడవసారి వరుసగా ఈడీ సమన్లు జారీ చేయ డం తెలిసిందే. చివరగా 22వ తేదీన జారీ అయిన సమన్లకుగానూ 26వ తేదీన ఆయన విచారణకు హాజరు కావాల్సి వుండగా గైర్హాజర్ అయ్యారు. తమ పిటిషన్‌పై సు ప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో ఈడీ అధికారులు పదేపదే సమన్లు జారీచేసి సమయాన్ని వృథా చేసుకోరాదని ఆప్ నేతలు కోరడం కొసమెరుపు. ఇప్పటివరకు ఏడుసార్లు విచారణకు రాకపోవడంతో ఎనిమిదోసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఈడీ అధికారులు తాజాగా జారీచేసిన సమన్లలో కోరారు. ఐదోసారి తాఖీదులు జారీచేసి విచా రణకు రావాలని కోరినపుడు ఫిబ్రవరి2న హాజరు కావాలని కోరగా అందుకు ఆయన స్పం దించ లేదు. దీంతో ఇడి అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కేజ్రీవాల్‌పై చర్యలు తీసు కోవాల న్నారు. ఇడి పిటిషన్‌పై స్పందించిన కోర్టు దీని పై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌ను కోరింది. దీని పైనా మార్చి16న సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న తరుణంలో ఇడి మళ్లీ తాఖీదులిచ్చింది.

### మార్చి 1 నుంచి రెవెన్యూ సమస్యల

## పరిష్కారానికి సదస్సులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలోని సమస్యల పరిష్కారానికి త్వరలోనే సదస్సులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇరిగేషన్, ఆర్థిక, విద్యుత్ శాఖలపై విడుదల చేసినట్లుగానే త్వరలో ధరణిపై కూడా శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ పునర్నిర్మాణంపై నిర్వహించిన సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. వీటి పరిష్కారానికి మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు ఎమ్మార్వో స్థాయిలో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతున్న ధరణి పోర్టల్‌లో రైతులు కూలీలకు ఉన్న ఐదు గుంటలు, పది గుంటల భూమి కూడా సమస్యలోకి నెట్టబడిందన్నారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికి కుట్ర పూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని ఆరోపించారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబాజ్జ చేశారో ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలోనే ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. భూరికార్డులకు శరాఘాతంగా పరిణమించిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నట్లు ఈ సందర్భంగా పొంగులేటి వెల్లడించారు.

## ధూపదీప నైవేద్యాలకు నిధులు మంజూరు హర్షణీయం

### మంత్రి కొండా సురేఖకు అర్చకుల కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాన్నింటికీ ధూపదీప పథకం నిధులు చెల్లించడం హర్షణీయమని అర్చక సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో సాంకేతిక కారణాల వల్ల వేతనాలు చెల్లింపులో కొంత ఆలస్యమైనప్పటికీ కొత్త ప్రభుత్వం పెంగింగ్ వేతనాలతో సహా మొత్తం చెల్లించిందని సంతోషం వ్యక్తం చేస్తూ యావత్ తెలంగాణ అర్చకుల తరఫున ధూప దీప నైవేద్య అర్చక సంఘం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మంత్రిని శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. మంత్రి గారిని కలిసిన వారిలో ధూపదీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రిస్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ అన్నంభొట్ల ఫణికుమార్ శర్మ ఉన్నారు.

## నేడు లాసెట్ నోటిఫికేషన్ జారీ

### మార్చి 1 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### జూన్ 3న లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాల, 5 సంవత్సరాల లాకోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్‌ను నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీలా సెట్-2024 నోటిఫికేషన్‌ను కూడా ఈ రోజు జారీ చేయనున్నారు. లాసెట్‌తోపాటు.. పీజీ లాసెట్ పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. లాసెట్, పిజి లాసెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. లాసెట్, పీజీ లా సెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి విజయలక్ష్మి వ్యవహరించనున్నారు. లాసెట్, పీజీలాసెట్ దరఖాస్తులను మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు స్వీకరిస్తారు. అపరాధ రుసుంతో మే 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పీజీలాసెట్, 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 03న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి రిటైర్డ్ ఉద్యోగుల వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. ఈ మేరకు మంగళవారం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ


సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

విశ్రాంత ఉద్యోగులకు వారి మూలపెన్షన్ నుంచి 1శాతం సొమ్మును మినహాయించి పూర్తి స్థాయిలో వైద్యసదుపాయం కల్పిం చేందుకు పిఆర్‌సి కమిటి సూచించిన విధంగా గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న 3డిఆర్‌లను వెంటనే డిడుదల చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రతినెలా ఒకటోతారీఖున పెన్షన్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలోని 85శాతం పెన్షనర్లు సభ్యులుగా ఉన్న తమ సంఘ భవన నిర్మాణానికి జిహెచ్‌ఎంసి పరిధిలో వెయ్యి గజాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

# టిజి రిజిస్ట్రేషన్లకు మరింత సమయం

### కేంద్రానికి రవాణా శాఖ ఫైల్

### అనుమతి కోసం ఎదురుచూస్తున్న అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణలో వెహికిల్ నంబర్లపై ప్రస్తుతం ఉన్న టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈమేరకు ఈనెల మొదటి వారంలో రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అమలులోకి రావాలంటే కేంద్రం ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. వాహనాల రిజిస్ట్రేషన్లపై టీఎస్‌కు బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర రవాణా శాఖ అధికారులు కేంద్ర రవాణా శాఖకు ఫైల్ పంపారు. ఈ ఫైల్‌కు ఇంకా అక్కడి నుంచి అనుమతి రాకపోవడంతో అధికారులు ఏం చేయాలా అనే అలోచనలో ఉన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం నుంచి గెజిట్ వచ్చాక రెండు రోజుల తరువాత నోటిఫికేషన్ వెలువడుతుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి 15 రోజులు పట్టే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అప్పుడు ఆర్టీఏ కార్యాలయాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుంది. అప్పటి నుంచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై టీజీ అనేది అమలులోకి వస్తుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాలకు టీఎస్‌గా ఎలా చేశారో ప్రస్తుతం కేంద్ర రవాణా శాఖ గెజిట్ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుంది. ఆ తరువాత కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వెహికిల్స్‌కు మాత్రమే టీజీ పేరుతో నంబర్లను కేటాయించనున్నారు. మరోవైపు, ప్రస్తుతం టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ జరిగిన వాహనాల మార్పు సంగతి ఏంటని వాహనదారులు ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం ఉన్న వాహనాలను ఎలాంటి మార్పులు చేర్పులు అవసరం లేదనీ, ప్రభుత్వం జీవో ఇచ్చిన తరువాత అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతానికి టీఎస్ నంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనీ, మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంటే అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారనీ, అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# అర్ధరాత్రి టీ తాగేందుకు వెళ్లి అనంతలోకాలకు..

## మాసాన్‌పల్లి వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

### అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం..మరొకరికి తీవ్రగాయాలు


మహ్మద్ వాజిద్ (ఫైల్)


ముకర్రం (ఫైల్)


హాజీ(ఫైల్)

**జోగిపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం జరి గింది. సోమవారం అర్ధరాత్రి దాటాక 161 జాతీయ రహదారిపై మాసానిపల్లిబ్రిడ్జి సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అర్ధరాత్రి దాటాక ఆరుగురు స్నేహి తులు కలిసి టీ తాగడానికని వెళ్లగా ఈ ప్రమాదం జరిగింది. మాసాన్‌పల్లి బ్రిడ్జివద్ద తాము వెళ్తున్న కారును ఆపి మూత్రవిసర్జన చేస్తుండగా వెనుకనుంచి వచ్చిన టాంకర్ అతివేగంగా ఢీకొట్టడంతో వారిలో ముగ్గురు స్నేహితులు వాజిద్(29), ముకర్రం(27), హాజీ(29) అక్కడికక్కడే మృతి చెందగా రిజ్వాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. జోగిపేటకు చెందిన అర్షద్ తన స్నేహితులైన వాజిద్, ముకర్రం, హాజీ, రిజ్వాన్, షంషులతో కలిసి అర్ధరాత్రి టీ తాగేందుకు కారులో బయలుదేరారు.

మార్గమధ్యంలో మాసానిపల్లి వద్ద కారును నిలిపి మూత్రవిసర్జనకు దిగారు. ఈ క్రమంలో సంగారెడ్డి నుండి అతివేగంగా వస్తున్న జిజె12బి29649 నెంబరుగల టాంకర్.. కారు ఢీకొట్టడంతోపాటు కారువద్దే నిలబడి ఉన్న వాజిద్, ముకర్రం, హాజీ, రిజ్వాన్‌లను గుద్దేసింది. దీంతో రిజ్వాన్ కాలువిరిగి తీవ్రంగా గాయపడగా.. మిగతా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ముగ్గురి మృతదేహాలను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. తీవ్రగాయాలైన రిజ్వాన్‌ను హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ సత్తయ్య**


రోడ్డుప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సమాచారం తెలుసుకున్న డిఎస్పీ సత్తయ్య ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును ఆయన తెలుసుకున్నారు. కాగా ఈ జాతీయ రహదారిపైన ఇటీవల తరచుగా రోడ్డుప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతున్న సందర్భంగా ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జోగిపేట పోలీసులకు సూచించారు.

# బండి సంజయ్‌వి రాజకీయ డ్రామాలు

### మాట్లాడే ముందు ఒళ్లు, నాలుక దగ్గర పెట్టుకోవాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు స్పందన

**హుస్నాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ ప్రజాహిత యాత్రలో మంత్రిపై బండి చేసిన ఆరోపనలపై స్పందించిన ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో ఏం ఒరగబెట్టారని ప్రశ్నిస్తే తాను ఎప్పుడు అనని మాటలను, రాముని అక్షింతల గురించి మాట్లాడుతున్నారన్నారు. బండి సంజయ్‌కి చేతనైతే నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్లమెంట్ అభివృద్ధికి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారో చెప్పి ఓట్లు అడగాలే కానీ శ్రీరాముడి పేరుతో.. రామాలయం పేరుతో మత విధ్వంసాన్ని సృష్టించి శాంతి భద్రతలకు బంగం కలిగించాలని చూస్తున్నారన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లి గురించి వారు మాట్లా డడం ఎంతవరకు సమంజసమో ప్రజలు గమనిం చాలన్నారు. ఈ రాజకీయ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో భార్య పుస్తేలు అమ్మి ఎంపిగా గెలిసిన తనకు కర్రు కాల్చి వాతపెడతారన్నారు. ప్రజా స్వామ్యంలో అందరికి యాత్ర చేసుకునే హక్కు ఉందని కాని శాంతిభద్రలకు భంగం కలిగించవద్దన్నారు. నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని అడుగుతారనే భయంతోనే ఇలాంటి ప్రస్తావన తీసుకొస్తున్నారన్నారు. హిందుగాళ్లు బొందుగాళ్లు అన్న కేసిఆర్ అభ్యర్థి ఎలా ఓడారో నా తల్లి మాట నీకు సమాది కాబోతుందన్నారు. మాట్లాడే ముందు నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకోవాలన్నారు. ఇక పార్లమెంట్ సభ్యునిగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏం చేశావని ప్రశ్నించిన బండికి తాను చేసిన పనులు తెచ్చిన నిధుల గురించి వివరించారు. కరీంనగర్, సిరిసిల్ల నియోజక వర్గాలలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, కరీంనగర్ నుండి తిరుపతికి రైలుసర్వీస్, కరీంనగర్‌లో మాతా శిశు ఆసుపత్రి, ఎలగందుల ఖిల్లాలో లైటింగ్, సౌండ్స్‌తోపాటు పాస్‌పోర్టు సేవాకేంద్రం, ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా బాలికల విద్యాలయాలు, నవోదయ విద్యా లయాలు, మైనార్టీ సంక్షేమం కోసం వసతి, విద్యా గృహాలు, హుజురాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల, మానకొండూర్, హుస్నాబాద్, వేములవాడలో షాదీ ఖానాలు, ఖాజీపేట దర్గాలో లైబ్రరీ, వేములవాడ, సిరిసిల్ల, ఇల్లంతకుంటలలో జూనియర్ కళాశాలలు, కరీంనగర్‌లో శాతవాహన విశ్వ విద్యాలమం, ప్రాంతీయ క్రీడాశిక్షణ భవనం పూర్తికి నిధులు మంజూరు చేయించడంతోపాటు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రైల్‌రోకోలో పాల్గొని రెండురోజులు జైలుకు వెళ్లి ఉద్యమం ఉధృతం చేసేందుకు సహచర ఎంపిలతో పార్లమెంట్ ఆవరణలో 48 గంటల దీక్షచేసి తెలంగాణ అనే గౌరవం తీసుకొచ్చామని గుర్తు చేశారు.



## మేకప్ లేకుండా నాచురల్ ఫేస్‌తో..

హీరోయిన్లు నాచురల్ బ్యూటీతో కన్పించటం చాలా అరుదు.. మేకప్‌లో ఎంత అందంగా కన్పిస్తారో? మేకప్ లేకుండా అంతకు మంచి ఆశ్చర్యానికి గురిచేసేలా భామలు చాలా మంది ఉన్నారు.. సహజ అందంతో అలరించిన భామల్లో బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆలియాభట్ కూడ ఉంది. తాజాగా విడుదలైన ఆమె ఫొటోలో ఆలియాభట్ ఎలాంటి మేకప్ లేకుండా కన్పించింది.. నాచురల అందంతో ఆ ఫొటోని లీక్ చేసింది.. అందులో ఆలియా ఫేస్ అంతా రెడీష్‌గా కన్పించింది.. ముఖమంతా కందిపోయినట్టు ఫోకస్ అవుతోంది.. ఇది పూర్తిగా మేకప్‌లెస్ స్టిల్ కావటం విశేషం. విషయం ఏంటంలో ఆ పక్కనే మేకప్‌తో ఉన్న ఆమె పొటో ఉంది.. అందులో అలియా ఎంత అందంగా ఉందో కన్పిస్తోంది.. కాగా గతంలో ఆమె గర్భవతిగా ఉన్నపుడు ఆమె పొటోలు కొన్ని వైరల్ అయ్యాయి.. ఆమె ప్రసవం తర్వాత శరీరంలో , ముఖంలో ఒకింత మార్పులు వచ్చినట్టు తెలుస్తోంది.. తాజాగా ఈ ఫొటోలు వైరల్ అవ్వటంతో నెటిజన్లు రకరకాల ఆసక్తికరమైన కామెంట్లు చేస్తూ ఉన్నారు.



## కాబోయే భర్త ఎలా ఉండాలంటే..

స్టార్‌భామ రష్మిక మందన్న తాజాగా 'యానిమల్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మరిన్నిచిత్రాలు చేస్తూ బిజీగా ఉంది.. పుష్ప2 ది రూల్‌లో కూడ కన్పించనుంది.. సోషల్‌మీడియాలో ఒక అభిమాని చేసిన పోస్ట్‌కు ఈ భామ స్పందించింది.. రష్మిక మందన్నకు కాబోయే భర్త ఎలా ఉండాలి.. అంటూ అభిమానికి చెప్పింది.. తను నేషనల్ క్రష్ ఆఫ్ ఇండియా.. తనకు రాబోయే భర్త మరింత స్పెషల్‌గా ఉండాలి.. కాబోయే భర్త విడిలా ఉండాలి, డేరింగ్‌గా, తనను ప్రొటెక్ట్ చేసేలా అంటూ.. చెప్పుకొచ్చింది.. మేం తనను క్వీన్ అని పిలుస్తాం.. అపుడు అతను కింగ్ లాగా ఉండాలి అని అన్నారు.. ఈ పోస్ట్‌కి స్పందిస్తూ, అది కచ్చితంగా నిజం అంటూ చెప్పుకొచ్చిది రష్మిక... ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది.

## 96వ 'ఆస్కార్' వేడుక స్ట్రీమింగ్ వివరాలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సినిమా అవార్డుల వేడుక 'ఆస్కార్'.. 96వ ఈవెంట్‌కు కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉంది.. భారత కాలమానం ప్రకారం మార్చి 11న ప్రారంభం కానుంది... జిమ్మీ కిమ్మెల్ మరోసారి ఈ అవార్డుల వేడుకలను నిర్వహిస్తున్నారు. హాలీవుడ్‌లోని



ఓవేషన్‌లోని డాల్బీ థియేటర్‌లో అకాడమీ అవార్డుల ప్రదానం జరగనుంది.. ఎబిసి, యుఎస్‌ఏ లోని వినియోగదారుల కోసం ప్రత్యేక్ష ప్రసార ఈవెంట్‌ను ప్రసారం చేస్తుంది... భారతీయ ప్రేక్షకులు ప్రముఖ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ఈ ఈవెంట్‌ను వీక్షించవచ్చు..భారతకాల మానం ప్రకారం మార్చి 11 ఉదయం 4.30 గంటలనుంచి లైవ్ స్ట్రీమింగ్ కోసం అందుబాటులో ఉంటుంది. 96వ ఆస్కార్‌కు సంబంధించిన తొలి సమర్పకుల జాబితాను అకాడమీ మంగళవారం ప్రకటించింది.. మహర్షలా అలీ, నికోలస్ కేజ్, జామీ లీ కర్టిస్, బ్రెండర్ ఫ్రేజర్, జెస్సీకా లాంగే, మాథ్యూ మెక్‌కోనామే, లుపిటా న్యోంగో, అల్ పాసినో, మిచెల్ ఫైఫర్, కె.హుయ్ క్వాన్, సామ్ రాక్‌వెల్, మిచెల్ యెహ్, జెండయా అదనపు సమర్పకుల జాబితాలో ఉన్నారు.

## 43వసంతాల వైవాహిక జీవితం


సీనియర్ స్టార్ హీరో సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా ఇపుడు పలుచిత్రాల్లో నటిస్తున్న సంగతి విదితమే.. రీసెంట్‌గా ఆయన గెస్ట్‌రోల్‌లో కన్పించిన చిత్రం లాల్ సలామ్.. విడుదలైంది కూడా. ఈచిత్రం తర్వాత మళ్లీ ఆయన 'వెట్టాయన్'తో బిజీగా మారారు.. కాగా మంగళవారం



ఆయనకు ఓ స్పెషల్ డే.. రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్ తన తల్లిదండ్రుల పిక్‌ను షేర్చ్‌ఏసి తన ఆనందాన్ని పంచుకుంది.. ' ఈరోజుతో తన అమ్మ నాన్న 43 వసంతాలు భార్యాభర్తలుగా పూర్తిచేసుకున్నారని, అలాగే ఆ 43 ఏళ్ల క్రితం ఇద్దరు మార్చుకున్న ఉంగరాలు గొలుసు మా అమ్మ ఇప్పటికీ పదిలంగా దాచింది అని.. గొలుసు మెడలో వేసుకున్న రజనీ , అలాగే తన ఉంగరాన్ని చూపిస్తున్న లతా రజనీకాంత్‌లు ఫోజు ఇచ్చారు. దీంతో ఈ స్పెషల్ పిక్ అభిమానుల్లో బెస్ట్ మూమెంట్స్‌లో ఒకటిగా నిలిచింది.. ఐశ్వర్య పోస్టు, పిక్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## తండేల్ ...ఓవర్సీస్ రైట్స్

అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ మూవీ చేస్తున్నారు. ఈసినిమాపైనే ఆయన ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌లో బన్నీవాసు ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్లఓ తెరెకెక్కుతున్న ఈసినిమాలో నాగచైతన్య సరసన సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది.. తండేల్ సినిమా నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.. అందుకు తగ్గట్టుగానే బిజినెస్ కూడా చేస్తోంది.. తండేల్ సినిమా ఓవర్సీస్ రైట్స్ డీల్ క్లోజ్ అయి నట్టు తెలిసింది.. ఈచిత్రం తెలుగులోనే కాకుండా కన్నడ,



మలయాళ భాషలతోపాటు హిందీలో కూడా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో చేస్తున్న మొదటి పాన్‌ఇండియా సినిమాగా తండేల్ సూపర్ క్రేజ్ సొంతం చేసుకుంది... ఈసినిమా విషయంలో మేకర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారు. కథ డిమాండ మేరకు సినిమాలో కొన్ని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌కు విజువల్ ఫీస్ట్ అందిస్తాయని అంటున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత హయ్యస్ట్ బడ్జెట్‌తో వస్తున్న తండేల్ ప్రిరిలీజ్ బజ్‌తోనే సినిమాపై ఒక మంచి పాజిటివ్ వైబ్ ఏర్పడుతోంది.. ఈసినిమాలో నాగచైతన్య ఫిషర్‌మెన్‌గా కన్పిస్తారని తెలుస్తోంది.

## 'భవానీ వార్డు' అందరికీ నచ్చేలా ఉంటుంది:

గాయత్రీ గుప్తా, గణేష్‌రెడ్డి, పూజా కింద్రే, సాయిసతీష్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటించిన హారర్ , థ్రిల్లర్ మూవీ భవానీ వార్డు.. అవి క్రియేషన్స్, విభు ప్రొడక్షన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీని కల్యాణ్‌చక్రవర్తి , చంద్రకాంత్ సోలంకి నిర్మిస్తున్నారు.. ఈమూవీకి జీడీ నరసింహ దర్శకత్వం వహించారు.. ఈమూవీకి సంబందించిన ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ, కథను ఒప్పుకుని నటించిన



గాయత్రిగుప్తా గారికి థాంక్స్ అన్నారు. ఆమె ఎంతగానో సహకరించారని అన్నారు. హీరోగా అద్భుతంగా చేశా రన్నారు. అందరి సహకారంతో సినిమాను బాగా తీశామని తెలిపారు.. హారర్ సినిమాలను ఇష్ట పడేవారికి ఎక్కువగా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మాణ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, చిన్న చిత్రాలకు సపోర్ట్‌చేయాలనే ఉద్దేశ్యంతోనే నేను ఈచిత్రాన్ని నిర్మించటం జరిగిందని తెలిపారు.. మా సినిమాను ఆదిరించాలని కోరుకుంటున్నానని అన్నారు. గాయ త్రీ గుప్తా, హీరో గణేష్‌రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్ తదితరులు మాట్లాడారు.

**మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ ఆపరేషన్ వాలెంటైన్.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం మార్చి 1న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో వరుణ్‌తేజ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## బాబాయ్ మాటలకు ఆనందం కల్గింది

**ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ 2020లో ఈ కథతో సంప్రదించారు.. నాకు కథ చాలా నచ్చింది.. నేను సోనీ పిక్చర్స్‌లో అంతకు ముందు ఓ సినిమా చేయాలి, కానీ కుదర లేదు.. ఈ కథను వారికి పంపినపుడు వారికి నచ్చింది.. నేషనల్ అప్పీల్ ఉన్న కంటెంట్ ఇది.. గ్రాండ్ బడ్జెట్‌తో పక్కాగా ప్లాన్‌చేసిన సినిమా ఇది. ప్రతి సీన్ తెలుగు, హిందీ రెండుభాషల్లో చేశాం..

**కొత్త దర్శకులతో పనిచేయటం ఎలా అన్పించింది?**

దర్శకుడిలో చాలా పాషన్ ఉంది.. ఏదో ఒక సినిమా చేయాలనే ఆలోచన తనలో లేదు.. ప్రత్యేకంగా ఈ కథనే నా ద్వారా చెప్పాలని అనుకున్నారు.. ఈ పాషన్, నమ్మకం తనలో కన్పించాయి.. ఈ సినిమా కోసం చాలా రీసెర్చ్‌చేశారు. అంతకు ముందు తను చేసిన షార్ట్‌ఫిల్మ్ చాలా వైరల్ అయ్యింది. ఎయిర్‌ఫోర్స్ అధికారులు కూడా అది చూసి ఆశ్చర్యపోయారు. దీనిపై సినిమా చేయాలనుకున్నపుడు ఇంకా కావాల్సిన సమాచారం ఇస్తామని వారు చెప్పారు.. ఈ కథను చాలా పాషన్‌తో చేశారు. తనకి విఎఫ్‌ఎక్స్‌పై కూడా మంచి పట్టు ఉంది.

**'ఆపరేషన్ వాలెంటైన్' అనే పెట్టటానికి కారణం ఏంటి?**

2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు.. దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత వైమానిక దళం ఆపరేషన్ నిర్వహించింది.. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటుచేసుకుంది.. వాలెంటైన్ డే రోజున జరిగింది కాబట్టి, ఈసినిమాలో వాలెంటైన్ అంటే ప్రతి ఒక్కరికీ దేశం మీద ప్రేమ , ఎయిర్‌ఫోర్స్ అధికారులకు ఈసినిమా చూపించాం. ది బెస్ట్ అని వారు ప్రశంసించారు. ప్రతి భారతీయుడు ఎమోషనల్‌గా కనెక్ట అయ్యే సినిమా ఇది.

**ఒక నటుడిగా ఇది మీకు సవాల్ అన్పించలేదా?**

అంతరిక్షం సినిమా సమయంలో తొలిసారి విఎఫ్‌ఎక్స్ ఎక్స్‌పీరియన్స్ చేశా. ఈ సినిమా విషయానికొస్తే అసలు ఫైటర్ ఫ్లైట్ ఎలా పనిచేస్తుంది? ఎంత స్పీడ్‌లో వెళుతుంది.. ఎలా మలుపులు తిరుగుతుంది.ఇవన్నీ ముందే ఒక పైలెట్నుఉ అడిగి తెలుసుకున్నా., ఆయన చాలా ప్రోత్సహించారు.. ఫ్లైట్ సిమ్యులేటర్‌పై కూర్చోబెట్టి రియల్ లైఫ్ ప్రొజెక్షన్ అనుభూతిని ఇచ్చేలా చేశారు.. అందులో కూర్చుంటే రియల్‌గా ఫ్లైట్ నడిపినట్టుగా ఉంటుంది.. ఆ అనుభవం చాలా ఉపయోగపడింది.. ఇలాంటి పాత్రలు చేయటం ఒక ఛాలెంజ్. ముఖం మొత్తం ఆక్సిజన్ మాస్క్‌తో కప్పబడి ఉంటుంది.. ఎమోషన్‌ను కళ్లతోనే పలికించాలి.. ఇందులో రుద్ర పాత్రలో కన్పిస్తాను.. నా పాత్రను దర్శకుడు అద్భుతంగా డిజైన్ చేశారు.

**హీరోయిన్ మానుషి చిల్లర్ గురించి చెప్పండి?**

మానుషి చిల్లర్ మిస్‌వరల్డ్ విన్నర్‌గా దేశానికి మంచి పేరు తీసుకొచ్చారు.. ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశారామె. తన పాత్రపై చాలా ఫోకస్‌గా ఉంటుంది.. రాడర్ ఆఫీసర్గఆ కన్పించటానికి చాలా హోంవర్క్‌చేశారు.

**ఈచిత్రం మీరు చేయటంపై పవన్‌కల్యాణ్ ఎలా స్పందించారు?**

టీజర్ రిలీజ్ అయిన తర్వాత బాబాయ్‌ను కలవటం జరిగింది. ఆయన సినిమా గురించి పెద్దగా మాట్లాడరు.. బావుంది, గుడ్, అంతవరకే ఉంటుంది... ఆయన రియాక్షన్. అలాంటి ఆయన ఆపరేషన్ వాలెంటైన్ టీజర్‌ను ఐదారుసార్లు చూశారు. చాలా బాగుంది.. ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా చాలా బాగా కన్పిస్తున్నావ్.. సినిమా చూడాలని ఎదురుచూస్తున్నాను అని అన్నారు. ఆయన అలా చెప్పటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. ఆయన అలా చెప్పటం చాలా అరుదు.. ఇలాంటి సినిమాలు బాబాయ్‌కి చాలా ఇష్టం.

**'మట్కా' మూవీ ఎలా ఉండబోతోంది?**

మట్కాలో ఎక్కువ పెర్ఫామెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్ చేస్తున్నాను. ఇది మంచి కమర్షియల్ రివెంజ్ డ్రామా.



లేటెస్ట్ ఫొటో షూట్ రాయ్ లక్ష్మి


## 'చారి 111' మంచి ఫన్ ఫిల్మ్

వెన్నెల కిశోర్ హీరోగా నటించిన సినిమా చారి 111. టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహించారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించారు.. సంయుక్తా విశ్వనాధన్ హీరోయిన్. మురళీశర్మ ప్రధాన పాత్రలో నటించారు. మార్చి1న థియేటర్లలో ఈసినిమా రిలీజ్ కానుంది.. ఈసం దర్భంగా మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది. రామజోగయ్యశాస్త్రి,



దర్శకుడు టీజీ కీర్తికుమార్ ప్రసంగించార. నిర్మాత ఆదితిసోనీ మాట్లాడుతూ, నిర్మాతగా నాకు తొలి చిత్రమన్నారు. కొత్తగా ట్రై చేశామన్నారు. మంచి టీం కుదిరింది అని అన్నారు. వెన్నెల కిశోర్‌తో సినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మార్చి 1న విడుదల కానుందని అన్నారు. సంయుక్తా విశ్వనాధన్, సంగీత దర్శకుడు సైమన్ కొకింగ్ మాట్లాడారు.


## ఆఫర్ల జోరు!



తెలుగు సినిమా విశ్వవ్యాప్త స్థాయికి చేరుకోవటంతో ఇతర భాషల నటీనటులు తెలుగు సినిమాల్లో నటించేందుకు ఆసక్తిచూపుతున్న సంగతి విదితమే.. ఇప్పటికే పలువురు బాలీవుడ్ స్టార్‌భామలు తెలుగులో ఎంట్రీ ఇచ్చారు.. ఇపుడు మరికొందరు తెలుగు సినిమాల్లో స్పెషల్‌సాంగ్స్‌లో మెరుస్తున్నారు.. ఈ జాబితాలో మరో బాలీవుడ్ భామ చేరింది.. ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మ అయేషా కాన్ తెలుగులో వరుస ఆఫర్స్‌ను అందిపుచ్చుకుంటోంది.. హిందీ బిగ్‌బాస్ సీజన్ 17 ద్వారా బాగా పాపులర్ అయ్యింది. అంతకు ముందు పలు హిందీ సీరియల్స్‌లో నటించింది కూడా.. ఇపుడు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ అందుకునే దిశగా అడుగులు వేస్తోంది.. అమ్ముడు ముఖచిత్రం అనే సినిమా ద్వారా తెలుగువారికి పరిచయం అయ్యింది విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో స్పెషల్ సాంగ్‌లో నటించింది.. తాజాగా యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న ఓం భీమ్ బుష్ లో హీరోయిన్‌గా నటిస్తోంది.. తాజాగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మార్ నటిస్తున్న లక్కీ భాస్కర్ మూవీలో సెకండ్ హీరోయిన్ ఆఫర్ దక్కించు కుంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మరో సినిమా ఆఫర్ అందుకున్నట్టు తెలిసింది.. అన్నట్టు ఆమె చేస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ ఈ ఏడాదిలో విడుదల కానుండటం విశేషం.

## 'లవ్ మీ' టైటిల్ లాంచ్ ఈవెంట్

యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతనయ నటించిన చిత్రాన్ని శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించారు.. ఈచిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి లవ్‌మీ అనే టైటిల్ పెట్టారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఆశిష్ ప్రస్తుతం



తిరుమలలో ఉన్నారన్నారు..ఈ సినిమా స్క్రిప్టు బాగా నచ్చిందని తెలిపారు.. ఇదొక న్యూఏజ్ ఫిల్మ్ అని అన్నారు. కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయాలనే ఈ బ్యానర్‌ను స్థాపించినట్టు తెలిపారు. ఈసినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందనే నమ్మకంతోఉన్నామన్నారు.. ఏప్రిల్ 27న సినిమాను రిలీజ్ చేయబోతున్నామని తెలిపారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య తదితరులు మాట్లాడారు.

## ఇంతవరకూ ఎక్కడాచూడని సినిమా

'ఓం భీమ్ బుష్' లాంటి సినిమాను ఇంతవరకు ఎవ్వరూ తీయలేదని రెండు గంటలపాటు పొట్టచెక్కలయ్యేలా నవ్వుపుట్టిస్తుందని టీజర్ లాంచ్‌లో హీరో శ్రీవిష్ణు అన్నారు. శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీ హర్ష కొనగంటి, యువి క్రియేషన్స్, విసెల్యూలాయిడ్ ఓంభీమ్ బుష్ టీజర్ లాంచ్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఈసినిమాను పూర్తిగా



ఇంగ్లీషు తీసి హాలీవుడ్‌లో విడుదల చేయాలని అనుకున్నామని, ఇలాంటి పాయింట్ ఇప్పటివరకు ఎక్కడా రాలేదన్నారు.. మా ముగ్గురు పాత్రలకు ప్రేక్షకులు విపరీతంగా కనెక్ట్ అవుతారని అన్నారు. గుప్త నిధుల కోసం దాని కోసం ముగ్గురు శాస్త్రవేత్తలు ఏం చేశారనేది చాలా ఆసక్తిగా ఉంటుందన్నారు. ఈసినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి మాట్లాడుతూ, ట్రైలర్, సినిమా ఇంకా బాగుంటాయన్నారు. మార్చి 22న సినిమా వస్తుందని తెలిపారు.. కార్యక్రమంలో రాహుల్ రామకృష్ణ, దర్శకుడు శ్రీహర్ష కొనగంటి మాట్లాడారు.

## ముంబై బ్యూటీ పెళ్లి ఫొటోలు వైరల్



క్యూట్‌లుక్స్ భామ, ముంబై బ్యూటీ అక్ష పార్థసాని.. రామ్ సరసన కందిరీగ బ్లాక్‌బస్టర్‌లో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే.. అంతేకాదు రైడ్, బెంగాల్‌టైగర్ , డిక్టేటర్ వంటి చిత్రాల్లో నటించింది.. 2008లోనే 'యువత' అనే మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. అంతేకాదు కొన్ని వెబ్‌సిరీస్‌ల్లో నటించింది.. అయితే ఖాట్మండూ కనెక్షన్ వెబ్‌సిరీస్‌తో మంచి పాపులర్ అయ్యింది.. తన అభిమానులకు ఈ భామ శుభవార్త చెప్పింది... ప్రముఖ సినిమాటో గ్రాఫర్ కౌశల్‌ను ప్రేమించి పెళ్లిచేసుకున్నారు.. అందుకు సంబంధించిన పొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.. ఇటీవల నిశ్చితార్థం జరిగినప్పటి ఫొటోలు కూడ ఇంటర్నెట్‌లో కన్పించాయి.. అయితే పెళ్లి తర్వాత వెబ్‌సిరీస్‌లు, సినిమాల్లో నటించే ఆలోచన ఉన్నట్టు ఈముద్దుగుమ్మ చెప్పుకొచ్చింది.. కాగా కౌశల్‌షా సినిమాటో గ్రాఫర్‌గా ముండై డైరీస్, బాడీస్ ఆఫ్ డిజైర్ , బటర్ ఫ్లైస్‌తోపాటు పలు చిత్రాలకు సినిమాటో గ్రాఫర్‌గా పనిచేశారు..

## రాడిసన్ డ్రగ్స్ కేసులో

# పలువురు సినీప్రముఖులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** గచ్చిబౌలి రాడిసన్ డ్రగ్ పైల్స్ తీగ లాగితే డొంక కదులుతుంది. రాడిసన్ హోటల్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న పలువురు టాలివుడ్ సినీ ప్రముఖుల పేర్లు బయటకు రావడం సంచలనంగా మారుతుంది. వ్యాపారవేత్తలతో పాటు టాలివుడ్‌కు చెందిన ప్రముఖ దర్శకుడు క్రిష్, నిర్మాత కేధారినాథ్, నటి లిషి గణేష్‌లు సైతం ఈ డ్రగ్స్ పార్టీలో పాలుపంచుకున్నారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తీవ్ర కలకలం సృష్టిస్తుంది. డ్రగ్స్ పార్టీ కోసం కొకైన్‌ను సరఫరా చేసిన సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఫిబ్రవరి 25వ తేదీ శుక్రవారం మద్యాహ్నం 1గంట ప్రాంతంలో గచ్చిబౌలిలోని రాడిసన్ బ్లూ హోటల్ రూమ్ నెంబరు 1200,1204లో డ్రగ్స్ పార్టీ ప్రారంభం కాగా, రాత్రి గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అర్ధరాత్రి 12.30 ప్రాంతంలో హోటల్ మీద దాడి చేశారు. హోటల్ గదుల్లో డ్రగ్స్ వాడేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లు, వైట్ పేపర్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హోటల్ సిబ్బందిని విచారించగా, సదరు గదుల్లో తమ హోటల్ డైరెక్టర్ గజ్జల వివేకానంద తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్నాడని చెప్పారు. గతంలో సైతం ఈ గదుల్లో వివేకానంద తన స్నేహితులతో పార్టీలు చేసుకునే వాడని విచారణలో తేలింది. పోలీసులు వచ్చే కొద్దిసేపటి ముందే వివేకానంద హోటల్ నుంచి ఇంటికి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలుసుకున్నారు. దీంతో పోలీసులు జూబ్లిహిల్స్‌లోని వివేకానంద ఇంటికి వెళ్లగా ఉదయం 6 గంటల వరకు వివేకానంద ఇంటి గేటు తీయలేదు. చివరికి వివేకానందను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా, 10మంది స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్నట్లు తెలిపాడు. తమ హోటల్ మాజీ ఉద్యోగి సయ్యద్ అబ్బాస్ అలీ జాఫ్రీ తమకు కొకైన్ సరఫరా చేయగా, తాము కొకైన్ తీసుకున్నట్లు అంగీకరించాడు. దీంతో వివేకానందను అరెస్టు చేసి, అతను వచ్చిన సమాచారంతో సినీ నిర్మాత కేధారినాథ్, వ్యాపారవేత్త నిర్భయ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా, పాజిటీవ్ వచ్చింది.

**డ్రగ్స్ కేసులో సినీ ప్రముఖులు..**

డ్రగ్స్ పార్టీ నిర్వాహకుడు మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జల యోగానంద్‌తో పాటు అరెస్టయిన కేధారినాథ్ టాలివుడ్ నిర్మాత. టాలివుడ్‌కు చెందిన ప్రముఖ హీరోతో కేధారినాథ్ పార్టనర్‌గా జూబ్లిహిల్స్‌లో పబ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. కేధారినాథ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి పరీక్షలు నిర్వహించగా, డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. టాలివుడ్ ప్రముఖ దర్శకుడు క్రిష్ సైతం డ్రగ్స్ పార్టీలో ఉన్నాడని పోలీసు విచారణలో తేలింది. ఇప్పటికే క్రిష్ మీద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. తాను పరీక్షలు రాస్తున్నానని, రెండు రోజుల్లో విచారణకు వస్తానని చెప్పాడని పోలీసులు తెలిపారు. తాను కేవలం వివేకానందను కలిసేందుకు హోటల్‌కు వచ్చానని క్రిష్ చెప్పినట్లు పోలీసులు తెలిపారు. టాలివుడ్ ప్రముఖ నటి లిషీ గణేషా, యూట్యూబర్ శ్వేతలు సైతం డ్రగ్స్ పార్టీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించి వీరి మీద కేసు నమోదు చేశారు.

**డ్రగ్స్ సరఫరా చేసిన అబ్బాస్ అరెస్టు..**

డ్రగ్స్ పార్టీ నిర్వాహకుడు, వ్యాపారవేత్త వివేకానందకు కొకైన్ సరఫరా చేసిన హోటల్ మాజీ ఉద్యోగి సయ్యద్ అబ్బాస్ అలీని అరెస్టు చేసినట్లు డిసిపి వినీత్ తెలిపారు. విచారణలో అబ్బాస్ గతంలో 10సార్లు వివేకానందకు కొకైన్ సరఫరా చేసినట్లు ఒప్పుకున్నాడని, ఇదే హోటల్ గదుల్లో గతంలో పలుమార్లు డ్రగ్స్ పార్టీలు జరిగాయని తేలిందని డిసిపి తెలిపారు. కొకైన్‌ను అబ్బాస్ నగరంలోనే కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిపాడని, పూర్తి విచారణ చేయాల్సి ఉందన్నారు.

# ఫార్మా రంగం సవాళ్లను అధిగమిస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఫార్మా రంగంలో రోజు రోజుకి కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయని, ఫార్మ రంగంలో హైదరాబాద్ అతి వేగంగా అభివృద్ది చెందుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో 21.వ,బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. జీవ వైవిద్యం, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఈ దస్సులో చర్చించారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అగ్రగామిగా ఉందని, కోవిడ్ అనంతరం ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించారన్నారు. లైఫ్‌సైన్సెస్ రాజధాని మన నగరం అని అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రపంచంలో మూడు కోవిడ్ వ్యాక్సిన్‌లు వచ్చాయని, వాటిలో ఒక వ్యాక్సీన్‌ను అందించిన ఘనత హైదరాబాద్‌కు దక్కిందన్నారు. ఎన్నో పరిశోధనలకు నిలయంగా మన భాగ్యనగరం ఉందని, జాతీయ, అంతర్జాతీయ స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఎంఎస్ఎంఇలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఫార్మా రంగంలో సవాళ్లను నేను అర్థం చేసుకోగలనని, ఇటీవల కొంత మంది ఫార్మా రంగ ప్రతినిధులతో సమావేశమయ్యానని, ఈ రంగానికి బాసటగా నిలుస్తానని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాం : మంత్రి శ్రీధర్‌బాబు**

ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక సదసునసలో తెలంగాణకు రూ.40.వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడి దారులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమన్నారు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసేలా పాలసీలు రూపొందిస్తామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్ల నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చి విధానం తెస్తామన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలు నిర్వీర్యం

## ఆర్థిక బలోపేతానికి ఆ సంఘాలకు వడ్డీలేని రుణాలిస్తాం: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనజాతర బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళా సంఘాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విమర్శించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహకార మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి, సాధికారితకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెబుతారని అన్నారు. ఆ ప్రకారమే త్వరలోనే వడ్డీ లేని రుణాలు స్వయం సహకార మహిళా సంఘాలన్నింటికి అందిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలను ఆర్థికంగా ఆదుకునేందుకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం ద్వారా ఇప్పటి వరకు 18 కోట్ల మంది ప్రయాణాలు సాగించారని అన్నారు. పేద బలహీన వర్గాలకు అనారోగ్యం ఏర్పడితే ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో సంపూర్ణ వైద్యం అందుతోందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నా ఒక్క విభజన హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనం కోసం కేంద్రం ఏం చేసిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నియంత అయిన కెసిఆర్‌ను గద్దె దించిన మాదిరిగా కేంద్రంలో బిజెపిని ఓడించే వరకు కష్టపడాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పాలనపై విరక్తి చెంది కాంగ్రెస్ పాలనను కోరుకుని తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారని అన్నారు.

## గంజాయి వ్యాపారి అరెస్టు

### ఐదు కిలోల సరకు స్వాధీనం

**హైదరాబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు గంజాయి దందా గుట్టును రట్టు చేశారు. ఒకరిని అరెస్టు చేసి 5.కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని ఫలక్‌నూమా ప్రాంతానికి చెందిన షమి యోద్దీన్(37) గత కొంత కాలంగా ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని కొని, చిన్న చిన్న పాకెట్లుగా మార్చి నగరంలోని పలు పాన్ డబ్బాలలో విక్రయిస్తున్నాడు. ఎస్ఓటి పోలీసులు మంగళవారం దారికాచి దాడిచేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మైలార్‌దేవుపల్లి పోలీసులు తెలిపారు.

## పలువురు ఐఎఫ్ఎస్ అధికారుల బదలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** రాష్ట్రంలో పలువురు ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ,మరికొందరికి పదోన్నతులు వర్తింపజేస్తూ సిఎం రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. బి. షఫీయుల్లాను పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ కమిషనర్‌గా నియామకం చేయగా. ప్రియాంక వర్గీస్‌ను సిసిఎఫ్(ఐటీ)వింగ్‌కు బదిలీ చేశారు. ఆమె గత ప్రభుత్వంలో సిఎం కెసిఆర్ కార్యాలయంలో ఓఎస్డీగా బాధ్యతలు నిర్వహించారు. ఫారెస్ట్ ఆకాడమీ డైరెక్టర్ ఎస్.జె. ఆశాకు ములుగు ఫారెస్ట్ కాలేజీ డీన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. పోస్టింగ్ కోసం వేచియున్న ప్రభాకర్‌ను కాళేశ్వరం సర్కిల్ సీసీఎఫ్‌గా(భూపాలపల్లి) నియమితులయ్యారు. మహబూబాబాద్ డిఎఫ్‌వోగా ఉన్న రవి కిరణ్‌ను మీ సేవా కమిషనర్‌గా బదిలీ చేశారు. వరంగల్ డిఎఫ్‌వోగా ఉన్న అపర్ణను డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హైదరాబాద్‌కు బదిలీ చేశారు. ఏటూరు నాగారం డిఎఫ్‌వో అంజు అగర్వాల్‌ను వరంగల్ డిఎఫ్‌వోగా బదిలీ చేశారు. ఆత్రాబాద్ డిఎఫ్‌వో విశాల్ బత్తులను మహబూబాబాద్‌కు బదిలీ చేశారు. ఐఎఫ్ఎస్ శాంతారామ్‌ను కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా పదోన్నతిని కల్పించారు. ఆయనకు మంచిర్యాల కవాల్ టైగర్ రిజర్వ్ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఎస్. రాంబాబును డిసిఎఫ్ హైదరాబాద్‌కు, డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్‌ను నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్‌గా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు సిఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## డిజిపిని కలిసిన బిఆర్ఎస్ మహిళా నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా నేతలు కొందరు డిజిపి రవి గుప్తాను కలిశారు. ఇల్లందు మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లపై జరిగిన దాడి,కిడ్నాప్‌ల ఘటనల విషయంలో దోషులపై వెంటనే చర్యలు తీసుకోవాలని నేతలు డిజిపి రవి గుప్తాను కోరారు. ఈ మేరకు మహబూబాబాద్ ఎంపి మాలోత్ కవిత, మాజీ మంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తదితరులు మంగళవారం డిజిపిని హైదరాబాద్‌లో కలిసి పూర్తి ఆధారాలతో బిఆర్ఎస్ మహిళలు ఫిర్యాదు చేశారు.

# రాజకీయ నేతలు, పాత్రికేయులు ప్రమాణాలను పాటించాల్సిందే

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### ఘనంగా 'దేర్ ఐ వాస్' పుస్తకావిష్కరణ




దేర్ ఐ వాస్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు, సజ్జనార్, సతీష్‌రెడ్డి, అరుణ, ఆర్.రవికుమార్

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రమాణాలను ప్రతీఒక్కరూ తప్పక పాటించాలని, ముఖ్యంగా రాజకీయ నాయకులు, పాత్రికేయులకు ప్రమాణాలు పాటించడం చాలా ముఖ్యమన్న భారత పూర్వ ఉపరాష్ట్రపతి పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు, విధాన నిర్ణేతలు, సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన వారని, పాత్రికేయులు నిజాన్ని విప్పి సమాజానికి నిష్పక్షపాతంగా అందించాలని, కానీ నేడు ఇద్దరూ ఆ గౌరవాన్ని కోల్పోయారని తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. వార్తాపత్రికలు వ్యూస్ పేపర్లుగా మారాయని, సంపాదకీయాల్లో తమ అభిప్రాయాలు తెలుపవచ్చు... కానీ రంగులు, అభిప్రాయాలు జోడిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, విషయాలు జరిగినప్పుడు తప్పనిసరిగా నివేదించాలని ఆయన అన్నారు. అరుణ రవికుమార్ రచించిన దేర్ ఐ వాస్ పుస్తకం మీడియాలో అసాధారణ అనుభవాలు, అభ్యాసాలను వివరిస్తుందని, ఆమె అద్భుత కృషిని అభినందించారు. ఇక మాతృభాష ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ మాతృభాషలో చదువుకుంటే తక్కువగా భావించాల్సిన అవసరం లేదని, నేటి భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తి వీరంతా తమతమ మాతృభాషల్లోనే చదువుకున్నారని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు.

ద ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్-ఎఫ్‌టిసిసిఐ రెడ్‌హిల్స్‌లోని కెఎల్ఎన్ ఆడిటోరియంలో పుస్తక ఆవిష్కరణోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత పూర్వ ఉపరాష్ట్రపతి పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడు పుస్తక రచయిత్రి అరుణ రవికుమార్, గౌరవ అతిథులు టిఎస్ ఆర్టీసీ ఎండి డా. వి.సి.సజ్జనార్, డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్ డా. జి.సతీష్‌రెడ్డి, పి.రవికుమార్‌లతో కలిసి అరుణ రచించిన దేర్ ఐ వాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సతీష్‌రెడ్డి, సజ్జనార్‌లు ప్రసంగించారు.

## ఫేస్‌బుక్‌లో తప్పుడు ఖాతా తెరిచిన నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఎసిబి డిజి సి.వి ఆనంద్ పేరిట ఫేస్ బుక్‌లో తప్పుడు ఖాతా తెరిచి వసూళ్ల పర్వానికి పాల్పడిన సైబర్ నేరగాడిని సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. సిసిఎస్ అదనపు సిపి రంగనాథ్ దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. రెండు నెలల క్రితం ఎసిబి డిజి సి.వి ఆనంద్ పేరిట ఫేస్‌బుక్‌లో తప్పుడు ఖాతా తెరిచిన ఓ నేరగాడు వసూళ్ల పర్వానికి పాల్పడడం తెలిసిందే. దీనిపై ఎసిబి అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు నేరగాడి కోసం ఆరాతీయగా ఇతగాడు రాజస్తాన్‌కు చెందిన 22 ఏళ్ల వ్యక్తిగా తేలింది. ఇతను దేశ వ్యాప్తంగా అనేక మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో పాటు ఎంఎలు, ఎంఎల్ఎలు, డాక్టర్ల పేరిట ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్ ఖాతాలు తెరిచి వారి స్నేహితుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఇలాగే తెలంగాణ కేడర్ ఐపిఎస్ అధికారి, ఎసిబి డిజి ఆనంద్ విషయంలోనూ చేశాడు. నిందితుడిని రాజస్తాన్‌లోని అతని సొంత ఊళ్లో అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు అతని వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లతో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. నిందితుడిని హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.

## ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌లో 20 శాతంలేని పురోగతి

### ప్రైవేటు సంస్థల నిర్వాకంపై మంత్రి తుమ్మల అసంతృప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌లో నిర్ధారించిన లక్ష్యాల్లో 20 శాతం కూడా సాధించ లేకపోవడం పట్ల వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్లాంటేషన్ నిమిత్తం ఒప్పందం చేసుకున్న 14 ప్రైవేటు కంపెనీల వ్యవహారాన్ని తప్పుపట్టారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఇదేవిధంగా ప్రగతి కనపరిస్తే ఒప్పందాలను పునహసమీక్షించి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటి వరకూ 1,52,957 ఎకరాల్లో మాత్రమే ప్లాంటేషన్ పూర్తయిందన్నారు. మిగిలిన లక్ష్యాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాగా వానాకాలం సీజనకు సంబంధించి వరి, శనగ, మినుము, పెసర విత్తనోత్పత్తిని చేపట్టాలని, తద్వారా రైతులకు నాణ్యమైన వాటిని అందించాలన్నారు. అలాగే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విత్తనాల సరఫరాకే పరిమితం కాకుండా రైతులకు ఆధునిక పరిజ్ఞానాన్ని అందించే క్షేత్రాలుగా కూడా అభివృద్ధి చేసే నిమిత్తం ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వ్యవసాయ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రుద్రూర్, కంపసాగర్‌తో పాటు, జిల్లాకు ఒక వ్యవసాయ కాలేజీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా దావోస్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు ఖమ్మం జిల్లాలోని గబ్బగుర్తిలో ఆయిల్‌పామ్ సీడ్ గార్డెన్‌ను ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పాలేరులో జలజగడం

### పాత కాలువ లాకులు ఎత్తేసిన రైతులు.. అడ్డుకున్న పోలీసులు

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** నీటి ఎద్దడితో జిల్లాలో జలజగడాలు మొదలయ్యాయి.. పాలేరు పాత కాలువ గేట్లను రైతులు బలవంతంగా ఎత్తేశారు.. 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.. 20వేల ఎకరాల్లో ఎండిపోతున్న తమ పంటలను కాపాడలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. కానీ పోలీసులు, నీటిపారుదల శాఖ అధికారులు రైతుల ప్రయత్నాన్ని అడ్డుకున్నారు.. రిజర్వాయర్లో నీటిమట్టం 14.20 అడుగులకు చేరింది.. మరో నాలుగు అడుగులు తగ్గితే డెడ్ స్టోరేజీ లెవల్‌కు వస్తుంది.. ప్రస్తుతం ఉన్న నీరు ప్రజలకు తాగడానికి 16 రోజులు మాత్రమే సరిపోతాయి.. సాగర్ నుంచి జలాలు వస్తే తప్ప ఈ నీటిని పంటలకు ఇవ్వడం సాధ్యం కాదని అధికారులు రైతులకు తేల్చి చెప్పారు. కూసుమంచి పరిధిలోని పాలేరు బ్యాలెన్స్ రిజర్వాయర్లు నీటిమట్టం దాదాపు డెడ్ స్టోరేజ్‌కి చేరుకుంటుంది. ఈ తరుణంలో ఆ రిజర్వాయర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్నటువంటి 20 వేల ఎకరాల ఆయకట్టు పరిధిలో ఉన్న పంటలు ఎండిపోతుండడంతో రైతులు బలవంతంగా ఆ కాలువ గేట్లను ఎత్తే ప్రయత్నం చేశారు.

కనీసం ఐదు రోజులపాటు నీటిని విడుదల చేస్తే తమ పంటలు ప్రాణం పోసుకుంటాయని రైతులు పేర్కొంటున్నారు. అధికారుల అనుమతి లేకుండా బలవంతంగా రైతులు మంగళవారం 100 క్యూసెక్కుల నీటిని కాల్వకు విడుదల చేశారు. కాగా పోలీసులు రైతులను అడ్డుకోవడంతో ఇటు రైతులు, రైతు సంఘ నాయకులు పోలీసుల మధ్య కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ కొద్దిసేపు రైతులు తమ పంటలను కాపాడాలని కోరుతూ సూర్యాపేట - ఖమ్మం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

# ఆరేళ్లు నిండిన వారికే ఒకటో తరగతిలో అడ్మిషన్ ఇవ్వాలి

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర విద్యా శాఖ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** 6 సంవత్సరాలు నిండిన పిల్లలకు మాత్రమే ఒకటవ తరగతిలో అడ్మిషన్ ఇవ్వాలని పేర్కొంటూ కేంద్ర విద్యాశాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాసింది. ఇందుకు సంబంధించి 2023లోనే కేంద్రం నిర్ణయం తీసుకుందని.. జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రాసిన లేఖలో కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. అయితే అప్పటి నుంచి చాలా రాష్ట్రాలు ఈ నిబంధనను అమలు చేయకపోవడంతో రాబోయే విద్యా సంవత్సరం 2024-25 విద్యా సంవత్సరంలో ఈ నిబంధనను అమలు చేస్తారా? లేదా? తెలపాలంటూ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర విద్యా శాఖ లేఖ రాసింది. అయితే ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు అటువంటి నిబంధనను అమలు చేయడం లేదు. అయితే ఇందుకు సంబంధించి నప్రభుత్వం ఎటువంటి సమాధానాన్ని కేంద్రానికి పంపించనుందో చూడాల్సి ఉంది. అయితే కేంద్రీయ విద్యా సంస్థల్లోనూ.. అలాగే నవోదయ విద్యా సంస్థల్లో మాత్రం ఈ నిబంధనను అమలు చేస్తున్నారు.

# గొర్రెల పంపిణీలో అనేక అక్రమాలు

### మొదటి విడతలో 17 వేల యూనిట్ల పంపిణీ

### అప్పటి టీం పశువైద్య అధికారులే సూత్రధారులు



గొర్రెలను వ్యాన్‌లో ఎక్కిస్తున్న దృశ్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టి మొదటి విడుత 17 వేల యూనిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొనగా లబ్దిదారుల వద్ద గొర్రెలు కనిపించడం లేదు.ఆ గొర్రెలనే రీసైకిలింగ్ చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.2017 నుండి 2018 మధ్యలో ఈ మొదటి విడత గొర్రెల పంపిణీ జగిత్యాల జిల్లాలోని 18 మండలాల్లో 17 వేల యూనిట్లు పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.కాగా అప్పటి మండలాల్లో పనిచేస్తున్న టీం పశువైద్య అధికారులు గొర్రెల కొనుగోలు కార్యక్రమంలో భాగంగా పొదిలి,ప్రకాశం,మాచర్ల,కనిగిరి,కర్నూల్,ఉదయగిరి తదితర ప్రాంతాలకు వెళ్లి పొదిలిలో కుంకుమ రాములు,కనిగిరిలో కోటారెడ్డి అనే ఏరియా బ్రోకర్ల ద్వారా గొర్రెలను కొనుగోలు చేసినట్లు సమాచారం కొనుగోలు చేసిన గొర్రెలను జగిత్యాల జిల్లాకు తరలించి లబ్దిదారులకు అందజేసి వాటిని వెంటనే వేరే యూనిట్లకు మళ్లీ,మళ్లీ రీసైక్లింగ్ విధానంలో అందజేసినట్లు పలువురు లబ్దిదారులే పేర్కొనడం గమనార్హం.ఒక్క యూనిట్ గొర్రెలను ఆంధ్ర ప్రాంతంలో కొనుగోలు చేస్తే 6000 నుండి 10000 వరకు కమీషన్‌ను టీం లీడర్ పశువైద్యాధికార్లకు పలువురు బ్రోకర్ల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## కరెంటు కోతలపై సర్కార్ నజర్

### పలువురు అధికారులు, సిబ్బందిపై చర్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యుత్ సరఫరాకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై రాష్ట్ర సర్కార్ సీరియస్ అయింది. గతం కన్నా అధికంగా విద్యుత్ సరఫరా చేస్తున్నా కొందరు అధికారులు బాధ్యతా రాహిత్యంగా అర్థంపర్థం లేని కోతలు పెడుతుండటంలో అటువంటి వారిపై చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలోని ఒక డైరక్టర్‌పై వేటు వేసిన ప్రభుత్వం తాజాగా మరి కొంత మందిపై చర్యలు తీసుకుంటోంది. విద్యుత్ సరఫరా చేసే వియంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు డివిజనల్ ఇంజనీర్ల స్థాయి అధికారులపై పాలనాపరమైన చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యాసంగి సీజను నేపథ్యంలో పంటలకు అవసరమైన కరెంటును సరఫరా చేయకుండా అవాంతరాలు కల్పిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలతో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్‌ను చార్జ్ మెమో ఇచ్చింది.

# మహిళ పేరుతో ఉన్నవారికే రూ.500కు గ్యాస్ సిలిండర్

### గృహ జ్యోతి పథకానికి తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి

### 200 యూనిట్లులోపు వినియోగించుకునే వారికే జీరో బిల్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుంది. ఇక తాజాగా.... రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలతో మహాలక్ష్మి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. తెల్లరేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని వెల్లడించింది. ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకున్నవారు పథకానికి అర్హులుగా నిర్ణయించింది. మహిళ పేరుపై గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి మాత్రమే మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపింది. గత మూడేళ్ల సిలిండర్ల వినియోగాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోనుంది. రూ.500 గ్యాస్ సిలిండర్ ఇచ్చే స్కీమ్‌కు సంబంధించిన జీవోను ప్రభుత్వం జారీ చేసింది. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం మూడు క్రైటీరియాలను ప్రభుత్వం ప్రకటించింది. సబ్సిడీ సిలిండర్ కోసం ప్రజాపాలనలో అప్లయి చేసి వారి లిస్ట్ ఆధారంగా 39.5 లక్షల లబ్దిదారుల గుర్తింపు లభించనుంది. తెల్ల రేషన్ కార్డును ప్రభుత్వం ప్రామాణికంగా పెట్టింది. మూడు సంవత్సరాల వినియోగాన్ని పరిగణలోకి తీసుకొని యావరేజ్ ఆధారంగా సంవత్సరానికి సిలిండర్లు కేటాయించారు. మొత్తం డబ్బు చెల్లించి సిలిండర్ తీసుకున్నాక వినియోగదారుల ఖాతాలోకి తిరిగి సబ్సిడీ అమౌంట్‌ను అయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. భవిష్యత్తులో వినియోగదారుల నుంచి కేవలం 500 రూపాయలు చెల్లించేలా ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా, 48 గంటల్లోనే వినియోగదారుల అకౌంట్‌లోకి సబ్సిడీ అమౌంట్ ట్రాన్స్‌ఫర్ కానుంది. కాగా, చాలా మందికి మహిళల పేరు మీద కాకుండా భర్త,అత్త,మామల పేరు మీద గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి, వారి స్థానంలో మహిళ పేరును మార్చుకునే అవకాశం ఉంటే మహాలక్ష్మి వర్తిస్తుందా? లేదా? అనే దానిపై ప్రభుత్వం ఇంకా క్లారిటీ ఇవ్వలేదు.

కాగా, నిరుపేదల గృహాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహ జ్యోతి' పథకాన్ని కూడా మంగళవారం ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందవచ్చు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పథకం ప్రయోజనాలను పొందాలనుకునేవారు తప్పనిసరిగా ప్రజాపాలన పోర్టల్ లేదా ఆమోదించబడిన ఛానెల్‌ల ద్వారా తమ దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు నిర్ధారించుకోవాలి. ముఖ్యంగా,దరఖాస్తుదారుల వారి గృహ సేవా కనెక్షన్ నంబర్‌తో పాటు వారి ఆధార్ కార్డ్, ఆహారభద్రతా కార్డ్(తెల్ల రేషన్ కార్డ్) వివరాలను తప్పనిసరిగా అందించాలి. విద్యుత్ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రయోజనం లభిస్తుంది. 200 యూనిట్ల వరకు వినియోగించే అర్హత కలిగిన కుటుంబాలకు నెలవారీ బిల్లింగ్ జీరో చార్జీని ప్రతిబింబిస్తుంది. 200 యునిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునేవారికే ఈ పథకం వర్తిస్తుంది. విద్యుత్ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుంది. ప్రజాపాలనలో ఇప్పటికే నమోదు చేసుకున్న కుటుంబాల వారు ఈ పథకానికి అర్హత పొందుతారు.

## ఎసిఎపై చర్చకు తెరలేపిన విహారి పోస్టు

### హనుమకు అండగా నిలిచిన అశ్విన్




**అమరావతి:** టీమిండియా క్రికెటర్ తెలుగు బ్యాటర్ గాదె హనుమవిహారి సోషల్ మీడియాలో చేసిన పోస్టు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌పై చర్చకు తెరలేపింది. గత కొన్నేళ్లుగా ఆంధ్రజట్టు విజయాల్లో కీలకపాత్రపోషిస్తున్న హనుమ విహారి ఈసీజన్‌ప్రారంభంలో కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పడం తాజాగా సీజన్‌ముగిసాక జట్టుకు వీడ్కోలు పలకడం చర్చనీయాంశంగా మారింది. జట్టులో రాజకీయ జోక్యం పెరిగిందని, ఆత్మగౌరవం దెబ్బతీసిన చోట ఆడలేనని సోషల్‌మీడియాలో పోస్టుచేసి సంచలనం కలిగించాడు. వివాదం నేపత్యంలో హణుమ విహారికి టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అండగా నిలిచాడు. రంజీ ట్రోఫీ 2023-2024లో ఆంధ్రజట్టు పోరాటం క్వార్టర్‌ఫైనల్‌లోముగిసింది. మ్యాచ్ అనంతరం హనుమ విహారి సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. పొలిటికల్‌బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఒక క్రికెటర్‌ను మందలించాననే కారణంతో తనను కెప్టెన్సీ నుంచి తప్పించారని, తనను ఎంతోబాధించిందని విహారి చెప్పాడు. భవిష్యత్తులో ఆంధ్రజట్టు తరపున ఆడబోనన్నాడు. అయితే జాతీయ జట్టుకు ఎంపికయ్యే అవకాశం ఉన్నందువల్లనే విహారిని జట్టుకెప్టెన్సీ నుంచి తప్పించామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. విహారి ఆరోపణలు అవాస్తవమని క్రికెటర్‌తనను వ్యక్తిగతంగా దూషించాడని ఫిర్యాదుచేసినందువల్లనే చర్యలు తీసుకున్నట్లు తెలిపాడు.

## నేపాల్‌కు చుక్కలు చూపించిన నమీబియా నికోల్!



**ఖాట్మండు:** నమీబియా క్రికెటర్ జాన్ నికోల్ లోఫ్టీ ఈటన్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ బాదిన బ్యాటర్‌గా అవతరించాడు. నేపాల్ వేదికగా జరిగినత్రైపాక్షిక సిరీస్‌లో ఈఘనతసాధించాడు. కేవలం33 బంతుల్లోనే వందపరుగులు పూర్తిచేసి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. ఖాట్మండులో జరిగిన నేపాల్,నమీబియా, నెదర్లాండ్స్ జట్లమధ్య సిరీస్‌జరుగుతోంది. మంగళవారం నేపాల్ నమీబియాలమధ్య తొలి టి20 జరిగతే 11వ ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన ఈ 22 ఏళ్లకుర్రాడు బౌలర్లకు చుక్కలు చూపించాడు. 11 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లు బాది కేవలం 33 బంతుల్లోనే శతకం పూర్తిచేసాడు. దీనితో అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా అవతరించాడు. నికోల్‌ధనాధన్ బ్యాటింగ్‌తో ఈమ్యాచ్‌లో నమీబియా నెగ్గితే ఆతడు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ నేపాల్ ఆటగాడు కుశాల్‌మల్లాపేరిట ఉన్న ఈరికార్డును నికోల్ అధిగమించాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో నేపాల్ మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో కుశాల్ వేగవంతమైన సెంచరీని సాధించాడు. 34 పరుగుల్లో శతకం పూర్తిచేసాడు. ఇందులో ఎనిమిది ఫోర్లు 12 సిక్స్‌లున్నాయి. పురుషుల టి20ల్లో వేగవంతంగాచ ఏసిన సెంచరీలు నేపాల్‌పై 33 బంతుల్లో నమీబియా క్రికెటర్ జాన్ నికోల్‌చేసాడు. 2023లో మంగోలియాపై నేపాల్ ఆటగాడు కుశాల్‌మల్లా 34 బంతుల్లోచేస్తే 2017లో బంగ్లాజట్టుపై దక్షిణాఫ్రికా క్రికెటర్ డేవిడ్ మిల్లర్ 35 బంతుల్లోను, 2017లో శ్రీలంకపై 35 బంతుల్లో భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ, 2019లో తుర్కియేపై 35 బంతుల్లోచెస్ రిపబ్లిక్ ఆటగాడు సుదేశ్ విక్రమశేఖర ఆటగాళ్లు సెంచరీలుచేసారు.




## కష్టకాలంలో నాకు అండ ద్రవిడ్‌జీ: గిల్

**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో విజయం సాధించి టీమిండియా సిరీస్ సొంతంచేసుకున్న సందర్భంగా భారత యువ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ప్రధాన కోచ్ రాహుల్‌ద్రవిడ్‌గురించి ఆసక్తికర అంశంపంచుకున్నాడు. తనను నిరంతరం ప్రోత్సహించేది ఆయనే అంటూ ద్రవిడ్ చెప్పిన మాటలను సామాజికమాధ్యమాల్లో పోస్టుచేసాడు. మీరుకాకపోతే ఎవరు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు రాహుల్‌ద్రవిడ్ అని అందులో ఉంది. ఈసిరీస్‌కు ముందు గిల్ గత 12 ఇన్నింగ్స్‌లో కనీసం అర్ధశతకం కూడా చేయలేకపోయాడు. వరుసగా విఫలం అవుతూ వచ్చాడు. అనేక శుభారంభాలను పెద్దస్కోర్లుగా మలచలేకపోయాడు. అయినా కోచ్‌ద్రవిడ్ ఆతడికి అండగా నిలిచారు. అనంతరం వైజాగ్ టెస్టులో సెంచరీచేసి తిరిగి గాడినపడ్డ గిల్ ఆ తర్వాత మూడో టెస్టులో 90 పరుగులతోపాటు తప్పక గెలవాల్సిన కీలకమైన నాలుగో టెస్టులో ఒత్తిడిని ఎదుర్కొంటూ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. దీనిపై పలువురు ఆటగాళ్లు ఆతడినిప్రశంసిస్తున్నారు. ఈ సిరీస్‌లో శుభ్‌మన్‌గిల్ 48 సగటుతో 342 పరుగులుచేసాడు. 2021లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు తర్వాత గిల్‌నిలకడగా ఆడలేకపోయాడు. ఈ ఏడాది పది ఇన్నింగ్స్‌లో 43 సగటుతో 388 పరుగులుచేసాడు. రాంచీ టెస్టులో 120 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన కీలకదశలో ఒత్తిడిని తట్టుకుని అర్ధశతకంతో జట్టును గెలిపించాడు.

## పేసర్‌షమీకి సర్జరీ విజయవంతం

### మడమ గాయంనుంచి కోలుకుంటున్న పేసర్



**న్యూఢిల్లీ:** గాయం కారణంగా వన్డేప్రపంచకప్ 2023 ఫైనల్ తర్వాత మైదానానికి దూరం అయ్యాడు. టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా షమీ కాలిమడమకు గాయం అయింది. అయితే జట్టుకోసం అదే గాయంతో ఆటను కొనసాగించాడు. జట్టుకు టైటిల్ అందించే లక్ష్యంతో టాబ్లెట్లు వేసుకుంటూ మైదానంలో ఆడాడు. టోర్నీ ముగిసిన తర్వాత మహ్మద్‌షమీ గాయానికి చికిత్సప్రారంభించాడు. కానీ గాయమైనప్పటికీ ఆటను కొనసాగించడంతో తీవ్రతపెరిగిందని వైద్యులునిర్ధారించారు. తొలుత మెడిసిన్‌లు, ఇంజెక్షన్లతో నయం అవుతుందనిభావించినత తర్వాత ఆపరేషన్ తప్పలేదు. తనకు సర్జరీ జరిగిన అంవాన్ని తానే స్వయంగా సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. మడమ ఆపరేషన్ పూర్తిగా విజయవంతం అయింది. కోలుకోడానికి కొంత సమయం పడుతుంది నాకాళ్లపై నా అంతట నేనుగా నడిచి రావడానికి ఎదురుచూస్తున్నానని ట్వీట్‌చేసాడు. సర్జరీ తర్వాత ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫోటోలను షేర్‌చేసాడు.


## కెప్టెన్ రోహిత్‌కు అరుదైన గౌరవం




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు 11వ తరగతి మ్యాథ్స్ సిలబస్‌లో హిట్‌మ్యాన్‌పేరిట ఉన్న 35 బంతుల టి20 సెంచరీని పాఠ్యాంశంగా పొందుపరిచారు. రోహిత్ శతకాన్ని ఉదాహరణగా తీసుకుని గణితశాస్త్రంలోని ఫంక్షన్స్, అండ్ రిలేషన్స్ కాన్సెప్ట్‌పై పలు ప్రశ్నలు వేసారు. రోహిత్‌క్రికెటింగ్ కెరీర్‌లోని ఘనతలను పాఠ్యాంశంగా పొందుపరచడం ఇది కొత్తేమీ కాదు. గతంలోనూ ఒక ప్రాథమికోన్నత పాఠశాల పాఠ్యపుస్తకంలో రోహిత్ అంశాలను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టారు. రోహిత్ టి20 సెంచరీ 2017 డిసెంబరులోచేసాడు. ఇండోర్ వేదికగా శ్రీలంకతో జరిగిన ఆమ్యాచ్‌లో హిట్‌మ్యాన్ 35 బంతుల్లో పదిఫోర్లు, 12 సిక్సర్ల సాయంతో సెంచరీచేసాడు.
కొద్దినెలలకిందటివరకూ ఇది అంతర్జాతీయ టి20ల్లో జాయింట్ ఫాస్టెస్ట్ సెంచరీగా చెలామణి అయింది. గత ఏడాదిచివరిలోజరిగిన ఆసియా క్రీడల్లో నేపాల్ బ్యాటర్‌కుశాల్‌మల్లా రోహిత్; డేవిడ్‌మిల్లర్లపేరిట ఉన్న వేగవంతమైన సెంచరీ రికార్డు అధిగమించాడు.

## హాకీ ఇండియా సిఇఒ ఎలెనా నోర్మాన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియాకు మరో షాక్ తగిలింది. హాకీ ఇండియా సిఇఒ ఎలెనా నోర్మాన్ తన పదవికిరాజీనామాచేసారు. 13 ఏళ్లపాటు సిఇఒగా హాకీ ఇండియాకు సేవలందించిన ఆమె ఉక్కిరిబిక్కిరి పని వాతావరణంలో చేయలేనని తన బాధ్యతలనుంచి తప్పుకున్నారు. భారత మహిళల హాకీ జట్టు చీఫ్‌కోచ్ జన్నెకెస్కాప్‌మన్ తన పదవికిరాజీనామాచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమబంలోనే ఎలెనా నోర్మాన్‌కూడా తన పదవికి రాజీనామాచేయడంచర్చనీయాంశంగా




మారింది. హాకీ ఇండియాలో నెలకొన్న అంతర్గత వివాదాలతో తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఎలెనా నోర్మాన్ తెలిపింది. ఇరువర్గాలపోరులో నలిగిపోయానని, ఇక్కడిపనివాతావరణం తనకు నచ్చలేదని తెలిపింది. రెండువర్గాలుగా చీలిపోయిందని, హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ, సెక్రెటరీ భోలనాథ్‌సింగ్; ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ శ్రీవాతవ్స ట్రెజరర్ శేఖర్‌లు రెండుగ్రూప్‌లుగా చీలిపోయారు. మూడునెలలుగా జీతం ఇవ్వలేదని, ఆర్థికసమస్యలు కూడాపెరిగాయని అందుకే తప్పుకోవాలని అనుకున్నట్లు నోర్మాన్ తెలిపింది.

## రూ.59 వేల కోట్లు పెరిగిన టాటాగ్రూప్ స్టాక్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** టాటాగ్రూప్ స్టాక్స్ భారీగా పెరగడంతో స్టాక్ ఎక్ఛేంజీల్లో గ్రూప్ కంపెనీలకు 56 వేల కోట్లు అదనంగా మార్కెట్ విలువలు పెరిగాయి. టిసిఎస్, టాటా మోటార్స్, టాటాస్టీల్, టైటాన్ కంపెనీలు సెన్సెక్స్‌లో భారీ లాభాలను నమోదు చేసాయి. టిసిఎస్‌పరంగా అయితే 2.86శాతం పెరిగి 4114.95 రూపాయలకు చేరింది. రేటింగ్ సంస్థ యుబిఎస్ స్టాక్‌ను బైరేటింగ్ ఇచ్చింది. ఆ తర్వాత స్థానంలో టాటామోటార్స్ 2.81శాతం పెరిగి 963 రూపాయలు చేరింది. కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ టాటా మోటార్స్‌కు బై రేటింగ్ ఇచ్చింది. జెఎల్ఆర్ పనితీరు స్థిరంగా ఉందని, 1.48 లక్షల యూనిట్లు విక్రయించడంతో కంపెనీ ఆర్థిక పరిపుష్టి పెరిగిందని తెలిపింది. కంపెనీ పరంగా రానున్న కాలంలో మరింత మెరుగు పడుతుందని, 30 బిలియన్ బ్రిటిష్ పౌండ్ల స్థాయికి చేరుతుందని అంచనా వేసింది. ఇక టాటాస్టీల్ పరంగాచూస్తే 1.09శాతం పెరిగి 144.15కి చేరింది. టైటాన్ కంపెనీ పరంగా 0.91శాతం పెరిగి 3654 రూపాయల స్థాయిలో ఉంది. నిఫ్టీలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ 0.79శాతం పెరిగి 1185.95 రూపాయలుగా ఉంది. టాటాగ్రూప్‌లోని టాప్ ఐదు స్టాక్స్ మార్కెట్ విలువల పరంగా చూస్తే 59 వేల కోట్లు అదనంగా పెంచుకోగలిగాయి.



టిసిఎస్, టాటామోటార్స్, టాటాస్టీల్, టైటాన్ కంపెనీల షేర్లు ఈక్విటీల్లో ప్రకాశించాయి. ఒకేవారంలో టాటాగ్రూప్ షేర్లు ప్రకాశించడం వాటిల్లో కూడా టిసిఎస్, టైటాన్ షేర్లు మరింతగా భారీగా ఉండటంపై ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు.

## అమెజాన్‌పేకి ఆర్‌బిఐ గ్రీన్‌సిగ్నల్..

**ముంబై, ఫిబ్రవరి 27:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం అమెజాన్ ఫిన్ టెక్ విభాగం అమెజాన్ పే. భారతదేశంలో కొనసాగుతున్న డిజిటల్ చెల్లింపుల విప్లవంలో తాజాగా పెద్ద పాత్ర పోషించాలని కంపెనీ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నాయి. అమెజాన్ పేకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ లభించింది. చెల్లింపుల వ్యాపారంలో కంపెనీకి ఇదొక పెద్ద మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఫిబ్రవరి 2024 ప్రారంభం నుంచి 10 కంపెనీలకు ఇలాంటి లైసెన్స్ ఆర్‌బిఐ నుంచి అందుకోగా వాటిలో అమెజాన్‌పే కూడా ఒకటి. పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ పొందిన వాటిలో జొమాటో, జస్‌పే, డీసెంట్రో, ఎమ్‌స్వైప్, జోహో, స్ట్రైప్ వంటి ప్రముఖ కంపెనీలున్నాయి. పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ అనేది వ్యాపారులు, పేమెంట్ ప్రాసెసర్‌లు లేదా బ్యాంకుల మధ్య మధ్యవర్తిగా పనిచేసే కంపెనీని అనుమతిస్తుంది. ఈ మోడల్ తరచుగా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను నిర్వహించే వ్యాపారాలు లేదా బహుళ విక్రేతలు వస్తువులు లేదా సేవలను అందించే ప్లాట్‌ఫారమ్‌లచే ఉపయోగించబడుతుంది. 20న అమెజాన్ దీనికి సంబంధించిన రెగ్యులేటరీ అనుమతులను పొందింది. ఇది తన వినియోగదారులకు యాప్ ద్వారా ఇ-కామర్స్ లావాదేవీలను సులభతరం చేయడానికి అధికారం ఇస్తుంది. అమెజాన్ పే తాజాగా పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ పొందగా, గతంలో ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ లైసెన్స్‌ని కలిగి ఉంది. జీవితాలను సరళీకృతం చేయడానికి, వ్యాపారులు-కస్టమర్‌ల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వినియోగదారు అనుభవాలను మెరుగుపరచడంలో అంకితభావాన్ని కంపెనీ ప్రతినిధి వ్యక్తం చేశారు. ఇవి కంపెనీ పంపిణీ ఛానెల్‌లను మరింత బలోపేతం చేయడానికి, మా వ్యాపారులు -వినియోగదారుల కోసం వినూత్న పరిష్కారాలను అందించడానికి అనుమతిస్తుందన్నారు.




## గ్యాసోలిన్ ఎగుమతులు నిషేధించిన రష్యా

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయంగా వేసవిలో పెరుగుతున్న అవసరాల మేరకు వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్ కారణంగా గ్యాసోలిన్ ఎగుమతులపై ఆరు నెలల పాటు నిషేధాన్ని విధించినట్లు రష్యా మంగళవారం ప్రకటించింది. మార్చి 1 నుంచి రష్యా గ్యాసోలిన్ ఎగుమతులను నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ ప్రతినిధి మంగళవారం విలేకరులతో చెప్పారు. స్టాక్ ఎక్ఛేంజీలో డీజిల్ అమ్మకాల రేటును 16శాతానికి పెంచడానికి మరొక సాధ్యమైన చర్య అని ప్రతినిధి తెలిపారు. అయితే యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌లోని దేశాలకు ఈ పరిమితి వర్తించదని నివే దిక పేర్కొంది. ఇంతకుముందు దేశీయ మోటార్ ఇంధన మార్కెట్లో ధరల పరిస్థితిని స్థిరీకరించడానికి రష్యా 2023లో సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 17 వరకు గ్యాసోలిన్ ఎగుమతులపై నిషేధాన్ని తీసుకొచ్చింది. దేశీయ ఇంధన మార్కెట్ సంతృప్తి స్థాయికి చేరుకోవడం, సరఫరా



## 2 ఐపిఒలతో రూ.664 కోట్ల నిధుల సమీకరణ

**ముంబై, ఫిబ్రవరి 27:** పివిసి స్టెబిలైజర్ల తయారీ సంస్థ ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 29 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద రూ.235.52కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,877తో 87 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు 50శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ ఐపిఒలో మొత్తం 1.38 కోట్ల కొత్త షేర్లను జారీచేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి వాటాలు అందుబాటులో లేవు. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో లిస్టవుతాయి. ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 2016లో స్థాపించారు. పివిసి స్టెబిలైజర్లు, సిపివిసి అడిటివ్‌లు, ల్యూబ్రికెంట్లను తయారు చేస్తుంది. పివిసి పైపులు, ప్రొఫైళ్లు, ఫిట్టింగులు, ఎలక్ట్రికల్ వైర్లు, కేబుళ్లు, ఎస్‌పిసి ఫ్లోర్ టైల్స్, రిజిడ్ పివిసి ఫోమ్ బోర్డులు, ప్యాకేజింగ్ మెటీరియల్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తారు. మహారాష్ట్రలోని పాల్‌ఘర్‌లో కంపెనీ తయారీ కేంద్రం ఉంది. జులై 2023 నాటికి ఈ సంస్థకు 12 పంపిణీ కేంద్రాలున్నాయి. ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ ఐపిఒఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్ ఐపిఒ కూడా మంగళవారమే ప్రారంభమైంది. గురువారం వరకు షేర్లను బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135-142గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద రూ.429 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,200తో 100 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో మొత్తం రూ.329 కోట్లు విలువ చేసే





షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. మరో రూ.100 కోట్లు విలువ చేసే 70.42 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు. ఈ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో లిస్టవుతాయి. ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్‌ను 1994లో స్థాపించారు. పవర్ సిస్టమ్స్, విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ సంబంధిత వసతులను కల్పిస్తోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ భారత్ సహా ఆగ్నేయాసియాలో 61వేల డిసి, ఎసి ఛార్జర్లను ఏర్పాటు చేసింది. 2023 సెప్టెంబర్ నాటికి 15 ప్రముఖ వాహన తయారీ సంస్థలు దీనికి కస్టమర్లుగా ఉన్నాయి.

## వాణిజ్యం

## జెరోదా సిఇఒకి పక్షవాతం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు, కంపెనీ సిఇఒ నితిన్ కామత్ అనారోగ్యానికి గురయ్యారు. కొద్ది వారాల క్రితం తనకు పాక్షిక పక్షవాతం వచ్చినట్లు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. విరామం తీసుకోవాలని నితిన్‌ను కోరుతూ పలువురు వ్యాపారవేత్తలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. 'దాదాపు ఆరు వారాల క్రితం అనూహ్యంగా నేను స్వల్ప పక్షవాతానికి గురయ్యాను. మా నాన్న మరణం, నిద్రలేమి, తీవ్ర మానసిక అలసట, డీహైడ్రేషన్, పనిఒత్తిడి వీటిల్లో ఏదైనా నా అనారోగ్యానికి కారణం కావొచ్చు. దీని వల్ల నా ముఖం వంకర తిరిగి చదవడం, రాయడం వంటివి కూడా చేయలేకపోయా. ఇప్పుడు కాస్త నయమైంది. పూర్తిగా కోలుకోవడానికి 3 నుంచి 6 నెలలు పడుతుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకునే నాకు ఇలా ఎలా జరిగిందని ఆశ్చర్యపోయా. పని ఒత్తిడిని ఎప్పుడు తగ్గించుకోవాలో తెలుసుకోవాలని వైద్యులు చెప్పారు. కాస్త అనారోగ్యంగా ఉన్నా ట్రెడ్‌మిల్‌పై రన్నింగ్ చేయగలుగుతున్నా' అని 44 యేళ్ల నితిన్ కామత్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫోటోను షేర్ చేశారు. ఆయన ఆరోగ్యం గురించి తెలియగానే ప్రముఖ వ్యాపారవేత్త అష్నీర్ గ్రోవర్ స్పందించారు. 'డ్యూడ్ కాస్త జాగ్రత్తగా ఉండండి. నాకు తెలిసి మీ తండ్రి మరణమే మీ ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపించి ఉంటుంది. మా నాన్న చనిపోయినప్పుడు కూడా నాకుఇలాంటి పరిస్థితే ఎదురైంది. కాస్త బ్రేక్ తీసుకోండి' అని సూచించారు. 'మీ మానసికసామర్థ్యం, శారీరకదృఢత్వం వల్ల త్వరగా కోలుకుంటారు' అంటూ కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. వ్యాపార రంగాని కి చెందిన పలువురు ప్రముఖులు కూడా నితిన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం స్వల్పలాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే కొనసాగాయి. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల్ని నమోదు చేసుకున్నాయి. ఉదయం 72,723.53 పాయింట్లతో స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత ఇంట్రాడేలో 73,161.30 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 305.09 పాయింట్లు పెరిగి 73,095 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 76.30 పాయింట్లు పెరిగి 22,198.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రూ.82.90గా ఉంది. టాటా మోటార్స్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 82.69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2045.10 వద్ద ట్రేడవుతోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.